https://prajapratibha.com
RNI : APTEL 2013/54721
# ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక

అంబేద్కర్‌కు మోడీ నివాళులు

దేశ నిర్మాణంలో అంబేద్కర్ కృషి అపూర్వమని వెల్లడి

2 లో..



సంపుటి 13 | సంచిక 218 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 28

తెలంగాణ | Published from Telangana & Andhra Pradesh | బుధవారం 15, ఏప్రిల్ 2026

- పెద్ద ఎత్తున 'రాయల్టీ' ఎగవేత..
- ప్రభుత్వ 'ఖజానా'కు పంగనామం
- నిబంధనలకు విరుద్ధంగా 'అసైన్డ్' భూముల్లో"క్రషర్"ఏర్పాటు.
- ఆ 'క్రషర్' అనుమతులపై అనుమానాలేన్నో..
- పట్టించుకోని 'రెవెన్యూ' అధికారులు..
- 'మౌనం' వహిస్తున్న పీసీబీ, మైనింగ్ శాఖ అధికారులు..
- 'క్రషర్ల'లో స్థానిక టిప్పర్ లారీల కు ప్రథమ ప్రాధాన్యతనివ్వాలి
- 'లక్డారం' గ్రామస్తులు డిమాండ్.

# 'యాక్సెస్' పేరిట లూటీ..
# రాయల్టీ ఎగవేత భారీ స్కాం!

మడపతి రాజశేఖర్ "ప్రజా ప్రతిభ" దినపత్రిక పటాన్చెరు రిపోర్టర్





**పటాన్చెరు ప్రతినిధి, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):** మైనింగ్ వ్యాపారులు రాయల్టీ సక్రమంగా చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంటే కొందరు మైనింగ్ వ్యాపారులు కొందరు అవినీతి జలగలకు ముడుపుల మూటలు ముట్ట చెప్పుతూ యదేచ్ఛగా రాయల్టీ చెల్లించకుండా మైనింగ్ వ్యాపారం నిర్వహిస్తూ పెద్ద ఎత్తున ప్రభుత్వ ఖజానాకు పంగనామం పెడుతుంటే నిరోధించాల్సిన సంబంధిత శాఖ అధికారులు మౌనం వహించడం వెనక మర్మమేమిటి..? అన్న ప్రశ్న ఉత్పన్నమౌతుంది.

సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి లక్డారం వార్డులో గల క్రషర్ల యజమాన్యాలు గత కొంతకాలంగా నిబంధనల ప్రకారమే రాయల్టీ చెల్లిస్తూ అధికలోడు తరలించకుండా వ్యాపారం నిర్వహిస్తున్నారు.

కాగా రుద్రారం వార్డు పరిధిలో నిర్వహిస్తున్న ఓ క్రషర్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా క్వారీ, క్రషర్ నిర్వహిస్తున్నారన్న సమాచారంతో మైనింగ్ అధికారులు గత కొంత కాలం క్రితం పెనాల్టీలు విధించగా సదరు మైనింగ్ సంస్థ ఆ పెనాల్టీలను ఈమధ్యే కట్టేసి మళ్లీ మైనింగ్ వ్యాపారం ప్రారంభమైన ఆ క్రషర్ యాజమాన్యం గత కొన్ని రోజులుగా మళ్లీ రాయల్టీ చెల్లించకుండానే రోజు రాత్రి, పగలు వందల ట్రిప్పుల కంకర, డస్ట్ దర్జాగా అధికలోడుతో టిప్పర్ లారీలు నడుపుతున్నారు.

కాగా లక్డారం వార్డు మోటర్ ట్రాన్స్పోర్ట్ వాహన యజమానులు కొందరు ఈ మధ్య సదరు క్రషర్ కు చెందిన టిప్పర్ లారీలను ఆపి వే బిల్లులను పరిశీలిస్తే అసలు బాగోతం బహిర్గతం అయ్యింది. అయితే సదరు మైనింగ్ సంస్థ తమ టిప్పర్ లారీలను లక్డారం వార్డు పరిధికి చెందిన టిప్పర్ లారీ ట్రాన్స్పోర్ట్ యజమాని ఒకరు అక్రమంగా ఆపేస్తున్నారని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. చేస్తుందే తప్పు, మళ్లీ ఫిర్యాదులు ఇది ఆ క్రషర్

మిగతా 2లో..

# తెలంగాణలో దళితుల అభ్యున్నతికి పెద్దపీట



- దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లు
- బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):** దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్య ?రపోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేద్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు

మిగతా 2లో..



## ఏపీ ఇంటర్ ఫలితాలు
# నేడు విడుదల

- వాట్సాప్‌లోనూ చెక్ చేసుకోవచ్చన్న మంత్రి నారా లోకేశ్
- ఏపీ ఇంటర్మీడియట్ ఫలితాలు నేడు విడుదల
- ఉదయం 10:31 గంటలకు ఫలితాలను ప్రకటించనున్న మంత్రి లోకేశ్
- అధికారిక వెబ్‌సైట్‌తో పాటు వాట్సాప్‌లోనూ ఫలితాలు
- మన మిత్రః వాట్సాప్ నంబర్‌కు 'Hi' పంపి ఫలితాలు పొందవచ్చు
- ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రకటన చేసిన మంత్రి లోకేశ్

**అమరావతి, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ విద్యార్థుల నిరీక్షణకు తెరపడనుంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల ఫలితాలు నేడు (ఏప్రిల్ 15) విడుదల కానున్నాయి. ఉదయం 10:31 గంటలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ ఫలితాలను అధికారికంగా విడుదల చేయను న్నారు. ఈ విషయాన్ని మంత్రి స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఫలితాలను సులభంగా, వేగంగా తెలుసుకునేందుకు ప్రభుత్వం

మిగతా 2లో..

# బీహార్ సీఎంగా సమ్రాట్ చౌదరి

- నేడు ప్రమాణ స్వీకారం

**పాట్నా, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):** బీహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న

మిగతా 2లో..



# వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

- చట్టసభల్లో వారి ఉనికి ? చాటేందుకు అవకాశం
- దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):** రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన

మిగతా 2లో..



# గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోంది

- అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):** బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదే లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ తత్వం 'బోధించు, సకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను రాజకీయ



మిగతా 2లో..




## ఏపీ పోలీసులకు
# తీపికబురు..

**ఇకపై పుట్టినరోజు, పెళ్లిరోజున ప్రత్యేక సెలవు**

- అన్ని ర్యాంకుల సిబ్బందికి ఈ సెలవులు వర్తింపజేయాలని డీజీపీ ఆదేశం
- పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనల ప్రక్రియలో మార్పులు
- మే 1 నుంచి పెన్షన్ దరఖాస్తులు ఆన్‌లైన్‌లోనే సమర్పించాలని ఉత్తర్వులు

**ఏపీ స్టేట్ బ్యూరో, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):** విధి నిర్వహణలో నిరంతరం తలమునకలై ఉండే ఏపీ పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపికబురు అందించింది. పండగలు, పబ్బాలకు దూరంగా,

మిగతా 2లో..

## ఆ సోషల్ మీడియా ట్రోలింగ్ అంతా
# ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్: మార్గాని భరత్

- రెడ్ బుక్ పేరుతో లోకేశ్ అల్లకల్లోలం సృష్టిస్తున్నారన్న భరత్
- అమరావతి కోసం రూ. 2 లక్షల కోట్లు అప్పులు చేయడం అసాధ్యమని వ్యాఖ్య
- జగన్ కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో ట్రోల్స్ చేయిస్తున్నారని మండిపాటు



**ఏపీ స్టేట్ బ్యూరో, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):** ఏపీలో కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జయంతికి, వర్ధంతికి తేడా తెలియని నారా లోకేశ్... 'రెడ్ బుక్' పేరుతో రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. జగన్ కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో ఉన్మాదం అనదగ్గ రీతిలో ట్రోలింగ్ జరుగుతోందని అన్నారు. ఫేక్ ఛానల్స్‌తో జగన్ కుటుంబాన్ని టార్గెట్ చేశారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో 'ఆర్గనైజ్డ్ క్రైమ్' జరుగుతోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నారా లోకేశ్ కు ఒకటే చెబుతున్నా... అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు... చట్టం ఎవరికీ చుట్టం కాదు... భవిష్యత్తులో ఆ చట్టం మీ మెడకే చుట్టుకుంటుంది అని హెచ్చరించారు.

అమరావతి నిర్మాణం కోసం రూ. 2 లక్షల కోట్లు అప్పులు చేయడం అసాధ్యమని, అందుకే వైఎస్ జగన్ 'మావిగన్' ప్రతిపాదన తెచ్చారని భరత్ స్పష్టం చేశారు. నీళ్లు ఎత్తిపోసే రాజధాని ప్రపంచంలో అమరావతి ఒక్కటేనని ఎద్దేవా చేశారు. జనం లేని అమరావతి కంటే, అన్ని వసతులు ఉన్న మావిగన్‌లో రాజధాని నిర్మించడమే ఉత్తమమని ప్రజల్లో చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. అమరావతిలో రాజధాని కడితే అది నయా రాయపూర్, గాంధీనగర్ లాగా మారుతుందని, సాయంత్రం అయితే

మిగతా 2లో..

# ఏపీ ఇంటర్ ఫలితాలు : నేడు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

రెండు మార్గాలను అందుబాటులోకి తెచ్చింది. విద్యార్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ resultsbie.ap.gov.inలో చూసుకోవచ్చు. దీనితో పాటు, సాంకేతికతను ఉపయోగించుకుంటూ తొలిసారిగా వాట్సాప్ ద్వారా కూడా ఫలితాలను పొందే సరికొత్త సదుపాయాన్ని కల్పించారు.

ఃమన మిత్రః పేరుతో ఏర్పాటు చేసిన వాట్సాప్ సేవలను పొందడానికి, విద్యార్థులు 9552300009 అనే నంబర్‌కు ఃఎఱః అని మెసేజ్ పంపితే చాలు. సెకన్ల వ్యవధిలోనే వారి ఫలితాలు వాట్సాప్‌కు వస్తాయి. ఈ విధానం ద్వారా విద్యార్థులు ఎలాంటి క్యూలలో నిలబడకుండా, సర్వర్ సమస్యలు లేకుండా సులువుగా ఫలితాలు తెలుసుకోవచ్చని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, cఇది మీ క్షణం.. ముందుకు సాగి ప్రకాశించండిc అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.

# ఏపీ పోలీసులకు తీపికబురు..

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబ వేడుకలకు హాజరుకాలేక తీవ్రమైన ఒత్తిడితో పనిచేసే సిబ్బందికి ఊరటనిచ్చేలా కీలక నిర్ణయం తీసుకుంది. పోలీసులు తమ వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యత ఇచ్చేలా, వారి పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం రోజున ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని డీజీపీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు అన్ని ర్యాంకుల వారికి ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేశారు.

ఈ మేరకు రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలకు, పోలీస్ విభాగాల అధిపతులకు ఆదేశాలు పంపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తప్ప, సిబ్బంది కోరిన వెంటనే ఈ ప్రత్యేక సెలవును మంజూరు చేయాలని ఆయన స్పష్టంగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, సెలవు మంజూరు చేయడం తప్పనిసరి అని ఆదేశాల్లో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు తమ కుటుంబ సభ్యులతో గడిపే సమయం చాలా తక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వారి జీవితంలో ముఖ్యమైన ఈ రెండు రోజుల్లోనైనా కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రత్యేక సెలవుల ద్వారా సిబ్బంది మానసికంగా ఉల్లాసం పొంది, విధుల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటారని ఉన్నతాధికారులు ఆశిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### పెన్షనర్లకు కొత్త నిబంధన

మరోవైపు పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనలకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు కొనసాగుతున్న ఫిజికల్ (మాన్యువల్) పద్ధతిలో పెన్షన్ ప్రతిపాదనలను సమర్పించేందుకు ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే అవకాశం కల్పించారు. మే 1వ తేదీ నుంచి రిటైర్డ్ ఉద్యోగులు తప్పనిసరిగా 'నిధి' పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే తమ దరఖాస్తులను సమర్పించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూశ్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

### ఆ సోషల్ మీడియా ట్రోలింగ్ అంతా

# ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్: మార్గాని భరత్

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు విజయవాడకు వెళ్లిపోతారని, అక్కడ ఎవరూ ఉండరని భరత్ వ్యాఖ్యానించారు.

మంత్రులకు సింగపూర్‌లో శిక్షణా తరగతులు నిర్వహించాలనుకోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. అవినీతి కేసులో జైలుకు వెళ్లిన సింగపూర్ మంత్రి ఈశ్వరన్‌తో శిక్షణ ఇప్పిస్తారా? అని ప్రశ్నించారు. గతంలో అమరావతి రైతులను సింగపూర్ తీసుకెళ్లి, చివరికి గ్రాఫిక్స్ చూపించి నట్టేట ముంచారని ఆరోపించారు.

# బీహార్ సీఎంగా సమ్రాట్ చౌదరి

(మొదటి పేజీ తరువాయి)

తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహా కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహా వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహా కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి . ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన నితీష్ కుమార్ రాజీనామా చేశారు. పట్నాలో తన చివరి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ వైదొలిగారు. దీంతో తమ నాయకుడిని ఎన్నుకోవడానికి ఎన్డీయే శాసనసభ పక్షం సమావేశం అయ్యింది. కేంద్ర పరిశీలకుడిగా నియమితుడైన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సమావేశానికి హాజరు అయినట్లు సమాచారం.

# అంబేడ్కర్‌కు మోడీ నివాళులు

### దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి అపూర్వమని వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):
డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళు లు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని



ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు.మరోవైపు అంబేడ్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెలంగాణ సిఎం రేవంత్,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా వివిధ రాష్టా ప్రముఖ నేతలు నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే అంబేడ్కర్ వాదులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయణ్ని గుర్తు చేసుకుంటున్నారు.

### 'యాక్సెస్' పేరిట లూటీ..


# రాయల్టీ ఎగవేత భారీ స్కాం!

(మొదటి పేజీ తరువాయి)

యాజమాన్య భాగోతం.

### నిబంధనలకు విరుద్ధంగా"అసైన్డ్"భూమిలో క్రషర్ ఏర్పాటు.

మైనింగ్ వ్యాపారులకు మైనింగ్ నిమిత్తం నిర్దేశిత స్థలంలో క్వారీ ఎక్కడ ఏర్పాటు చేసుకోవాలో మైనింగ్ శాఖ ఆ స్థలాన్ని కేటాయిస్తుంది. అయితే ఆ మైనింగ్ వ్యాపార సంస్థ ఆ క్వారీ చుట్టుపక్కల ప్రాంతంలో క్రషర్ ఏర్పాటు చేసుకోవాల్సి



ఉంటుంది. అయితే నిబంధనల ప్రకారం క్రషర్ అసైన్డ్ భూముల్లో ఏర్పాటు చేయొద్దు అన్న నిబంధన ఉంది. కాగా రాయల్టీ చెల్లించకుండా గత కొంతకాలంగా అధికలోడుతో వాహనాలను నడుపుతున్న సదరు సంస్థ క్వారీపై పెద్ద ఎత్తున పెనాల్టీ ఉంటే ఆ పెనాల్టీ ని సదరు మైనింగ్ సంస్థ చెల్లించింది. కాగా సదరు మైనింగ్ సంస్థ క్రషర్ రుద్రారం వార్డు పరిధి అసైన్డ్ భూమిలో ఏర్పాటు చేయడం గమనార్హం. అయితే సదరు సంస్థ అక్రమంగా అసైన్డ్ భూమిలో క్రషర్ ఏర్పాటు చేసినా పటాన్చెరు రెవెన్యూ శాఖ అధికారులు మౌనంగా ఉండడం పలు అనుమానాలకు తావిస్తుంది. అంతేకాకుండా సదరు మైనింగ్ సంస్థ నిర్వహణ, అనుమతులపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మైనింగ్, పిసిబి, విద్యుత్తు శాఖలోని కొందరు అవినీతి అధికారుల చేతివాటం వల్లా చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో సదరు సంస్థ ఇష్టరీతిగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. ఇకనైనా సంబంధిత శాఖల అధికారులు కఠినంగా వ్యవహరించి పూర్తి స్థాయి విచారణ జరిగితే సదరు మైనింగ్ సంస్థ బండారం బయటపడే అవకాశాలు ఉన్నాయి.

### "క్రషర్ల"లో స్థానిక టిప్పర్, లారీలకు ప్రథమ ప్రాధాన్యతనివ్వాలి.

కాగా లక్డారం వార్డులో నిర్వహిస్తున్న క్రషర్, క్వారీల యాజమాన్యాలు లక్డారం టిప్పర్ లారీ ట్రాన్స్పోర్ట్ యజమానులకు ప్రథమ స్థానం ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అయితే లక్డారం ప్రాంతంలో వ్యాపారం నిర్వహిస్తూ పెద్ద ఎత్తున సంపాదించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం కలిగేలా చూస్తున్నారు. అయితే లక్డారం ప్రజలు మాత్రం దుమ్ము, ధూళి భారీ పేలుళ్ల బాధితులుగా మిగిలిపోవడమే కాకుండా గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసమైన స్పందించకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా లక్డారం రోడ్డులో నిత్యం వాటర్ స్ప్రింకింగ్ చేయాల్సిన నిబంధన ఉంటే, కనీసం పట్టించుకోకుండా నీటిని సైతం చల్లడం లేదని ఆరోపించారు. ఇకనైనా లక్డారం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సుమారు ఇరవై పై చీలుకు క్రషర్లు లక్డారం వార్డులో ఉంటే అందులో ఒకటి, రెండు మినహా క్రషర్ల యాజమాన్యాలు స్థానిక టిప్పర్, లారీలకు అనుమతించడం లేదని అన్నారు. తాము నిర్ణీత లోడుతో, రాయల్టీ చెల్లిస్తూ వాహనాలు నడపాలని సూచిస్తూ కొందరు కంకర, క్రషర్ యాజమాన్య సంస్థలు మాత్రం నిబంధనలకు విరుద్ధంగా అధికలోడు వాహనాలతో రాయల్టీ చెల్లించకుండా నడుపుతున్నట్లు ఆరోపించారు. అయితే తమ గ్రామస్తుల టిప్పర్, లారీలకు అవకాశం కల్పిస్తే నిరుద్యోగ సమస్య సైతం తగ్గి తమకు జీవనోపాధి దొరుకుతుందని వారు తెలుపుతున్నారు. ఇకనైనా క్రషర్లు, క్వారీల యాజమాన్యాలు స్పందించి స్థానిక మోటార్ వాహన వ్యాపారులకు అవకాశం కల్పించాలని కోరారు.

**- లక్డారం వార్డు ప్రజల డిమాండ్.**

# గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోంది

(మొదటి పేజీ తరువాయి)

అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు.

అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా



అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ప్లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేడ్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేడ్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేడ్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల ప్రక్రియ మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. రంతా స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

# తెలంగాణలో దళితుల అభ్యున్నతికి పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా..



మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# కవిత ప్రశ్నలకు సమాధానమేది..!?

### పదేళ్లలో లక్షల దోపిడి

### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

ఖమ్మం, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):
పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవు తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో దోపిడీ ఎంతో.. చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు.



గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహూల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ తాము నెరవేరుస్తున్నామని తెలిపారు. ఖమ్మం నుంచే కాంగ్రెస్ విజయం ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

https://prajaprathibha.com
ప్రజా ప్రతిభ
RNI: APTEL 2013/54721
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
బుధవారం
15 ఏప్రిల్ 2026

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### పాల్గొన్న బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు



గుర్రంపోడు ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ )

గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు ముఖ్య అతిథిగా విచ్చేసి బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన సమానత్వ బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని, ఆయన ఆశయాలను గ్రామస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. దళిత, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ అధికార ప్రతినిధి సింగం ప్రవీణ్, యువ నాయకులు ఆవుల కృష్ణ యాదవ్, వల్కి చంటి, ఐతరాజు ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొట్ర శీను, మరియు ఎర్సనగండ్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు



చౌటుప్పల్ ,ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ)

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో గల అంబేద్కర్ విగ్రహాలకుపూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య,రెండో వార్డ్ కౌన్సిలర్ పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య,ఆరో వార్డు కౌన్సిలర్ ఆలస్ శ్రీలత చిరంజీవి,18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డా సురేష్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,పిల్ల బుచ్చయ్య,ఊదరి రంగయ్య,ఎర్ర నరసింహ,బొడ్డు యాదయ్య,పిల్ల శ్రీధర్,ఎర్ర శ్రీకాంత్,తూర్పునూరు నరసింహ,మరియు బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్,ఇటిక్యాల దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిభా సత్కారం



నడిగూడెం, ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ ) :



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యకు ఇచ్చిన ప్రాముఖ్యతను స్మరించు కుంటూ, ఇంటర్మీ డియట్ ఫలితాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన ఎఖ్లాస్ ఖాన్ పేట తండా గ్రామానికి చెందిన విద్యార్థులను సర్పంచ్ ధరావత్ వరలక్ష్మి వెంకటరమణ ఘనంగా సత్కరించారు. తండా గ్రామ పంచాయతీకి చెందిన వాంకడోతు గణేష్ 994/1000,ధరావత్ గోపి 959/1000భూక్యా హారిక 904/1000 మార్కులు సాధించారు. ఈ విద్యార్థుల విజయాలను కొనియాడుతూ, వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి గౌరవం తీసుకురావాలని సర్పంచ్ ఆకాంక్షించారు. వీరితోపాటు గ్రామంలో విశేష సేవలు అందిస్తున్న పంచాయతీ వర్కర్ బానోతు గోపి ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించి, వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శోభన్ వర్మ, పాలక వర్గ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్ బుజ్జి, ఆశా వర్కర్ లావుడ్యా ప్రమీల, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బానోతు సైదా నాయక్, గ్రామ పెద్దలు, యువకులు మరియు తండా వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీమతి ధరావత్ వరలక్ష్మి మాట్లాడుతూ,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం మరియు విద్య కోసం చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమైనదని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని, యువత విద్యలో ముందుకు వచ్చి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

### వారి జయంతిసందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోదుగాల పావని రమేష్ గౌడ్





చౌటుప్పల్ ,ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ)

ఈరోజు దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి,న్యాయ కోవిదులు,భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వారి జయంతి సందర్భంగా లింగోజిగూడెం హైవే వద్ద అంబేద్కర్ వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోదుగాల పావని రమేష్ గౌడ్ వారు,వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ బండమీది మల్లేశం,లింగోజిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్ణి శివారెడ్డి,ఉపాధ్యక్షులు ఎర్రగోని నవీన్ యాదవ్,ప్రధాన కార్యదర్శి బోసి హరిబాబు,కార్యదర్శి తీగల రాజు,ఎస్సీ సెల్ అధ్యక్షులు అనుమా స్వెటలింగస్వామి,మున్సిపల్ అధ్యక్షులు కళ్యాణ్ దయాకర్ రెడ్డి,ఎర్రగోని లింగస్వామి శివ మహాదేవ దేవాలయ చైర్మన్ బండమీద ఎల్లయ్య,ప్రధాన కార్యదర్శి బండమీది వెంకటేష్,ఊదరి అంజయ్య, బాతరాజు యాదయ్య,బోసి శంకర్,ఊదరి క్రాంతి,రాజశేఖర్,ముత్యాలు,సునీల్,రాజశేఖర్,బద్రి సాయిరాం ,యాదగిరి,ముత్యాల సునీల్,ముత్యాల కిరణ్,పిల్ల వెంకటేష్,ఫీల్ తదితరు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క 135వ జయంతి వేడుకలు నిర్వహించిన

### చౌటుప్పల్ తెలుగుదేశం పార్టీ నాయకులు బడుగు లక్ష్మయ్య

చౌటుప్పల్,ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ)

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో స్వర్గీయ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క 135వ జయంతి సందర్భంగా వారి విగ్రహమునకు తెలుగుదేశం పార్టీ పక్షాన పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అయినది. అనంతరం బడుగుల లక్ష్మయ్య మునుగోడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ మరియు చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో ప్రధమ భూమిక పోషించిన బి.ఆర్ అంబేద్కర్ బడుగు,బలహీన వర్గాల దళిత,వర్గాల,మైనార్టీ వర్గాల,అభ్యున్నతి కొరకు రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ అమలు దళిత వర్గాలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పిస్తూ తీసుకున్నటువంటి నిర్ణయం హర్షనీయం వారి యొక్క ఆశయాలను నెరవేర్చాలని భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. రాబోయే చెట్టసభలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు రిజర్వేషన్ల ఆధారంగా సీట్లను కేటాయిస్తూ మహిళలకు సగంభాగం రిజర్వేషన్ కల్పిస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరుచున్నాము. వారి ఆశయాలను ప్రతి ఒక్కరు తీసుకువెళ్లాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాల యాదవ్,మండల అధికార ప్రతినిధి పాశం రఘుపతి,జిల్లా నాయకుడు ఆట వెంకటేశం,మండల కార్యనిర్వాన కార్యదర్శి తడక కోటేష్,మున్సిపల్ అధ్యక్షులు గోశిక పాండు,యువత అధ్యక్షులు బొడ్డుల గణేష్,మున్సిపల్ కమిటీ నాయకులు అంతటి కిష్టయ్య,బొడ్డుల దీపక్,బొడ్డుల గణేష్,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### - తీదేడు గ్రామ సర్పంచ్
### - ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి

చింతపల్లి ఏప్రిల్ 14:(ప్రజా ప్రతిభ )

దేశంలోని బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని.. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని.. మంగళవారం చింతపల్లి మండలం తీదేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సమాజంలో అసమానతలు రూపుమాపి అందరికీ సమ న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని ఆమె కొనియాడారు. చిన్న రాష్ట్రాల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని ఆమె తెలిపారు. నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్లు ధరణిపతి రమణారావు,ఉలుపాల శేఖర్ రెడ్డి,సోనగంటి గొవర్ధనాచారి, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి,మాదగోని కృష్ణ గౌడ్,సందె లక్ష్మయ్య,శివర్ల పర్వతాలు యాదవ్, గ్రామస్తులు మద్రు రామారావు,సిమర్ల శ్రీను యాదవ్,మద్రు శ్రీనివాస రావు,గంటెల ఆంజనేయులు, సిమర్ల రాములు,వీరమల్ల వెంకటయ్య,గంటెల చంద్రయ్య,మొరుపోజు రాజు,జక్కుల మల్లయ్య,ఇడమోని ఈదయ్య,వలమోని వెంకటయ్య,రెడ్డి వెంకటయ్య,సందె శంకర్,పంబాల చెన్నయ్య,సందె శ్రీశైలం,ఆమనూరి కుమార్,సందె అనిల్,సందె వెంకట్, మునగాల అశోక్,కొర్రెడ్డి రాములు, సందె ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.





## మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

### అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే బాలునాయక్ నివాళులు

చింతపల్లి ఏప్రిల్ 14:( ప్రజా ప్రతిభ )

అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ఎమ్మెల్యే బాలునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడిన ఆయన, డాక్టర్ అంబేద్కర్ భారతదేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాముఖ్యతపై ఆయన చేసిన కృషి దేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, ముఖ్యంగా యువత ఆయన బాటలో నడవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, యువత, మండల ప్రజలు పాల్గొన్నారు.



# వలిగొండ మండలం వేములకొండ గ్రామానివాసికి రవీంద్ర భారతిలో""కీర్తి పుష్కర్ ,,,

## అవార్డు అందుకోవడం జరిగింది

వలిగొండ,ఏప్రిల్ 14,(ప్రజా ప్రతిభ)





యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జనరల్ సెక్రెటరీ గాజుల యాదగిరి కిఈరోజు హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆయన చేసిన సామాజిక కార్యక్రమాలకు,సామాజిక సేవకు,నటన రూపానికి, కళాకారుడిగా గుర్తింపు తెచ్చుకున్నందుకు ఆయనకు న్యూ లైఫ్ క్యూ లాజికల్ యూనివర్సిటీ ద్వారా"""కీర్తి పుష్కర్,,,అవార్డు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్టా సినీ నటుడు గౌతమ్ రాజు, స్పెషల్గెస్ట్ టైటాన్స్ గొరిల్లా,గోశప్ పల్లంగి మరియు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి,తెలంగాణ ఉద్యమకారుడు జాయింట్ యాక్షన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ,ప్రకృతి వైద్యుడు,ప్రకృతి దిన్ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొని ఆనంద వ్యక్తం చేశారు,గాజుల యాదగిరి వారు మాట్లాడుతూ...ప్రజలకు మరెన్నో సేవలు స్వచ్ఛందంగా అందించాలని,మంచి నటన వేషధారణ ప్రజలకు మార్పు కలిగించే నటన రూపాన్ని ప్రజాసించి సమాజంలో మార్పు కోసం ప్రయత్నం చేస్తానని,సమాజంలో చైతన్యం రావడానికి మంచి పాటలతోటి ప్రజలను ఆనందింప చేస్తానని,ఈ అవార్డుతో నాకు మరింత బాధ్యత పెరిగి సమాజ సేవలో అనునిత్యం ఉండి అవసరమైనప్పుడు సేవా కార్యక్రమాలు చేస్తానని తెలియజేస్తున్నాను.నాకు ఈ అవార్డు రావడానికి సహకరించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# అత్యంత వైభవంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

## అత్యంత వైభవంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు






నడిగూడెం, ఏప్రియల్ 14 ( ప్రజా ప్రతిభ):

మండల వ్యాప్తంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా, వైభవంగా మంగళవారం రోజు జరిగాయి. అన్ని గ్రామ పంచాయతీలలో అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలను పూలమాలతో అలంకరించి నివాళులు అర్పించడంతో పాటు, ఆయన సేవలను ఘనంగా స్మరించుకున్నారు. సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొని జయంతి వేడుకలను జరుపుకున్నారు.గ్రామ పంచాయతీ కార్యాలయాలలో జరిగిన కార్యక్రమాలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, పార్టీ నాయకులు, ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కోదాడ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఎపూరి తిరుపతమ్మ సుధీర్, తహసీల్దార్ సూరయ్య, ఎస్సై అజయ్ కుమార్, సర్పంచ్ దున్న శ్రీనివాస్ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రసంగించిన నాయకులు అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. జయంతి వేడుకల అనంతరం మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# రాజ్యాంగపలమే నేడు అన్ని వర్గాలకు పెద్దపీట

నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ



భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని వర్గాలకు మార్గదర్శి అని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. డా. బీఆర్ అంబేద్కర్ జయంతి నీ పురస్కరించుకుని మంగళవారం నల్లగొండలోని డీ ఈ ఓ కార్యాలయం ఎదురుగా ఉన్న డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రాసి పేద వర్గాలకు న్యాయం చేశారని చెప్పారు. మేధావి అయిన అంబేద్కర్ దార్శనికత, దూరదృష్టి వల్లే భారతదేశం ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు పొందింది అని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నోముల క్రాంతి యాదవ్, యాదయ్య సదాలక్ష్మి, శ్రీను , కోటేషూ తదితరులు పాల్గొన్నారు.

# చదువుకుంటేనే భవిష్యత్తు

## డా డాక్టర్ బాబా సాహెబ్కు ఘనమైన నివాళి :మంత్రి కోమటి రెడ్డి

నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే చిన్న రాష్ట్రాలు వచ్చాయని, అందువల్లనే అభివృద్ధి సాధ్యమైందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం డిఈఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విద్య కోసం ఎంతో కృషి చేసిన అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని నల్గొండ జిల్లాలో విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను 13 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడమే కాకుండా ,ఇంటర్ జూనియర్ కళాశాలను అభివృద్ధి చేయడం జరిగిందని, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అంబేద్కర్ స్ఫూర్తితో అందరూ చదువుకోవాలని ఆయన పిలుపునిచ్చారు .రాష్ట్ర ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అందరికీ రేషన్ కార్డులను ఇస్తున్నదని, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు . యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసి అన్ని కులాల, మతాల వారికి ప్రవేశం కల్పించడం జరుగుతున్నదన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున తెలంగాణ మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, వీటన్నిటి ద్వారా అందరూ చదువుకోవాలని పిలుపునిచ్చారు. డీఈఓ కార్యాలయ చౌరస్తాను అభివృద్ధిపరిచి సుందరీకరించి అంబేద్కర్ సర్కిల్ గా నామకరణం చేయనున్నట్లు మంత్రి తెలిపారు . జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి ,విశాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, వివిధ దళిత సంఘాల నాయకులు, తదితరులు ఈ సమావేశంలో మాట్లాడారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్ జ్జిల్లా అధికారులు, వివిధ దళిత సంఘాల నాయకులు, తదితరులు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

# కుర్మాచల సీతారామచంద్ర స్వామి జాతర వైభవం

## - ఎమ్మెల్యే బాలునాయక్ ప్రత్యేక పూజలు



చింతపల్లి ఏప్రిల్ 14:(ప్రజా ప్రతిభ )

చింతపల్లి మండలంలోని ఎం. మల్లేపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కుర్మాచల సీతారామచంద్ర స్వామి వారి జాతర బోనాల కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బాలునాయక్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు.ఈ జాతరకు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి బోనాలు సమర్పిస్తూ తమ భక్తిని చాటుకున్నారు. సంప్రదాయ వాద్యాలు, పల్లె సంస్కృతి ప్రతిబింబించే కార్యక్రమాలు జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామీణ సంస్కృతిని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మల్లికార్జున ఒలంపియాడ్ గ్రాడ్యువేషన్ డే,వేడుకలకు హాజరైన

## చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోదుగాల పావని రమేష్ గౌడ్






చౌటుప్పల్,ఏప్రిల్ 16(ప్రజా ప్రతిభ)

చౌటుప్పల్ మున్సిపాలిటీ లో ఉన్న మల్లికార్జున్ ఒలంపియాడు స్కూల్లో ఈరోజు గ్రాడ్యువేషన్,డే వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోదుగల పావని రమేష్ గౌడ్ విచ్చేసి చిన్న పిల్లలకు సర్టిఫికెట్లు వారి చేతుల మీదగా అందజేశారు.అనంతరం చైర్మన్ పావని రమేష్ మాట్లాడుతూ.....నేటి బాలలే రేపటి పౌరులు మరియు చిన్నతరం నుండి విద్యని నిరంతరం అభ్యసించే భవిష్యత్తులో ఉన్నంత శిఖరాలకు అందుకుంటారని చిన్నపిల్లల్ని క్రమశిక్షణ ఉన్నంత విలువలతో కూడిన విద్య అందించడం ద్వారాసమాజములు ఉన్నంత పదవుల నుండి సమాజానికి సేవ చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ ఎంఈఓ గురువారావ్ మరియు మల్లికార్జున హై స్కూల్ చైర్మన్ మారపల్లి మల్లారెడ్డి డైరెక్టర్లు భీముడి ధరణి,మారేపల్లి తేజస్విని,ప్రిన్సిపాల్ కన్నయ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించిన దబ్బటి శేఖర్



చౌటుప్పల్ ,ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని షాపింగ్ మాల్ కాంప్లెక్స్ లో సామాజిక కార్యకర్త,సమాచార హక్కు చట్టం 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దబ్బటి శేఖర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....అంబేద్కర్ మన భారత రాజ్యాంగం రాసిన వ్యక్తిని అంబేద్కర్ ఆశలను సాధించాలని విద్యార్థులకు సూచించారు.స్వీట్లు అరటి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యు మల్లేష్,విద్యార్థిని లు కే శ్రీనిధి,కే వైష్ణవి,డి దీక్షిత,బి యోగాశ్రీ,జె అక్షయ,పి చంద్రిక,కే సాయి శ్రీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

# విగ్రహా విష్కరణ135వ జయంతి వేడుకలు





గుర్రంపోడు ఏప్రిల్ 14 : ప్రజా ప్రతిభ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం గుర్రంపోడు మండలంలోని నడికూడ గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ పొనుగోటి రఘుపతిరావు తండ్రి పొనుగోటి రామ్ గోపాల్ రావు జ్ఞాపకార్థం వారి యొక్క ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ దాసరి ముత్తమ్మ యాదయ్య,వీకేఆర్ వికేఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత వెలగపూరి కరుణాకర్ రావు,ముఖ్య నాయకులతో కలిసి విగ్రహ దాత పొనుగోటి రఘుపతిరావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బి.ఆర్ అంబేద్కర్ తన రాజ్యాంగ రచన ద్వారా భారతదేశానికి చేసిన అమూల్యమైన సేవలను గురించి కొనియాడారు.నేటి యువత అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు వెలగపూరి రాంబాబు రావు, మా రుపాక శంకర్, మాజీ సర్పంచులు పోలేని రామచంద్రం,ఐతరాజు జానయ్య,ఎం.డి సత్తార్, గార్లపాటి శ్రీను,కృష్ణమాచారి,నడి కూడ ఉపసర్పంచ్ టంగుటూరి సాయి,మాజీ ఉపసర్పంచ్ శంకరయ్య,బొల్లారం ఉపసర్పంచ్ జంగాల చంద్రయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోలేని యాదయ్య, కార్యదర్శి శ్రీనివాస్,నడికూడ వార్డు సభ్యులు,అంబేద్కర్ యూత్ అధ్యక్షులు మరియు సభ్యులు, నడికూడ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు...

### ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్





చింతపల్లి ఏప్రిల్ 14:(ప్రజా ప్రతిభ )

చింతపల్లి మండలంలోని ఎం మల్లేపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నిర్మించిన గృహాన్ని ఎమ్మెల్యే బాలునాయక్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ, పేదలకు స్వంత ఇల్లు కల్పించడం ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక కుటుంబాలు గూడెం జీవితం నుంచి బయటపడుతున్నాయని పేర్కొన్నారు. ఇంకా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ, తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నర్సాయపల్లిలో ఘనంగా డాక్టర్

# బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు..

మద్దూరు ఏప్రిల్ 14, ప్రజా ప్రతిభ/జాకబ్,



సిద్దిపేట జిల్లా మద్దూర్ మండలం నర్సాయపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు మరియు రాజకీయ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. దేశానికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగం, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నర్సాయపల్లి గ్రామ సర్పంచ్ సర్పంచుల ఫోరం అద్యక్షులు గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ, మాజీ ఎంపీపి బద్దిపడిగే కృష్ణారెడ్డి,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు,గ్రామ యువత, మాజీ మండల స్థాయి నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలకు దిక్సూచి భారత రాజ్యాంగం

## గాగిలాపూర్‌లో అంబేద్కర్ విగ్రహా

## ఆవిష్కరణలో ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి

మద్దూరు ఏప్రిల్ 14, ప్రజా ప్రతిభ/జాకబ్,



ప్రపంచ దేశాలకు దిక్సూచిగా భారత రాజ్యాంగం నిలిచిందని ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో అంబేత్కర్ సంఘం, విగ్రహ దాతలు మేక సంతోష్, బొళ్ళు కృష్ణవేణి చంద్రమౌళి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారత దేశంలో అత్యంత పేదలుగా దళితులుగా ఉన్నారని అన్నారు. అందుకోసం బాబా సాహెబ్ అంబేద్కర్ పేదల కోసం ఎంతో కృషి చేశారని అన్నారు.కారల్ మార్క్స్,నెల్సన్ మండేలా, తర్వాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. ఎస్సీలకు రిజర్వేషన్లను సాధించడంలో మంద కృష్ణ మాదిగ ఎక్కడ కూడ వెనుకడుగు వేయలేదన్నారు. అందుకే మంద కృష్ణ అంటే తనకు అమితమైన గౌరవమన్నారు.నా నియోజక వర్గంలో అన్ని గ్రామాలు నాకు సమానమేనని నిధులు అందించి గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డినీ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇట్టాబోయిన కనకచంద్రం,మద్దూరు, దూలిమిట్ట మండలాల సర్పంచుల ఫోరం అద్యక్షులు శనిగరం సత్యనారాయణ, రేణుక రాములు,మాజీ ఎంపీపి బద్దిపడిగే కృష్ణారెడ్డి, మాజీ జడ్ పి టి సి పద్మ వెంకట్ గౌడ్, మాజీ ఎంపీపి మంద మాధవి యాదగిరి,ఏం ఆర్ పి ఎస్ అద్యక్షులు సుందరగిరి భాస్కర్, బీజేపీ నాయకులు బొంగొని సురేశ్ గౌడ్, ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు,ఎంపీటీసీలు, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



## కోదండ రామస్వామి కళ్యాణ మండప

# నిర్మాణానికి రూ.32,000లు విరాళం



నడిగూడెం, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):

మండల కేంద్రంలో శ్రీ కోదండరామస్వామి దేవస్థానానికి అనుబంధంగా రామ్‌నగర్‌లో నిర్మాణంలో ఉన్న కళ్యాణ మండపానికి వేణుగోపాలపురం గ్రామానికి చెందిన వెంపటి యాదగిరి కుటుంబం రూ.32,000లు విలువైన 100 సిమెంట్ బస్తాలను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో యాదగిరి ధర్మపత్ని స్నేహ, పిల్లలు అక్షయ, అభిరామ్ పాల్గొన్నారు. వారి కుటుంబానికి శ్రీ కోదండరామస్వామి ఆశీస్సులు కలగాలని దేవస్థాన కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొండా వెంకట సత్యనారాయణ, వందనపు దయాకర్, వందనపు సూర్యప్రకాశరావు, వందనపు మోహన్‌రావు, బోనగిరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై

# అంబేద్కర్‌కు వినతి పత్రం

నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ



టీబీజేఏసీ స్టేట్ వైస్ చైర్మన్ చింత ఎల్లయ్య ఆధ్వర్యంలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క 135వ జయంతిని పురస్కరించుకొని, నల్గొండ పట్టణంలోని భాస్కర్ టాక్స్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.ఆర్టిజన్ కార్మికుల యొక్క ఏడవ రోజు నిరవధిక సమ్మె లో భాగంగా విద్యుత్ సంస్థలో ఒకేరోజు ఉండాలని బ్రిటిష్ కాలం నాటి రూల్స్ ను వీడి ఏపీ ఎస్ సి బి రూల్స్ ను అమలు చేయాలని యాజమాన్యం మరియు ప్రభుత్వం ఎవరు కూడా పట్టించుకోని సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్తూపం వద్ద ఆర్టిజన్ కార్మికుల యొక్క వినతి పత్రం అందజేశారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి

# బాబా సాహెబ్ అంబేద్కర్

### మద్దూరు మండల టఫ్ అద్యక్షులు

### మేకల శ్రీనివాస్

మద్దూరు ఏప్రిల్ 14, ప్రజా ప్రతిభ/జాకబ్,



అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా: బాబా సాహెబ్ అంబేద్కర్ అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ అన్నారు. మంగళ వారం బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో వివక్షతలకు గురై నేడు భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచ దేశాల్లో పేరు ప్రతిష్టలు తెచ్చుకున్న ఏకైక వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకునిపోవడం మన బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో టఫ్ నాయకులు జంగిటి శ్రీనివాస్, షర్ఫుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలకు

# ఘన ప్రారంభం పోస్టర్ ఆవిష్కరణ

భద్రాచలం, ఏప్రిల్ 14( ప్రజా ప్రతిభ ):

అగ్నిప్రమాదాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి ప్రతి సంవత్సరం నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాలు ఈ ఏడాది ఏప్రిల్ 14 నుండి 20 వరకు జరగనున్న నేపథ్యంలో భద్రాచలంలో ఘనంగా ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట చేతుల మీదుగా, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా మాట్లాడిన వారు అగ్నిప్రమాదాలు అనుకోకుండా సంభవించే ప్రమాదాలు కావున ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు పాటించడం అత్యంత అవసరమని తెలిపారు. ఇంటి వద్ద, కార్యాలయాల్లో, పరిశ్రమల్లో అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.అగ్నిమాపక శాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.
ఈ వారోత్సవాల సందర్భంగా పలు అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు, మాక్ డ్రిల్లులు నిర్వహించి ప్రజలకు అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం అగ్నిమాపక శాఖ ఇన్చార్జి ఫైర్ ఆఫీసర్ ఎండి సాధిక్ , సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## భద్రాచలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో
# అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**భద్రాచలం, ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ):**



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మానే రామకృష్ణ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడిన మానే రామకృష్ణ, డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని నిర్మించి దేశానికి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను అందించిన మహనీయుడని కొనియాడారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగునింపిన ఆశాజ్యోతి అంబేద్కర్ గారేనని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కో–కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, తొలి ఉద్యమ నాయకులు కోటగిరి ప్రబోధ్ కుమార్, కొండముక్కుల సాయిబాబా, కందూరి అప్పారావు, ఏడవ వార్డ్ సభ్యుడు కావూరి గోపి, సీనియర్ నాయకులు దానం దానేశ్వరరావు, జయ ప్రేమ్ కుమార్, అకోజు సునీల్, రావూరి రవికిరణ్, వెంకట్ శ్రీనివాస్, మా రెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, తెల్లం కామేశ్వరి, సలోని మరియు సోషల్ మీడియా అధ్యక్షుడు ఇమంది నాగేశ్వరరావు సహా అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు కూడా కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ గారి కి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గారి ఆలోచనలు, సిద్ధాంతాలు సమాజ నిర్మాణానికి మార్గదర్శకాలని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు సూచించారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనే ఎస్ సిఈయు సిఐటియు లక్ష్యం

## రాష్ట్ర కమిటీ సభ్యులు మొహమ్మద్ ముజాఫర్





**మణుగూరు ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ**

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మణుగూరు ఏరియాలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎస్ సి ఈ యు సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు మొహమ్మద్ ముజాఫర్ పాల్గొని, వివిధ ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదు అని, భారతదేశంలోని కార్మికులకు 8 గంటల పని దినాన్ని, సెలవు సౌకర్యాలను, సమాన పనికి సమాన వేతనాన్ని రాజ్యాంగబద్ధంగా కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. నేడు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను, హక్కులను కాలరాస్తున్నారని, దీనిపై కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. బోధించు, సమీకరించు, పోరాడు అనే అంబేద్కర్ నినాదంతో సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం, సింగరేణి సంస్థను కాపాడుకోవడం కోసం సిఐటియు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కుల, మత వివక్ష లేని సమాజం కోసం అంబేద్కర్ కన్న కలలను సాకారం చేయడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, ఏరియా కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు
# కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**భద్రాచలం, ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ):**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భద్రాచలం నియోజకవర్గంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవిత కూడా పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన ఆశయాలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలను భారత సమాజానికి అందించిన మహోన్నత నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. ప్రతి మనిషి గౌరవంతో జీవించే హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ఆయన రచించిన భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అని తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాలను అవలంబించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.



## మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో
# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## నివాళులు అర్పించిన మాదిగ జేఏసీ
## రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు

**మణుగూరు ఏప్రిల్ 14 (ప్రజాప్రతిభ)**



భారత రాజ్యాంగ శిల్పి, దళితుల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు మాట్లాడుతూ... డాక్టర్ అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడి, వారికి విద్య, ఉపాధి, సామాజిక గౌరవం కల్పించేందుకు రాజ్యాంగంలో బలమైన హామీలు అందించారు అన్నారు. ఆయన చూపిన దారిలో నడవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ ఆశయాలను కార్యరూపంలో పెట్టాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలల సమాజం నిర్మాణం కోసం మనమందరం కృషి చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో సుంకన్నపల్లి నాగరాజు, కన్నెగంటి వేణు, పుడుతూరి విక్రమ్, బోయిల్ల రాజు, శ్రీరామ్ మూర్తి, రవి, సందీప్, మధు, ప్రశాంత్, సిద్దెల కృష్ణ, లింగంపల్లి రమేష్,రావులపల్లి వెంకటేశ్వర్లు, ఎస్ అనిల్ కుమార్, ప్రవీణ్ ,మధు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు...



## నూతన వధూవరులను
# ఆశీర్వదించిన సండ్ర వెంకట వీరయ్య

**తల్లాడ,ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):**

నూతనకల్ గ్రామంలో కిన్నెర వైకుంఠరావు-- మరియమ్మ దంపతుల తృతీయ కుమారుడు కిన్నెర నాగేశ్వరరావు వెడ్స్ వినీత ఈనెల తొమ్మిదో తారీఖున వివాహం జరగగా మంగళవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు , బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకట లాల్, రుద్రాక్ష బ్రహ్మం నూతనకల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాస్ రావు, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు , వార్డ్ మెంబర్ కిన్నెర కృష్ణ , కిన్నెర శ్రీనివాసరావు, తల్లాడ మండల టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మరియు సోషల్ మీడియా వింగ్ పమ్మి కృష్ణారావు, వేమిరెడ్డి సీతారాం రెడ్డి, కర్లకంత శ్రీను, మోదుగు రామ్ చరణ్, కార్యకర్తలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బడుగు వర్గాల ఆశాజ్యోతి
# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంపీడీవో శ్రీధర్ రాజు



**తల్లాడ,ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ )::**

తల్లాడ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో స్వర్గీయ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీధర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీధర్ రాజు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ త్యాగాలను, దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కార్యాలయ , జూనియర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది పాల్గొని అంబేద్కర్ కి నివాళులర్పించారు. అనంతరం అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు.

# అంబేద్కర్ కీర్తి అజరామరం

## అంబేద్కర్ స్ఫూర్తి చిరస్మరణీయం
## సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీర కృష్ణ.
## అంబేద్కర్ ఆశయాలు,బోధన, భావితరాలకు దిక్సూచి,
## ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఇశ్నేపల్లి అశోక్ మాదిగ.




**తల్లాడ, ఏప్రిల్ 14( ప్రజా ప్రతిభ)::**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో భాగంగా తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో జయంతి ఉత్సవాలు ఘనంగా సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీర కృష్ణ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిర్వహించడం జరిగింది,అనంతరం సర్పంచ్ ఉమాదేవి వీరకృష్ణ మాట్లాడుతూ అణగారినవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహనీయులు పీడిత ప్రజల పక్షాన పోరాడిన విశ్వమానవుడుసబ్బండ వర్గాల ప్రజలకు హక్కులు పంచిన సమ సమాజ స్వాప్నికుడు .భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసిన మహా మేధావి అంబేద్కర్.ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేరేలా చేసిన దార్శనికుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఇశ్నేపల్లి అశోక్ అశోక్ మాట్లాడుతూ అంబేద్కర్ బోధనలను, ఆశయాలను, విలువలను భావితరాలకు అందించేలా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కులం పునాదుల మీద ఒక జాతిని గాని నీతిని గాని నిర్వహించలేమని స్వతంత్ర భారతావని ప్రజాస్వామ్య పునాదులపై సాంఘిక ఆర్థిక రాజకీయ స్వేచ్ఛలను ప్రసాదించిన మహనీయుడు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అత్యంత గొప్ప రాజ్యాంగాన్ని అందించిన చిరస్మరణీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనివారన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి బీసీ సెల్ అధ్యక్షులు కోడూరు వీర కృష్ణ, ఉపసర్పంచ్ తోటపల్లి నాగలక్ష్మి, ఎమ్మార్పీఎస్ జాతి ఉపాధ్యక్షులు ఇస్నేపల్లి అశోక్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇశ్నేపల్లి వీరయ్య, వార్డ్ మెంబర్ బొగ్గుల కృష్ణవేణి,గ్రామ పెద్దలు ఇశ్నేపల్లి సుందర్ రావు, పగిడిపల్లి నానయ్య, పగిడిపల్లి నానయ్య, గొల్లమందల నరసింహారావు, ఇస్నేపల్లి నరసింహారావు, తేలపుట్ట కృష్ణ, గొల్లమందల అంజి, పగిడిపల్లి హరీష్, ఇస్నేపల్లి నగేష్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.ఎన్.ఆర్‌కి ఘన సన్మానం



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 14, ప్రజా ప్రతిభ;**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని సారపాక లో గల బ్రిలియంట్ స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో మొన్న ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో బ్రిలియంట్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించి సంచలనం సృష్టించిన బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బి ఎన్ ఆర్ ని గ్రామ సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్, ఉప సర్పంచ్ రమేష్ ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా సారపాక లోనే వివిధ కళాశాలలకు చెందిన 50 మంది విద్యార్థులను గ్రామ సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్ సన్మానించడం జరిగింది, అందులో 20 మంది విద్యార్థులు బ్రిలియంట్ వారే ఉండడం గమనార్హం, ప్రత్యేకంగా స్టేట్ ఫోర్త్ ర్యాంక్ 466/470 ఆర్.పావని, స్టేట్ ఫిఫ్త్ ర్యాంక్ కే.బన్యశ్రీ 465/470, స్టేట్ సిక్స్త్ ర్యాంక్ టి భవ్యశ్రీ 464/470 లను సన్మానించారు, ఈ కార్యక్రమంలో మండల ప్రముఖులు ఎంపీడీవో జమలారెడ్డి, ఎంఈఓ యదుసింహారాజు, సబ్ ఇన్స్పెక్టర్ మెడ ప్రసాద్, సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్, ఉపసర్పంచ్ రమేష్, ఈ.ఓ.మహేష్, పాలకమండలి సభ్యులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రజలు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాడవాడలా వైభవంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- అంబేద్కర్ నగర్**

**- భగత్ సింగ్ నగర్**



**ములకలపల్లి , ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):**

మండల వ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా అంబేద్కర్ నగర్ గ్రామంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బైక్ ర్యాలీగా భగత్ సింగ్ నగర్ గ్రామం వెళ్లి అక్కడ జరిపే అంబేద్కర్ జయంతిలో పాల్గొని భగత్ సింగ్ నగర్ యూత్ ఆధ్వర్యంలో జై భీమ్ జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం స్వీట్స్ పులిహార ఏర్పాటు చేశారు. అనంతరం బైక్ ర్యాలీగా డీజే పాటలతో రాజుపేట నుండి పాత పోలీస్ స్టేషన్ టూ ములకలపల్లి ప్రధాన సెంటర్ వరకు అంబేద్కర్ పాటలతో నృత్యాలు చేస్తూ ఘనంగా నివాళులర్పించారు. ప్రధాన సెంటర్లో జై భీమ్ యూత్ సభ్యులు , అంబేద్కర్ అభిమానులు మాట్లాడుతూ... భవిష్యత్తులో మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి విగ్రహ ఏర్పాటుకు మనందరం ఐకమత్యంగా ఉండి సెంట్రల్ లైటింగ్ పూర్తయ్యలో విగ్రహం ఏర్పాటు చేయాలి అన్నారు. అదే విధంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వినగానే మనకు రాజ్యాంగం, సమానత్వం, న్యాయం అనే మాటలు గుర్తుకు వస్తాయి. అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు కాదు, ఒక ఆలోచన, ఒక మార్గం, ఒక ప్రేరణ. అణగారిన వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని, అంబేద్కర్ జీవితం, ఆయన రచనలను నేటికి ఎందరికో, ఎంతగానో స్ఫూర్తినిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్, భగత్ సింగ్ నగర్ యూత్, మండలంలోని ప్రముఖులు అంబేద్కర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- సర్పంచ్ కోర్సా చంద్రలేఖ**

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర ప్రభాకర్**



**ములకలపల్లి , ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):**

మండల కేంద్రంలోని రాజుపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ములకలపల్లి మేజర్ సర్పంచ్ కొర్సా చంద్రలేఖ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర ప్రభాకర్, ఎండి జహీరుద్దీన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనగపాటి రవి, సురభి రాజేష్, అనంతుల సత్యనారాయణ, గాడి తిరుపతిరెడ్డి, శ్రీరాముల నాగేశ్వరరావు, గుంటూరు కృష్ణ, కటికనేని ఆదిత్య, గుంటూరు సాయిరాం పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**- అంబేద్కర్ చౌరస్తాలో విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు..**

**మణుగూరు పట్టణంలో భారీ ర్యాలీ..**







**మణుగూరు ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ**

భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా మంగళవారం మణుగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు అధ్యక్షుడు వేల్పుల నరేష్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత డిఎస్పి రవీంద్ర రెడ్డి, సింగరేణి జిఎం దుర్గం రామ్ చందర్, వివిధ శాఖల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిజె సౌండ్స్ నడుమ ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ కులమతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు, ముస్లిం మైనార్టీ సోదరులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు నృత్యాలు చేసుకుంటూ అంబేద్కర్ చౌరస్తా నుండి పూల మార్కెట్ ఏరియా, సురక్ష బస్టాండ్, సినిమా హాల్ సెంటర్ మీదగా అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీంద్ర రెడ్డి, జిఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజల జీవితాల్లో వెలుగును నింపిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆలోచనలు కేవలం ఒక కులానికో , వర్గానికో కాదని కుల మతాలకతీతంగా ఆయన ఆలోచించి అన్ని వర్గాలకు న్యాయం చేశారని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే బడుగు బలహీన వర్గాలకు సైతం ఎన్నో హక్కులు కల్పించారని అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఆ మహనీయుడు చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.

**రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి: డీఎస్పీ రవీంద్ర రెడ్డి**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని డీఎస్పీ రవీంద్ర రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. వాహనదారులకు, పట్టణ ప్రజలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.

# సమానత్వ సాధనకు సామాజిక యజ్ఞం అంబేద్కర్

**- సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి**

**ములకలపల్లి , ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ):**

అవమానాల చీకటి నుంచి ఆత్మగౌరవ శిఖరాల వైపు సాగిన ఒక మహా ప్రస్థానం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జీవితం అని మూకమామిడి గ్రామపంచాయతీ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని మూకమామిడి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ అంటరానితనం అనే సామాజిక జాడ్యంపై అక్షరాన్నే ఆయుధంగా మలచి యుద్ధం చేసిన విశిష్ట విప్లవమూర్తి, చట్టం దృష్టిలో అందరూ సమానమేనని రాజ్యాంగం ద్వారా ప్రకటించినప్పటికీ, సామాజికంగా అందరూ సమానత్వపు గాలిని పీల్చుకున్నప్పుడే దేశానికి నిజమైన స్వేచ్ఛ సిద్ధిస్తుందని విశ్వసించారు. కుల ఆధారిత వివక్ష కారణంగా దళితులకు హిందూ దేవాలయాల్లోకి ప్రవేశాన్ని అప్పట్లో నిరాకరించేవారు.వారి హక్కుల సాధనకు జరిగిన ఉద్యమాలకు అంబేద్కర్ నాయకత్వం వహించారు. సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్మిక హక్కులను సమర్ధించారు,అణగారిన వర్గాల సామాజిక–ఆర్థిక పరిస్థితుల మెరుగుకు ఆర్థిక సంస్కరణలు అవసరమని వాదించారు.కుల ఆధారిత ఆసమానతలను పరిష్కరించడానికి భూసంస్కరణలు, ఆర్థిక సాధికారత కావాలన్నారు. సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయన కృషి చేశారు అని మాట్లాడు అనంతరం వార్డు సభ్యులు



గ్రామ పెద్దలు యువకులు అందరు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ కేసుపాక శ్రీనివాసరావు, వార్డు నెంబర్ భూక్య అశోక్, గ్రామపెద్దలు శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు, రాయల సాంబశివరావు యువకులు రింగు బాలకృష్ణ, గడ్డం వెంకటేష్, బత్తుల వెంకటేష్, సున్నం శ్రీను మరియు కోర్సా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**సమానత్వానికి పునాది భారత రాజ్యాంగం**

**ఎస్పీ రోహిత్ రాజు**





**భద్రాద్రి కొత్తగూడెం( ప్రజా ప్రతిభ ప్రతినిధి):**

అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ ప్రధాన కూడలిలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్యఅతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజలు స్వయంగా పరిపాలించుకునే విధంగా రాజ్యాంగం అవసరమైందని దేశ వ్యాప్తంగా అనేక మంది మేధావులలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమే ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించగల వ్యక్తిగా గుర్తించబడినట్లు తెలిపారు. భారత రాజ్యాంగం రూపకల్పనలో ఆయన చేసిన కృషి అపూర్వమని పేర్కొన్నారు. విద్య ఆర్థిక నీటిపారుదల తదితర రంగాలలో ఆయన చూపిన దూరదృష్టి దేశాభివృద్ధికి పునాది అయిందన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని “ఒక వ్యక్తి -- ఒక ఓటు” అనే సూత్రాన్ని స్థిరపరిచిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు. కుల మత భేదాలకు అతీతంగా సమానత్వ భావనను నెలకొల్పిన ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం...అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. విభిన్న కులాలు మతాలు భాషలు సంస్కృతులు కలిగిన దేశం అయినప్పటికీ భారతదేశం ఐక్యంగా నిలబడటానికి ప్రధాన కారణం రాజ్యాంగమని అన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారత రాజ్యాంగం చాలా తక్కువ సవరణలతోనే సమర్థవంతంగా కొనసాగుతుండటం అంబేద్కర్ దూరదృష్టికి నిదర్శనమన్నారు. సమాజంలో మానవతా విలువలకు ప్రాధాన్యం ఇస్తూ కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సమానంగా జీవించేలా కృషి చేయాలని అంబేద్కర్ స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్–అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టర్ జడ్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు డాక్టర్ మద్దెల శివకుమార్, సబ్బారపు మధుసూదన్ రావు, పీక కృష్ణ, కుసపాటి శ్రీనివాస్, కోలపూరి ధర్మరాజు, సలింగటి శ్రీనివాస్, కమిటీ కో–కన్వీనర్లు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సీడ్ మొక్క జొన్న తిని మూగ జీవులు మృతి

**ములకలపల్లి , ఏప్రిల్ 12 (ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోనీ చౌటిగూడెం కాలనీ లో గత రెండు రోజుల నుంచి పదుల సంఖ్యలో బర్రెలు, ఆవులు చనిపోతున్నాయి అంటూ వాపోయారు. పశువులు ఉన్న రైతులు సీడ్ మొక్క జొన్న, వేరుశనగ ను ఆహారంగా పెట్టద్దని నష్టపోయిన రైతులు కోరుతున్నారు. ఇప్పుడు వేసే పంటలలో కెమికల్ ఎక్కువగా ఉండడం వలన నెమ్మదిగా విషంగా మారి ఒక్కొక్కటిగా చనిపోతున్నాయని రైతులు చెబుతున్నారు. గత రెండు రోజుల నుంచి స్థానిక పశు వైద్యులతో ట్రీట్మెంట్ నడిపిస్తున్న చనిపోతున్నాయని,నష్టపోయిన వాటికి నష్టపరిహారం చెల్లించాలని రైతులు ప్రభుత్వం ను కోరారు.





# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

## సింగరేణి డైరెక్టర్లు తిరుమలరావు, వెంకటేశ్వర్లు





**భద్రాద్రి కొత్తగూడెం( ప్రజా ప్రతిభ ప్రతినిధి):**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని సింగరేణి డైరెక్టర్లు తిరుమలరావు, వెంకటేశ్వర్లు అన్నారు.సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డైరెక్టర్(ఈ అండ్ఎం)ఎం.తిరుమలరావు, డైరెక్టర్(పి అండ్ పి)కే.వెంకటేశ్వర్లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి సింగరేణియులకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ భారత దేశ దిక్సూచి మహాజ్ఞాని బహుముఖ ప్రజ్ఞాశాలి ఆయన రాసిన భారత రాజ్యాంగం ప్రపంచం ఖ్యాతిని పొందినదని అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడు దేశ సమైఖ్యతను ఆకాంక్షించిన మహనీయుడని కొనియాడారు. అందరూ బాగా చదువుకోవాలని తద్వారా సంస్కారం సమానత్వం మానవ హక్కులు విజ్ఞత తెలుస్తుందని వివరించిన మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని సూచించారు. అంబేద్కర్ నిర్ధేశించిన మార్గాన్ని అందరూ తూచ తప్పకుండా పాటించటమే మనం అంబేద్కర్ కి ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన ఆశయాలను పాటిస్తూ మన ముందు తరాలకు కూడా ఆయన ఆశయాలను తెలియజేయాలని కోరారు. అంబేద్కర్ ముఖ్యంగా స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ప్రజస్వామ్యం అనే ముఖ్యమైన సూత్రాలపై ఈ సమాజాన్ని ముందుకు తీసుకెళ్లగలిగితే ఈ సమాజంలో ఎవరు కూడా వివక్షతకు గురికాకుండా అందరూ కూడా సమానమైన ఫలాలను పొందడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. సమ సమాజ నిర్మాణంలో విద్య వలన వ్యవస్థను మార్చవచ్చు అని పునరుద్ఘాటించారు. అంబేద్కర్ చిన్నప్పటినుండి ఎన్నో కష్టాలను అవరోధాలను అధిగమించారని తెలిపారు. వారు అకుంఠిత దీక్ష ద్వారా ఎన్నో డిగ్రీలు డాక్టరేట్లు చేసి సామాజంలో ఉన్న రుగ్మతలను రూపు మాపారాని ఆయనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని భారత దేశానికి ఒక మంచి రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ మన రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. అదే విధంగా సింగరేణి సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి మార్గనిర్దేశంలో మనం నూతన బొగ్గు గనులను ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. ఐక్యంగా పని చేస్తూ సంస్థకి 2026-27 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తికి లక్ష్య సాధనలో సహకరించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుని నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని ఉత్పత్తి చేస్తూ వినియోగదారుల నమ్మకాన్ని పొందాలని కోరారు. పూర్తిస్థాయి పని గంటలు సద్వినియోగం చేసుకోని యంత్రాలను పూర్తి సమయం వినియోగిస్తే 60 మిలియన్ టన్నుల ఉత్పత్తి నుండి 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి సంస్థ అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరారు. ప్రతి కార్మికుడు అధికారి "ఇది నా కంపెనీ దీన్ని నేను కాపాడుకోవాలి" అనే పట్టుదలతో ఆలోచనతో ముందుకు పోవాలని కోరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి సమాజానికి అందించిన సేవలను ఈ తరం విద్యార్థుల యందు అవగాహన కల్గించిచడానికి నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రతినిది కే.కమలాకర్, కార్పొరేట్ ఎస్టి లైసన్ ఆఫీసర్ కే.హాతీరామ్, సింగరేణి ఎస్సి ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు, ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ బి.నాగేశ్వర రావు, సింగరేణి ఎస్సి ఎస్టి ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ గంగారపు లింగ మూర్తి, ఎస్టి ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ బి.కృష్ణ మూర్తి, డిజిఎం(పర్సనల్)లు కేసా నారాయణరావు, బి.శివ కేశవరావు, ముకుంద సత్యనారాయణ, సివిల్ సెక్యూరిటీ ఇతర అధికారులు ఎస్సి ఎస్టి సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గమ్యం కంటే ప్రాణమే ముఖ్యం

## - అవగాహనతోనే ప్రమాదాల నివారణ
## - రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి
## - స్థానిక ఎస్ఐ మధు ప్రసాద్
## - సర్పంచ్ కుంజా వినోద్

**ములకలపల్లి , ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):**




జగన్నాథపురంలో 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గమ్యం చేరుకోవడంకంటే జీవితం ముఖ్యమని, త్వరగా చేరాలన్న ఆతృతలో ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా వాహనాలు నడపడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని అవగాహన తోనే ప్రమాదాలు నిలువరించగలం అని జగన్నాథపురం సర్పంచ్ కుంజా వినోద్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా, స్థానిక ఎస్సై మధుప్రసాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంజా వినోద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో మరింత చైతన్యం అవసరమని ఆయన పేర్కొన్నారు. నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మధుప్రసాద్ వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగన్నాథపురం ఉపసర్పంచ్ జలగం మాధవి, వార్డు సభ్యులు పిడియాల వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు సోయం బోడప్ప, పిడియాల బుజ్జి, కౌలూరి ప్రసాద్, రామాచారి, మీడియం నారాయణ, కూరం రామకృష్ణ, గుంటూరు సాయి, ఆటో యూనియన్ నాయకులు షేక్ జమీర్ జానీ, కొవ్వాకుల రమణ, పలగాని శ్రీను, కనకం సంతోష్ వ్యాపారస్తులు వాసా రాంబాబు కనకం రవి అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు వాహన దారులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుక





**జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ న్యూస్:**

భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ, డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ప్రతిభావంతమైన న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు మాత్రమే కాకుండా గొప్ప సంఘ సంస్కర్తగా సేవలందించారని తెలిపారు. ముఖ్యంగా సమాజంలో ఉన్న అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తిగా కొనియాడారు.అలాగే, స్వాతంత్ర్య భారతదేశపు తొలి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించిన రాజ్యాంగ శిల్పిగా అంబేద్కర్ సేవలు అమూల్యమని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి అపారమని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను సమాజంలో స్థాపించడంలో ఆయన పాత్ర అత్యంత గొప్పదని తెలిపారు.నేటి యువత అంబేద్కర్ ఆశయాలను లోతుగా అర్థం చేసుకుని వాటిని ఆచరణలో పెట్టాలని ఎస్పీ పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యత వంటి విలువలను జీవితంలో అనుసరించి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలంటే అంబేద్కర్ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, ఆర్ఐ రత్నం, ఆర్ఎస్ఐ ఫిరోజ్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఘనంగా జరిపిన సత్తుపల్లి మాల మల్ల యోధులు



**సత్తుపల్లి ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ )::**



అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సత్తుపల్లి లోని మాల మల్ల యోధుల కమిటీ నియోజకవర్గస్థాయిలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది, ర్యాలీ అనంతరం జ్యోతి నిలయం గ్రౌండ్ ప్రాంగణంలో మాల మల్ల యోధుల కమిటీ అధ్యక్షులు పిల్లి మల్లికార్జున్ మరియు ప్రధాన కార్యదర్శి బివి మాట్లాడుతూ అంబేద్కర్ మహనీయుడని ఆయన రాసిన రాజ్యాంగం ద్వారా ఈ దేశం అమలవుతుందని అంబేద్కర్ ఒక కులానికి ఒక జాతికి చెందిన వాడు కాదని అందరికీ సమాన హక్కులు కల్పించిన వాడని కొనియాడారు,ఆయన స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాలని సూచించారు అలాగే అంబేద్కర్ ని ది కింగ్ ఆఫ్ నాలెడ్జిగా అభివర్ణించారు, అలాగే ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ పాల్గొన్నారు, అధిక సంఖ్యలో మాల మల్ల యోధులు ఈ ర్యాలీలో పాల్గొని ర్యాలీ ని విజయవంతం చేయడం జరిగింది.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను నిర్వహించిన...

### ఒకటో వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్.
### తెలంగాణ రాష్ట్ర మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్
### మూడో వార్డు కౌన్సిలర్ బొర్ర ఉమాదేవి..
### కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో.
### బీసీ కాలనీ నుంచి రింగ్ రోడ్డు మీదగా అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ భారీ ర్యాలీ...
### సంబరాన్ని అంటిన అంబరాలు....





**వైరా ఏప్రిల్ 14( ప్రజా ప్రతిభ)**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం రోజు ఘనంగా నిర్వహించారు ఒకటవ వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్ అధ్యక్షతన ఏర్పాటైన కాలనీవాసులు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ జయంతి వేడుకలను విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ నాయకులు దారుణ రాజశేఖర్ వీరంశెట్టి సీతారాములు వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్ ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుడిగి వెంకన్న ఉపాధ్యక్షులు దురిసెట్టి నరసింహారావు దుగ్గిరాల జాకోబ్ తదితరులు పాల్గొన్నారు అంగరంగ వైభవంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు.

## నినాదాలతో,బాబాసాహెబ్ అంబేద్కర్‌కి నివాళులు అర్పిస్తూ సాగిన ఉత్సవ వేడుక

### పెద్ద ఎత్తున పాల్గొన్న యువత.

**వైరా, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ )**



వైరా మండలం లింగన్నపాలెం గ్రామంలో నవభారత నిర్మాత భారత రాజ్యాంగ రూపకర్త, భారత దేశంలో పీడిత వర్గాల హక్కుల ప్రధాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన యూత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో భాగంగా యువకులందరూ కలిసి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో జై భీమ్ నినాదాలు చేస్తూ, కేక్ కట్ చేసి జై భీమ అంటూ నినాదాలు హోరెత్తయి.ఈ కార్యక్రమంలో కొరకొప్పు ఇర్మియ, కొరకప్పు నాగేశ్వరరావు, క్లమెంటు, సత్యానందం, రాంబాబు, అంబేద్కర్, కొరకప్పు ప్రభాకర్, కరుణ కుమార్, జుంజునూరు రాజు, స్వామి దాసు, జుంజునూరు రాజు, కొరకప్పు స్వామి, చింటూ, వంశీ మాగంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతిభ పేపర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు...**

**హాజరైన వైరా మండల ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు...**

**దొర్నాల బాబు ఆధ్వర్యంలో విజయవంతంగా వేడుకల నిర్వహణ...**



**వైరా ఏప్రిల్ 14( ప్రజా ప్రతిభ )**

మున్సిపాలిటీ పరిధిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రజా ప్రతిభ పేపర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు వైరా ఇంచార్జ్ బాబు ఆధ్వర్యంలో పూలమాల వేసి సీట్లు మంచి జయంతి ఉత్సవాలను విజయవంతంగా ముగించారు ఈ కార్యక్రమంలో వైరా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు ఉయ్యూరి సత్యనారాయణ గౌడ్ అంబటిపూడి బాబు వేల్పుల అనిల్ నర్సి తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు మోటార్ సైకిళ్ళు,లాప్టాప్ లు., ట్యాప్ ల పంపిణీ....

**ఆనందం వ్యక్తం చేసిన వైరా నియోజకవర్గ దివ్యాంగులు...**

**అనంతరం షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ...**





**వైరా ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ )**

వైరా నియోజకవర్గ లొ ని దివ్యాంగులకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ల్యాప్టాప్ల పంపిణీ కార్యక్రమం క్యాంపు కార్యాలయంలో మంగళవారం రోజు సాయంత్రం నిర్వహించారు అనంతరం షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ దివ్యాంగులు షాజీ ముబారక్ లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకం కింద చెరువు నల్ల మట్టి తరలింపు పనులకు శ్రీకారం




**భీమదేవరపల్లి ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ)**



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వంగర గ్రామంలోని చెరువులో ఉన్న నల్ల మట్టిని రైతులు తమ పొలాల్లో పోసుకునేందుకు పనులను వంగర గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గజ్జల సృజన రమేష్ మాట్లాడుతూ చెరువులో ఉన్న నల్ల మట్టిని పొలాల్లో పోసుకోవడం ద్వారా భూమి సారవంతం పెరుగుతుందని, రైతులకు పంట దిగుబడి మెరుగవుతుందని తెలిపారు. అలాగే ఈ పనుల ద్వారా గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు ఉపాధి కూడా లభిస్తుందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రజిత, ఉపాధి హామీ కూలీలు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత మేకల కుమార్ జన్మదినం పురస్కరించుకుని పేదలకు అన్నప్రసాదం

**ముఖ్యఅతిథి మున్సిపల్ చైర్మన్ తూణం శ్రవణ్ కుమార్**





**తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):**

తొర్రూరు పట్టణంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం రోజు న నిర్వహిస్తున్న అన్నదాన వితరణ కార్యక్రమం తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని జయశంకర్ సర్కిల్లో కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ జన్మదిన సందర్భంగా అన్నదాన వితరణ కార్యక్రమంలో భాగస్వామ్యం అయినారు జన్మదిన సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు విక్రమ్ కుమార్ శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ తూణం శ్రవణ్ కుమార్, అలాగే పదవ వార్డ్ కౌన్సిలర్ ముద్దసాని సురేష్, సంస్థ వ్యవస్థాపకులు సిరికొండ విక్రమ్ కుమార్, యర్రం రాజు, గద్దల పరుశు రాం, దర్శనాల మహేందర్ , మందపూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దులపల్లిలో ఘనంగా 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు..

**జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ న్యూస్:**

మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలను కొనియాడుతూ, ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు శ్రీజ, మనక్క, వెంకటేష్, తేజస్విని, శ్రావణి, అంబేద్కర్ కమిటీ చైర్మన్ సురేందర్, మాజీ సర్పంచ్ సునీత, వివిధ సంఘాల నాయకులు రాకేష్, బానయ్య, దుర్గయ్య, శ్యాంసుందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజబాబు కూడా హాజరయ్యారు.గ్రామ ప్రజలు పాల్గొని అంబేద్కర్ జయంతిని ఉత్సాహంగా జరుపుకున్నారు.



# అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ రైతులకు రక్షణ షూస్ పంపిణీ

**భీమదేవరపల్లి ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ)**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వంగర గ్రామంలో షెడ్యూల్ క్యాస్ట్ రైతులకు వ్యవసాయ పనుల సమయంలో ఉపయోగపడే రక్షణ షూస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వంగర గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్ హాజరై రైతులకు షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంగర గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రైతులు పొలాల్లో రాత్రింబవళ్లు పనిచేసే సమయంలో పాములు, తేళ్లు వంటి ప్రమాదకరమైన జీవులు కుట్టే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇలాంటి ప్రమాదాల నుండి రక్షణ పొందేందుకు ఈ రక్షణ షూస్ ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. రైతులు ఈ షూస్‌ను భద్రపరచుకొని సరిగ్గా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ప్రశాంతి, కీటక శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి, బి.సి.ఐ అసిస్టెంట్ మేనేజర్ రామారావు, క్షేత్ర సిబ్బంది రఘు, తిరుపతి, సాయికిరణ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా రైతులకు ఉపయోగకరమైన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల రైతులు కృషి విజ్ఞాన కేంద్రం వారికి కృతజ్ఞతలు తెలిపారు.



# రాజ్యాంగం స్ఫూర్తిగా జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ న్యూస్:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం స్పూర్తిగా భూపాలపల్లి జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చి దిద్దుతామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.
డా బిఆర్ అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకుని ఎస్సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, ఎస్సి, ఎస్టీ, బిసి సంగాల ప్రతినిధులతో కలిసి డా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి గన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 7 కోట్లతో అంబేద్కర్ భవనం, 2 కోట్లతో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అభ్యసించేందుకు గణపురం మండలం మైలారంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను నిర్మిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి నుండి గూడెప్పాడు వరకు 664 కోట్లుతో నాలుగు వరుసల రహదారి నిర్మాణం చేయనున్నామని నల్ తెలిపారు. బైపాస్ రహదారి నిర్మాణానికి 500 కోట్ల మంజూరు చేసినట్లు తెలిపారు. డా బిఆర్ వ్రాసిన రాజ్యాంగం చాలా గొప్పదని తెలిపారు. చట్ట విరుద్ధంగా వ్యవహ రిస్తామంటే కుదరదని తెలి పారు. జిల్లాలో కూడళ్లు అభివృద్ధికి వ్యాపారులు సహకరించాలని సూచించారు. రహదారుల వెడల్పులో దుకాణాలు పోతే మున్సిపాలిటీ ద్వారా షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించి వ్యాపారాలు నిర్వహణకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. భూపాలపల్లి అభివృద్ధికి సహకరించాలని సూచించారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్, డా బిఆర్ అంబేద్కర్ పై నిర్వహించిన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు,మెమెంటోలను అందచేశారు. దివ్యాన్గులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కావలసిన పరికరాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. డా బిఆర్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగ విలువలను మనం ఎంతవరకు పాటిస్తున్నామో ప్రతి ఒక్కరు ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. జిల్లా ప్రధాన ఆస్పత్రిలో ఆధ్యాత్మిక వైద్య సేవలు అందించేందుకు సిటీ స్కాన్, వెంటిలేటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎమ్మారై యంత్రం రానున్న రెండు వారాల్లో ఏర్పాటు పూర్తి అవుతుందన్నారు.. భూపాలపల్లి జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని మరింత అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇప్పటికే 63 కోట్లు నిధులు తీసుకొచ్చి భూపాలపల్లి మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తయారు చేసేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. డా బి ఆర్ అంబేద్కర్ గురించి తెలుసుకునేందుకు పుస్తకాలు లైబ్రరీలో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారతదేశంలో ఉండే ప్రతి పుస్తకం భూపాలపల్లి గ్రంథాలయం ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూపాలపల్లి మాత్రమే కాకుండా మారుమూల గ్రామాల్లో కూడా అభివృద్ధి చేసేందుకు ఆచరణతో పాటు ప్రతి ఒక్కరి సహకారం తీసుకుంటారమని తెలిపారు. నా యొక్క నిధులను గ్రంథాలయానికి కేటాయించి పుస్తకాలు కొనుగోలు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ డా బిఆర్ అంబేద్కర్ మనం చేయాల్సిన పనులు చట్టం ద్వారా తెలియజేశారని తెలిపారు. ఆయన గొప్ప సోషల్ రిఫార్మర్ ని అని తెలిపారు. మనకు ఆర్టికల్ 14, 17 ద్వారా ఫండమెంటల్ రైట్స్ అన్నిటిని రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు. ఈ రోజు మన ఇంత స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామంటే అది రాజ్యాంగం మన కల్పించిన రక్షణనని ఆయన స్పష్టం చేశారు. మనకి ఎన్నో హక్కులు కలికిరిపించబడ్డాయని ఆ సమయంలో తన ముందు చూపు ద్వారా అన్ని హక్కులు కల్పించారాణి అభినందించారు. అంబేద్కర్ సోషల్ జస్టిస్ ఎకనామిక్ జస్టిస్, అండ్ పొలిటికల్ జస్టిస్ మూడు మూడు అంశాలు మనకు చాలా అవసరం ఉందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించి విద్యా ఉద్యోగాలతో పాటు జీవించే హక్కును కల్పించాలని తెలిపారు. అంబేద్కర్ జీవితాన్ని మనం చదివినట్లయితే ఆయన ఒక ఇన్స్పిరేషన్ అని ఆయన తెలిపారు. విద్య మాత్రం మనిషిని అన్ని రంగాల్లో ముందు నిలబెడుతుందని తెలిపారు. బాగా చదువుకోవటం వల్ల మంచి ఉద్యోగాలను సాధించగలరని చక్కటి జీవితాన్ని జీవించగలరని ఐఏఎస్, ఐపీఎస్ వంటి సివిల్ సర్వీసెస్ తో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు కూడా సాధించగలుగుతున్నారని ఆయన తెలిపారు. కేవలం విద్య మాత్రమే మనిషికి ఉన్నత స్థాయికి చేర్చగలదని తెలిపారు. అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని బాగా చదువుకోవాలని, మన హక్కులను కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాశ్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్,మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, ఎస్సి అభివృద్ధి అధికారి ఇందిర, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, జిల్లా అధికారులు, ఎస్సి, ఎస్టీ, బిసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అగ్నిమాపక వారోత్సవాల

# వాల్ పోస్టర్ ఆవిష్కరణ

జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ న్యూస్:

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక అధికారి కె.వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి ఏప్రిల్ 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా వివిధ అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. మొదటి రోజు స్థానిక అగ్నిమాపక కేంద్రంలో స్టాల్ ఏర్పాటు చేసి అగ్నిమాపక అమరవీరులకు మౌనం పాటించి నివాళులు అర్పించినట్లు తెలిపారు. రెండవ రోజు ప్రజా ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. మూడవ రోజు గృహాల్లో జరిగే ఎల్పిజి మరియు విద్యుత్ అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని, నాలుగవ రోజు ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఐదవ రోజు పెట్రోల్ బంకులు, ఎల్పిజి గోడౌన్లు మరియు పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఆరవ రోజు ఫంక్షన్ హాళు ,, పాఠశాలలు, కళాశాలలు, సినిమా థియేటర్లు మరియు బహుళ అంతస్తుల భవనాల్లో అగ్ని ప్రమాదాల సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. చివరిగా ఏడవ రోజు పాఠశాల, కళాశాల విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు. వారం




రోజులపాటు జరిగే అగ్నిమాపక వారోత్సవాలను ప్రజలు భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్, బీసీ డెవలప్మెంట్ అధికారి ఇందిరా, స్థానిక అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, మహదేవ్‌పూర్ అగ్నిమాపక అధికారి రవి, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### కొడకండ్లలో కేక్ కట్ చేసి నివాళులర్పించిన న్ స్ యూఐ
### బృందం సేవలు దేశగాని హరగోపాల్ గౌడ్





తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కొడకండ్ల మండల కేంద్రంలో న్ స్ యూ ఐ పాలకుర్తి నియోజకవర్గ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్ స్ యూఐ పాలకుర్తి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు దేశగాని హరగోపాల్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం హరగోపాల్ గౌడ్ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశగాని హరగోపాల్ గౌడ్ మాట్లాడుతూ...?"అంబేద్కర్ కేవలం ఒక వర్గానికో, ప్రాంతానికో పరిమితమైన నాయకుడు కాదు.. ఆయన 'అందరివాడు'. భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర వెలకట్టలేనిది. బలహీన వర్గాల అభ్యున్నతికి, సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి."?అంబేద్కర్ జీవిత చరిత్రను, ఆయన దేశానికి చేసిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు.

# అంబేద్కర్ ఆలోచనలు నేటికీ మార్గదర్శకం

### - కేశిరెడ్డిపల్లి సర్పంచ్ ఆరె రవికుమార్

బచ్చన్నపేట, ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని కేశిరెడ్డిపల్లి సర్పంచ్ ఆరె రవికుమార్ అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమానులు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని గ్రామ ప్రజలకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, హక్కుల కోసం జీవితాంతం పోరాడారని ఆయన తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్య, ఐక్యత, సంఘటిత శక్తి ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని అంబేద్కర్ చూపించిన మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాల్సినదని సూచించారు. ప్రతి వ్యక్తి విద్యను ఆయుధంగా చేసుకుని ముందుకు సాగాలని, సమాజంలో అసమానతలను తొలగించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతల రాజిరెడ్డి, వార్డు సభ్యులు మహేష్ రెడ్డి, ప్రశాంత్, అరుణ, వైష్ణవి, యమున, అర్చన, తిరుపతి, భాస్కర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు మామిడాల ప్రభాకర్, ఆశాలు సులోచన, రమాదేవి, అంగన్వాడి టీచర్లు అంజూమ్, శ్రీలత నాయకులు గాలి తిరుపతి, యాదగిరి, చంద్రయ్య, సందీప్, గాలి కృష్ణ, చంద్రారెడ్డి, తుడుం రాజు, గాలయ్య, సతీష్, భరత్, వినోద్, బాపిరాజు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ జయంతి సందర్భంగా

# సామాజిక సేవకులకు 'అంబేద్కర్ అవార్డుల' ప్రధానం

తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):



?హైదరాబాద్ సమాజంలోని వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ జాతీయ అవార్డులను ప్రకటించారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ ఆధ్వర్యంలో ఈ అవార్డుల ఎంపిక ప్రక్రియ జరిగింది. ?ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జాతీయ అధ్యక్షు లు మాట్లాడుతూ, బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమాజ సేవలో నిమగ్నమైన వారిని గుర్తించి గౌరవించుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. వివిధ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న వారిని ఈ అవార్డులకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ?కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో పలువురు సంఘ సేవకులు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వారిలో ముఖ్యులు ?పల్లెర్ల రమేష్ (డివిజన్ ప్రెసిడెంట్)?ఉమేష్ (మండల ప్రెసిడెంట్) ?కుంభం మహేష్ కుమార్ గౌడ్ (జిల్లా కమిటీ సభ్యులు) ?దేశగాని అశోక్ గౌడ్ ?నరుకుటి రామరాజు?గిద్దె లక్ష్మణ్ ?శ్రీనివాస్ ?మహేష్ తదితరులు.?అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు.

# అమరుల ఆశయాలను నెరవేరుద్దాం




తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):

సమాజ అభ్యున్నతికై తమ జీవితాలను అంకితం చేసిన అమరులు జ్యోతిరావు పూలే, బి. ఆర్.అంబెడ్కర్,జగ్జీవన్ రామ్, కా. జార్జి రెడ్డి ఆశయాలను నెరవేర్చుటకై కార్యకర్తంతా కృషి చేయాలని ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు సూరం ఉపెందరర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ సోమారాపు ఐలయ్య అన్నారు. తొర్రూర్ లోని టీపీటీఫ్ భవన్ లో తొర్రూర్ మండల శాఖ అధ్యక్షులు మరియు జిల్లా కార్యదర్శి కొండం జనార్దన్ అధ్యక్షతన నిర్వహించబడిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో వారు మాట్లాడుతూ... సమాజ మార్పుకై, అభ్యున్నతి కై విద్యార్థి ఉద్యమ నిర్మానానికై తమ జీవిత పర్యంతం కృషి సల్పి తమ జీవితాల్నే త్యాగం చేసిన త్యాగదనుల ఆశయాలను నెరవేర్చుల్సిన బాధ్యత నేటిబతరం పై కలదనిఅన్నారు. ఈ సమావేశం లో జిల్లా ఉపాధ్యక్షులు తండ ప్రభాకర్, తొర్రూర్ మండల ప్రధాన కార్యదర్శి కొలుపుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు పోరెడ్డి వినోద్ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జెల్ల లక్ష్మి నారాయణ, తాళ్లపెల్లి హేమాద్రి,కొలుపుల వీరన్న,మండల శాఖ బాధ్యులు బోగ సంపత్, అయిత కృష్ణ,తన్నీరు అశోక్, జంపాల ఉప్పలయ్య,సీనియర్ కార్యకర్తలు కొయ్యడ కుమార స్వామి,డి. నగేష్, లింగోజు పరిపూర్ణ చార్యులు, బేతమళ్ళ కృష్ణ మూర్తి, శనిగరం శ్రీను, ఇల్లందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటలో నీలి గర్జన

### జై భీమ్ నినాదాలతో మార్మోగిన మహబూబాబాద్,
### అంబేద్కర్ జయంతి వేళ మహా మాస్ ర్యాలీ,
### ముఖ్య అతిథిగాడిఎస్ఎఫ్ఐ
### జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ రాకతో నీలిమయమైన మానుకోట.



మహబూబాబాద్ ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ)

వేలాది మంది గొంతుకల నుంచి వచ్చిన 'జై భీమ్' నినాదాలతో మానుకోట పట్టణం దద్దరిల్లింది. అడుగడుగునా నీలి జెండాల రెపరెపలతో వీధులన్నీ నీలి సముద్రాన్ని తలపించాయి. ఈ ఐక్యత ర్యాలీలో సామాజిక సంఘాలు అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవ, టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొండా ఎల్లయ్య, ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గూగులోతు భీమా నాయక్,మా అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేందర్, ఏబిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుర్తి సుధాకర్,పొన్నాల యుగంధర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్,ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర నాయకులు బోడా లక్ష్మణ్ నాయక్, రాంజీనాయక్,అంబేద్కర్ సంఘం నిరుడు సామెల్,తప్పెట్ల వీరన్న,మంగళంపల్లి రాజ్ కుమార్,యనమల కిరణ్, డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయి కుమార్, కోశాధికారి గూగులోతు సూర్య ప్రకాష్,శ్రీకాంత్,శివ వర్మ,రమేష్,సంతోష్,దేవేందర్, సంఘాల నేతలు హాజరై సంఘీభావం తెలిపారు. డిఎస్ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ ఈ ర్యాలీలో పాల్గొనడంతో కార్యకర్తల్లో, విద్యార్థుల్లో నూతనోత్సాహం ఉరకలెత్తింది. ఆయన రాకతో మానుకోట గడ్డపై అంబేద్కర్ ఆశయాల పోరాటం మరింత వేడెక్కింది. ఇది కేవలం ర్యాలీ కాదు.. రాజ్యాంగ పరిరక్షణ కోసం జరిగిన సామాజిక యుద్ధం. బాబాసాహెబ్ అడుగుజాడల్లో నడుస్తూ, హక్కుల సాధన కోసం మానుకోట ముక్తకంఠంతో చాటిన గర్జన ఇది. రాజ్యాంగం వర్ధిల్లాలి – అంబేద్కర్ ఆశయాలు జయప్రదం కావాలి.ం

## సామాజిక న్యాయం

# సమానత్వం కోసం పోరాడిన

### మహనీయుని ఆశయాలను మనసా వాచా కర్మణాపాటిద్దాం.
### టీఎస్సిపిఎస్ఈయు మహబూబాబాద్.


మహబూబాబాద్ ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ).

సిపీఎస్ రద్దు పోరాటంలో అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుదాంహక్కుల సాధనలో, ఉద్యమ జ్వాలను రగిలిద్దాం. బిఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల శాపంగా మారిన సిపిఎస్ మ మహ తరిమికొట్టి పాత పెన్షన్ విధానాన్ని సాధించుకుందాం అని ప్రదాత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాక్షిగా నినాదాలతో అంబేద్కర్ జయంతిని 135 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను పూలమా లలు వేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ముబిన్ అహ్మద్ అవునురి రవి జిల్లా అధ్యక్షులు పూసపాటి నాగముని కోశాధికారి కొప్పుల నాగరాజు మండల బాధ్యులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 14.





రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గంధంపల్లి సెంటర్ లో జిల్లపల్లి పుల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన వేడుకల్లో సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్,సీఐ రవీందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జాతికి అంబేద్కర్ చేసిన కృషిని,ఆయన అందించిన విశేష సేవలను ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ స్మరించుకున్నారు.అన్ని రంగాల్లో వివక్ష రహిత సామాజిక సమానత్వం కోసం,వర్ణ,కుల,మత, లింగ బేధాలు లేకుండా భారతదేశ ఔన్నత్యాన్ని నిలిపే దిశగా కృషి చేసిన మహాదార్శనికుడు అంబేద్కర్ అని ప్రవీణ్ నాయక్ కొనియాడారు.భారతదేశ సామాజిక,రాజకీయ,ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల్లో మానవీయత ఫరిడవిల్లి..భారత పౌరుడు విశ్వనరుడిగా ఎదిగేందుకు దోహదపడేలా రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ ప్రపంచ మేధావి అని గార్ల బయ్యారం సీఐ రవీందర్ కొనియాడారు.దళిత, బహుజన వర్గాల అభ్యున్నతి కోసం,అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో విప్లవాత్మక కార్యాచరణను అమలు చేస్తుందని సర్పంచ్ ప్రవీణ్ నాయక్ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాధంశెట్టి నాగేశ్వరావు, వడ్లమూడి కోటేశ్వరరావు,సర్వయ్య, బాలరాజు,రావి విరభద్రరావు, బొమ్మకంటి రాంబాబు,చల్లా సురేష్, భూక్యా శ్రీను,పెనుగొండ పుల్లయ్య,ప్రశాంత్, రఘుపతి,రంజిత్, గంధంపల్లి కొత్తపేట యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

### -సీఐ రవీందర్

బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 14.





బయ్యారం మండలంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్ శాఖ అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా ప్రమాదకరమైన మలుపులు, బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక సూచిక బోర్డులను జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు సీఐ రవీందర్ తెలిపారు.బయ్యారం పోలీసుల ఆధ్వర్యంలో రోడ్లకు అడ్డుగా ఉన్న చెట్ల పొదలను తొలగించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టామన్నారు.ఈ సందర్భంగా గార్ల బయ్యారం సీఐ రవీందర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతలో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం,మరణాల రేటును నియంత్రించడం లక్ష్యంగా బయ్యారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో రోడ్ల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గట్టుముసలమ్మ గుడి నుంచి పంది పడే గ్రామం వరకు రోడ్లపై అడ్డంగా ఉన్న చెట్ల పొదలను తొలగించడం ద్వారా ప్రమాదాలను తగ్గించే చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన పెంపొందించినట్లు తెలిపినారు.మండలం లోని పంచాయితీలలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్దా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రమాణం చేపించారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొన్న

### డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్







మహబూబాబాద్ ఏప్రిల్ 14( ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్భంగా ఈ శతాబ్దపు మహా మేధావి,కోట్లాది బ్రతుకుల్లో భరోసాగా అన్నపు కంచంలో మెతుకై మెరిసిన అన్నార్తుల ఆశా దీపమైన డా బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన,మహబూబాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షురాలు డాక్టర్, భూక్య ఉమా మురళి నాయక్ ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ నాయక్ డిసిసి అధ్యక్షురాలు ఉమామురళి నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం మనమంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు.చరిత్ర పుటల్లో శాశ్వత విజేత అంబేద్కర్.అణగారిన వర్గాల ప్రజల కోసంఅంటరానితనానికి వ్యతిరేకంగా కులనిర్మూలనకై మతానికి మతానికి నడుముకి తాటాకు కట్టిఏలన చేసిన అగ్రవర్ణ భావ జాలంపై ఎక్కుపెట్టిన బాణం వలేఅక్షరాలపై పట్టును సాధించి దేశమే గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తినిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సంఘ సంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నేడు.తరతరాల చీకటిని తరిమి వెలుతురైఉదయించిన అఖండ అక్షర జ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ స్వతంత్రంగా జీవించే అవకాశం ఉండీబానిస భావాలు కలిగిన వ్యక్తి కన్నా స్వతంత్ర భావాలున్న బానిస వెయ్యి రెట్లు మేలుఅంబేద్కర్ న్యాయవాదిగా ఆర్థికవేత్తగా రాజకీయవేత్తగా సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ..దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ దేశంలో అన్ని మతాలు తెగలు దళితులు గిరిజనులు వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా రాజ్యంగాన్ని రూపొందించిన రూపశిల్పిఅంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి సమాన హక్కులు అవకాశాలు ఓటు హక్కు కల్పించి సామాజిక అసమానతలకై రిజర్వేషన్లు కల్పించి అంటరానిసమాజాన్ని రూపుమాపాలని కుల నిర్మూలనకై పరితపించిన యోధుడు అంబేద్కర్.సామాజిక సాంస్కృతిక పరివర్తన పోరాటాలకు స్ఫూర్తినిస్తూ మన ఆశయాలను వాస్తవ చరణాలుగా మార్చుకునే శక్తిని అందిస్తూ నిరంతర స్ఫూర్తి ప్రదాతగా నిలవడమే అంబేద్కర్ కు మనం ఇచ్చే నిజమైన నివాళి,ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,వివిధ సంఘాల నాయకులు, అంబేద్కర్ విధేయులు పాత్రికేయ మిత్రులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన 'అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు

**అశ్వారావుపేట నలువైపులా ర్యాలీలతో జై భీమ్ నినాదాలతో అభిమానులు**

**7వ వార్డు కౌన్సిలర్ కొల్లు రవి కిరణ్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహణ**

**పేట మాలపల్లి లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు**

**పాల్గొన్న బి ఆర్ఎస్ నాయకురాలు కాసాని నాగ శేష పద్మ**

**14 వ వార్డు కౌన్సిలర్ భూక్య ఉదయ జ్యోతి, ప్రసాద్**


అశ్వారావుపేట ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ) :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి అంబేద్కర్ ఆశయ సాధనాలను గుర్తు చేసుకున్నారు. 7వ వార్డు కౌన్సిలర్ కొల్లు రవి కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్‌కు నీరాజనాలు అర్పించారు.ఈ వేడుకలకు బి.ఆర్.ఎస్ పార్టీ కీలక నాయకురాలు కాసాని నాగశేషా పద్మ - చంద్రమోహన్ దంపతులు మరియు 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ ఉదయ జ్యోతి - ప్రసాద్ దంపతులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే నేడు మనమందరం సమాన హక్కులతో జీవించగలుగుతున్నామని కొనియాడారు.కార్యక్రమ నిర్వాహకులు కొల్లు రవి కిరణ్ మాట్లాడుతూ, అశ్వారావుపేట మున్సిపాలిటీలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. 135వ జయంతిని పురస్కరించుకొని ఇలాంటి వేడుకను నిర్వహించడం సంతోషకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు బి.ఆర్.ఎస్ టౌన్ ప్రెసిడెంట్ సంపూర్ణ, జూపల్లి రమణారావు, అశ్వారావుపేట నియోజకవర్గం నాయకురాలు వగ్గెల పూజ, జ్యోత్స్న, భుక్య ప్రసాద్, శెట్టిపల్లి రఘురాం, కోటగిరి కిషోర్, జుజ్జురపు శ్రీరామ్మూర్తి, ఆరేపల్లి గోవింద్, జీవనరావు, మోటూరి మోహన్, గంగాధర్, విష్ణు, శివ, అప్పారావు, నార్లపాటి చిన్నబ్బాయి, ఎం.డి. ఆసిఫ్, నందికోల వెంకన్న, ధర్మారావు, రామారావు, అల్లాడి ప్రదీప్, బుడుపుటి సాయి, నందికోల సంతోష్, రాజమోహన్ రెడ్డి, ఆరేపల్లి రాంబాబు,



ఆరేపల్లి గోవిందు, ఎం.డి. రెహానా బేగం, సాదు జోష్నా భాయ్, చరణ్, కాసిం, , రఘురాం, నందికోల కాంతారావు, నార్లపాటి శ్రీనివాసరావు, నార్లపాటి మహేష్, కౌన్సిలర్ నాని, టిడిపి నేత అంకోలు వెంకటేశ్వరరావు, మందపాటి రమాదేవి, వజ్రమ్మ తదితర బి.ఆర్.ఎస్ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్‌కు నీరాజనాలు అర్పించారు.

## అంబేద్కర్ జయంతి సందర్బంగా ఘన నివాళులు



బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 14.

భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కేవిఎస్ ఫౌండేషన్ అధ్యక్షులు అజ్మీరా కోటేశ్వరరావు, చెరుకుపల్లి నర్సయ్య అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ..అంబేద్కర్ ఆశయాలను,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు.ఈ సందర్భంగా చెరుకుపల్లి నర్సయ్య మాట్లాడుతూ అట్టడుగు వర్గంలో జన్మించి ఎన్ని అవాంతరాలు ఎదురొచ్చినా ఉన్నత చదువులు చదివిన గొప్ప వ్యక్తి ఆంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బరిగేల ఉపేందర్, మబ్బు ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## జగ్గుతండ పంచాయతీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**-సర్పంచ్ జయంతి వెంకట కృష్ణ.**



బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 14.

భారతదేశ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి సందర్భంగా జగ్గుతండా గ్రామపంచాయతీలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.జగ్గుతండ సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ,ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పంచాయతీలో ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీగా వెళుతూ జై భీమ్ అని నినాదాలతో బస్టాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లి జయంతి మాట్లాడుతూ ఒక సమాజం ఎంత పురోగతి సాధించిందనేది ఆ సమాజంలోని మహిళలు సాధించిన అభివృద్ధిని బట్టే తాను కొలుస్తానన్న అంబేద్కర్ మాటలను ప్రతి ఒక్కరూ మనసా వాచా స్మరించుకోవాలని గుర్తు చేశారు.ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించి, రాజ్యాంగ రక్షణ అందించిన మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ,బాధ్యత కలిగిన పౌరులుగా జీవించడమే మనం ఆ మహనీయునికి ఇచ్చే అసలైన నివాళి అని జయంతి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గార్ల బయ్యారం సీఐ రవీందర్, ఎస్ఐ తిరుపతి,వార్డు సభ్యులు వట్టం సావిత్రి కంద్రాతి యాకేష్,బానోత్ స్వాతి,మక్కల దుర్గారావు,అంగీరేకుల లలిత,ధర్మాసోత్ కవిత,తేజవత్ రాఘవేంద్ర,పంచాయతీ సెక్రటరీ శ్రీహరి, యువకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 14.

బయ్యారం మండలంలోని సంతులాల్ పోడు తండ గ్రామంలో ఎస్సీ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అయన విగ్రహాన్ని మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు.అనంతరం విగ్రహానికీ ప్రజాప్రతినిధులు పూలదండలు వేసి నివాళులుర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది,కేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొదటి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు.ఏ వర్గమైనా అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఈ దేశంలో ప్రతి వారికి కావాల్సిన వ్యక్తి అంబేద్కర్ అని,ఒక వర్గం,కులానికి కాదని, అందరి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు మని,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి,కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ...

**గన్నేరువరం, ఏప్రిల్ 14 (ప్రజాప్రతిభ):**

ఈనెల 23వ తేదీన గన్నేరువరంలో నిర్వహించనున్న 'హిందూ సమ్మేళన సభ'ను విజయవంతం చేయాలని జై హనుమాన్ హిందూ సమ్మేళన సమితి సభ్యులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో సభకు సంబంధించిన ఆహ్వాన పత్రిక, గోడ పత్రికలను మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కల్యాణ మండపంలో ఘనంగా ఆవిష్కరించారు. తిమ్మాపూర్ ఖండ పరిధిలోని గన్నేరువరం ఉప మండలంలో జరుగుతున్న ఈ సమ్మేళనానికి గన్నేరువరం సర్పంచ్ రంగనవేణి లచ్చినర్సు ను గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో హిందువులందరూ కులాలకు, వర్గాలకు అతీతంగా ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ధర్మ పరిరక్షణ, సంస్కృతి సంరక్షణ కోసం ప్రతి హిందూ కుటుంబం కదలి రావాలి" అని పిలుపునిచ్చారు. ఈనెల 23న జరిగే సమ్మేళనంలో హిందూ సామాజిక ఐక్యత, యువత పాత్రపై పలువురు ప్రముఖులు ప్రసంగించనున్నారు. సభ విజయవంతానికి గ్రామాల వారీగా కమిటీలు ఏర్పాటు చేసి ఇంటింటికీ ఆహ్వానాలు అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి నాయకులు ముత్యాల జగన్ రెడ్డి, తిప్పర్తి నికేష్, విలాసాగరం రామచంద్రం, కాంతాల అంజిరెడ్డి, ఉప సర్పంచ్ రామంచ స్వామితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**గ్రామంలో ఉన్న అన్ని కులాల మతాల రాజకీయ పార్టీల సబ్బండ వర్గాల ప్రజలతో జయంతి ఉత్సవాలు.**

**ప్రధాన కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి గ్రామ ప్రజలతో కలిసి పూల మాలలు.**

**దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ గంజి అరుణ- రజనీకాంత్.**

**ఉప సర్పంచ్ జనార్ధన్, పాలకవర్గం, అంబేద్కర్ యువజన సంఘం.**

**రేగొండ ప్రతినిధి, ఏప్రిల్ 14, ప్రజా ప్రతిభ:**

బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని, భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం దమ్మన్నపేట గ్రామంలో ఉన్న అన్ని కులాల అన్ని మతాల అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సబ్బండ వర్గాల ప్రజలతో కలిసి ఐక్యంగా, జయంతి ఉత్సవాలను మంగళవారం రోజు దమ్మన్నపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ గంజి అరుణ- రజనీకాంత్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపకర్తగా రూపొందించిన రాజ్యాంగం దేశానికి దిక్సూచి అయ్యిందని గ్రామ సర్పంచ్ గంజి అరుణ అన్నారు. భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా దమ్మన్నపేట గ్రామంలో ప్రధాన కూడలిలో నెలకొల్పిన అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం రోజు గ్రామ ప్రజలతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరుణ మాట్లాడుతూ, సమాజంలో విభిన్న వర్గాల్లో అంతరాలు పెరుగ కుండా ఉండేందుకు సమానత్వం స్వేచ్ఛ భావ వ్యక్తీకరణతో కూడిన నవసమ సమాజ నిర్మాణానికి కృషి చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. భారత దేశాన్ని లౌకిక గణతంత్ర, ప్రజా స్వామిక రాజ్యాంగా తీర్చి దిద్దేందుకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యాచరణ మహోన్నతమైనదన్నారు. సాధారణమైన వ్యక్తి గత కష్టాలను అవమానాలను ఎదుర్కొని స్థిరమైన అభి ప్రాయాలతో ఉండి ఎన్నో ఉన్నత మైన చదువులు చదివిన అంబేద్కర్ దేశ రాజ్యాంగానికి ప్రధాన రూప కర్త అయ్యారన్నారు. అంబేద్కర్ తన



జీవితమంతా సమానత్వంతో కూడిన చట్టపర మైన, నైతిక ధర్మాన్ని నిర్మించడంలో గడిపి ఆదర్శ ప్రాయులుగా నిలిచారన్నారు. అంబేద్కర్ దార్శనికత మూలంగానే రాజ్యాంగ బద్ధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్య మైందన్నారు. ప్రతిసంవత్సరం ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వేడుకలు కేవలం ఒక స్మరణ పండుగ మాత్రమే కాదని ఇది దేశానికి ఒక మైలు రాయి లాంటిదన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం పాటు పడుదామన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానానికి అనుగుణంగా ఎక్కడ అన్యాయం జరుగుంతో పాలకులు ఇచ్చిన హామీలను విస్మరిస్తారో అక్కడే గట్టిగా పోరాడు సాధించు అనే లక్ష్యానికి అనుగుణంగా పాలకులు ఇచ్చిన హామీలను అమలు చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ గంజి అరుణ- రజనీకాంత్, ఉప సర్పంచ్ చ్చుక్క జనార్ధన్, పాలకవర్గం అంబేద్కర్ యువజన సంఘం మాత నాగరాజ్, విష్ణు, బండి భద్రయ్య, మంచిక రమేష్, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజు, అరుణ్ కుమార్, నిరంజన్, అభిలాష్, బిక్షపతి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి

**జయంతి సందర్బంగా రక్త దానం చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.**

**హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14, ప్రజా ప్రతిభ:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లంతకుంట మండలాల్లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపు నిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన సేవలు దేశానికి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అదేవిధంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఐ క్యాంప్, బ్లడ్ క్యాంప్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్వయంగా రక్తదానం చేసారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పోతిరెడ్డి పేటలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతోత్సవం.**

**ముఖ్య అతిథిలుగా గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్.**

**సర్పంచ్ మంతెన సుమలత, ప్రధాన కార్యదర్శి దేవునూరి కిరణ్ కుమార్, ఉప సర్పంచ్ బోల్లవేణి అజయ్.**

**హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14, ప్రజా ప్రతిభ:**

అంబేద్కర్ 135వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేటలో మామిడి రమేష్ అధ్యక్షతన మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ భీ ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ జయంతోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ, అంబేద్కర్ జన్మదినాన్నిఐక్యరాజ్యసమితి ప్రపంచ వైజ్ఞానిక దినంగా ప్రకటించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఇంతటి ప్రపంచ మేధావి భారతీయుడుకావడం పట్ల భారతదేశంలోని ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం అన్నారు. ఈనాడు బడుగు బలహీన వర్గాల ప్రజలు విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలలో కొంతవరకు అభివృద్ధి చెందడం అంబేద్కర్ వారి కొరకు చేసిన కృషి ఫలితమే తప్ప మరొకటి కాదని పేర్కొన్నారు. భారతరాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశించినట్లుగా అధిక సంఖ్యకులైన బలహీన వర్గాలు రాజ్యాధికారాన్ని అనుభవించినప్పుడుమాత్రమే నిజమైన



స్వాతంత్రము ఈ దేశానికి సిద్ధించినట్లనే అతని కలను సాకారం చేయుటకు బడుగు బలహీన వర్గాలు అగ్రవర్ణాల నుండి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకొనుటకు ఐక్యమత్యంతో ముందుకు కదిలినప్పుడు మాత్రమే అతడు ఆశించిన ఆశయం వాస్తవ రూపం దాలుస్తుందని ఆకాంక్షించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంతెన సుమలత, కమిటీ ప్రధాన కార్యదర్శి దేవునూరి కిరణ్ కుమార్, ఉప సర్పంచ్ బోల్లవేణి అజయ్, మంతెన సురేందర్, కంకణాలతిరుపతి, గ్రామపంచాయతీ సభ్యులు ఎడ్ల కుమార్, ఎలుక పెల్లి సాల మోహన్, జూపాక కృష్ణమూర్తి, జూపాక వెంకటేశ్వర్లు, గూళ్ళ శ్రీనివాస్, నందిపేట పరమేశ్వర్, దేవునూరి రవీందర్, ఎలుక పెల్లి మనీ, బండ అజయ్, పోగు సమ్మయ్య, కంకణాల శంకర్, కంకణాల సదానందం, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాల పోరాట ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**జీవితాంతం పోరాటం చేసిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి.**

**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొనగంటి మధుకర్.**

**రేగొండ ప్రతినిధి, ఏప్రిల్ 14, ప్రజా ప్రతిభ:**

భారత రాజ్యాంగ శిల్పి అన గారిన వర్గాల ఆశ కిరణం విద్యా హక్కులు న్యాయం కోసం జీవితాంతం పోరాటం చేసిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి పురస్కరించుకొని తెలంగాణ మాల పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొనగంటి మధుకర్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆలోచనలు ప్రతిహృదయంలో నిలిచేలా మనం అందరం ముందుకు సాగాలని అంటరానితనం వివక్షాలపై అలుపెరగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సుధా మల్ల రాజు, పొనగంటి శ్రీనివాస్, సుధా మల్ల బిక్షపతి, కుర్ర కుమార్, అమ్మ కుమార్, పొనగంటి అశోక్, పొనగంటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ)**





రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మాల మహానాడు సంఘ నాయకులు, అంబేద్కర్ యువసేన సంఘం, తెలంగాణ (సుబ్లేడు) గ్రామానికి చెందిన రాష్ట్ర కళాకారుడు, సినీ ఆర్టిస్ట్ కామల్ల సుందరరావు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు పట్టణంలోని పలుచోట్ల అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరిపి మహనీయుడికి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సుందరరావు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే సామాన్య ప్రజలకు చేరవలసిన హక్కులు, ప్రయోజనాలు అందుతున్నాయని తెలిపారు అలాగే అణగారిన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ చేసిన సేవలను గుర్తుచేశారు అనంతరం సాల్మన్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత యువతపై ఉందని, సమానత్వం, న్యాయం కోసం ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆరోగ్య కేంద్రాలలో రోగులకు స్వీట్లు పండ్లు అందజేశారు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు సమాజంలో సమానత్వం నెలకొల్పడమే అంబేద్కర్ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, మాల మహానాడు సంఘం, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా జరిగిన రెండవ రోజు ఆశీర్వాద పండగలు

**పెద్ద ఎత్తున పాల్గొన్న విశ్వాసులు**



**తల్లాడ,ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ ):**

మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో ఇమ్మానియేల్ పెంట్ కోస్టల్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో 12వ వార్షికోత్సవ భాగంగా రెండో రోజు జరుగుతున్న ఆశీర్వాద పండగ మహాసభలకు విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సభలకు ముఖ్య ప్రసంగికులుగా రెవ, దినేష్, వాక్య పరిచర్య చేస్తూ నీకు వెలుగు వచ్చి యున్నది,లెమ్ము తేజరిల్లుము అంటూ దేవుని వాక్యాన్ని బోధించారు, ఈ సభలకు మండలంలో ఉన్న పలు గ్రామాల నుండి క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొని దేవుని దీవెనలు పొందారు.

## పేకాట ముఠాపై ఎస్సై సూరజ్ మెరుపు దాడి

**- వైరా చెరువు కట్ట వద్ద గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న జూదానికి చెక్**

**- 8 మంది అరెస్ట్... ముగ్గురు పరారీ... నగదు, వాహనం స్వాధీనం**



**కొణిజర్ల, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):**

కొణిజర్ల మండలం వెంకటాపురం శివారులోని వైరా చెరువు కట్ట సమీపంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాటపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం అందడంతో ఎస్సై సూరజ్ తన సిబ్బందితో కలిసి తుమ్మ చెట్టు కింద జరుగుతున్న జూదంపై ఆకస్మికంగా దాడి చేశారు.ఈ దాడిలో ఎనిమిది మంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోగా, మరో ముగ్గురు పరారైనట్లు తెలిసింది. పట్టుబడ్డ వారి వద్ద నుంచి సుమారు రూ.20,000 నగదు, ఒక మోటార్ సైకిల్, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరారైన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

## ఉపాధిహామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేత

**రాయికల్, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ)**



వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధిహామీ పథకం కూలీలు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ దేవుని రవి సూచించారు. మంగళవారం రాయికల్ మండలంలోని చెర్లాకొండాపూర్ గ్రామంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా కూలీలు పనిచేస్తున్న పని ప్రదేశానికి ఆశ కార్యకర్త తో వెళ్లి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో వేకువ జామునే కూలీలు పనులకు వెళ్లాలని సూచించారు.ఎండ వేడిమి పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలు మధ్య మధ్యలో నీడలో విశ్రాంతి తీసుకుంటూ శరీరాన్ని చల్లగా ఉంచుకుంటూ పనులు చేయాలన్నారు.తల తిప్పడం,వాంతులు, విరోచనాలు,అలసట వంటి లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్ సలహాలు తీసుకొని చికిత్స పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్,ఫీల్డ్ అసిస్టెంట్ ఇందూరి రాకేష్ , ఏఎన్ఎం లత, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్పర్సన్ అంబేద్కర్‌కు

# ఘన నివాళులు..సుహాసిని

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు.**

**హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని- మనోజ్ రావు.**

**కెయూ ప్రొఫెసర్స్ నారగోని, ఆనంద్ కిషోర్ కోలా, ఏసీపీ మాధవి,ఆర్ టిఓ వేణు.**

**సీఐ కర్ణాకర్, ఎంఈఓశ్రీనివాస్, కౌన్సిలర్స్, అంబేద్కర్ కమిటీ చైర్మన్ సురేందర్.**





హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14, ప్రజా ప్రతిభ:

మంగళవారం రోజు హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని- మనోజ్ రావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సూక్తులు సమానత్వం, విద్య, న్యాయం పై దృష్టి సారిస్తూ, ఆత్మ నిర్భరతను, అన్యాయానికి వ్యతిరేకంగా సామాజిక ఉద్యమాన్ని ప్రోత్సహి స్తాయి. విద్యావంతులు కండి, సంఘటితం కండి, ఉద్యమించండి మహిళల పురోగతితో సామాజిక ప్రగతిని కొలవడం వంటివి ఆయన ముఖ్య సందేశాలు. ఆయన మాటలు గౌరవం, రాజ్యాంగ హక్కులు, విమర్శ నాత్మక ఆలోచనల కోసంశక్తి వంతమైన పిలుపులుగా నిలిచి పోయాయి. ఈ కార్యక్రమంలో కెయూ ప్రొఫెసర్స్ నారగోని, ఆనంద్ కిషోర్ కోలా, ఏసీపీ మాధవి,ఆర్ టిఓ వేణు, సీఐ కర్ణాకర్, ఎంఈఓ శ్రీనివాస్, కౌన్సిలర్స్, అంబేద్కర్ కమిటీ చైర్మన్ సురేందర్, కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాజీపల్లి క్వారీ వివాదం

**- 'ఎస్‌వీజీ గ్రూప్ దౌర్జన్యం, న్యాయం కోసం ఎదురుచూపులు**






లిగన్నేరువరం, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):

మండలంలోని హనుమాజీపల్లి గ్రామంలో గ్రానైట్ క్వారీ వివాదం ముదురుతోంది. తమకు చెందిన క్వారీని ఎస్‌వీజీ గ్రూప్ అక్రమంగా ఆక్రమించి, వెలికి తీసిన బండరాళ్లను ఎలాంటి అనుమతులు లేకుండా దొంగచాటుగా తరలించేందుకు ప్రయత్నిస్తోందని గ్రానైట్ క్వారీ మేనేజర్ రజత్ అగర్వాల్, ఓనర్ మనోజ్ అగర్వాల్ మీడియా ముందు వాపోయారు. బెదిరింపుల పర్వం "క్వారీ మాది. మేము ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించి, అన్ని అనుమతులతో తవ్వకాలు జరుపుతున్నాం. అయితే ఎస్‌వీజీ గ్రూప్‌కు చెందిన వ్యక్తులు దౌర్జన్యంగా క్వారీలోకి ప్రవేశించి మమ్మల్ని అడ్డుకుంటున్నారు. 'క్వారీని వదిలి వెళ్లిపోండి, లేకపోతే చంపేస్తాం. ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టి జైలుకు పంపిస్తాం' అంటూ బహిరంగంగా బెదిరిస్తున్నారు" అని రజత్ అగర్వాల్ కన్నీటి పర్యంతమయ్యారు. నెంబరింగ్ ప్రక్రియకు అడ్డంకి బండరాళ్లను చట్టబద్ధంగా తరలించేందుకు మైనింగ్ శాఖ నిబంధనల ప్రకారం 'నెంబరింగ్' ప్రక్రియ చేపడుతుండగా, ఎస్‌వీజీ గ్రూప్ వ్యక్తులు అడ్డుకుంటున్నారని మనోజ్ అగర్వాల్ ఆరోపించారు. "మేము తీసిన బండరాళ్లకు వారే నెంబర్లు వేసుకొని, తమవిగా చూపించి అమ్ముకునేందుకు కుట్ర పన్నుతున్నారు. మా సిబ్బందిపై దాడులకు దిగుతున్నారు. పనులు చేసుకోనివ్వడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల చుట్టూ ప్రదక్షిణలు ఈ వ్యవహారంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, జిల్లా మైనింగ్ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చామని, చివరికి న్యాయం కోసం కోర్టును కూడా ఆశ్రయించామని బాధితులు తెలిపారు. "ఎక్కడికి వెళ్లినా మాకు న్యాయం జరగడం లేదు. ఫిర్యాదు చేసిన ప్రతిసారీ 'విచారణ చేస్తాం' అని చెబుతున్నారు తప్ప, క్షేత్రస్థాయిలో మాకు రక్షణ లేదు. క్వారీ వద్దకు వెళ్లాలంటే భయంగా ఉంది" అని రజిత ఆవేదన చెందారు. రక్షణ కల్పించాలని వేడుకోలు "మాకు ప్రాణభయం ఉంది. కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టాం. ప్రభుత్వానికి పన్నులు కడుతున్నాం. అయినా దౌర్జన్యానికి బలవుతున్నాం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎస్పీ, మైనింగ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించాలి. క్వారీని మాకు అప్పగించి, మా బండరాళ్లను మేము తరలించుకునేలా పోలీస్ రక్షణ కల్పించాలి" అని మీడియా ముఖంగా వారు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ప్రస్తుతం హనుమాజీపల్లి క్వారీ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ వివాదంపై అధికార యంత్రాంగం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# "అరైవ్ - అలైవ్" రోడ్డు భద్రత అవగాహన సదస్సు

రాయికల్, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ)



రాయికల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా లో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సును తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు "అరైవ్ అలైవ్"రోడ్డు భద్రతా వారోత్సవాల సదస్సును నిర్వహించారు. పెరుగుతున్న రహదారి ప్రమాదాలను అరికట్టడానికి వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మరియు అతి వేగాన్ని నియంత్రించుకోవాలని తెలిపారు.రోడ్డు భద్రత మనందరి బాధ్యత' అనే నినాదంతో ప్రజలల్లో మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు రహదారి నిబంధనలు పాటిద్దాం – సురక్షితంగా గమ్యాన్ని చేరుకుందాం అని ఎస్.ఐ సుధీర్ రావ పేర్కొన్నారుఅనంతరం ప్రతిజ్ఞ చెపించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కట్కం రవీంధర్, మున్సిపల్ కమీషనర్ కీర్తి నాగరాజు, ఆర్ ఐ దేవదాస్ పద్మయ్య,అంబేద్కర్ సంఘం నాయకులు గుఝం రత్నాకర్, మారంపల్లి సాయికుమార్, పుర్రె శ్రీనివాస్,లింగంపల్లి రాజేష్,బాపురపు నర్సయ్య, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మనాటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు అల్లె పురుషోత్తం,కలమడుగు రమేష్, అజ్జు,కౌన్సిలర్ కల్లెడ ధర్మపురి,భూక్య రాకేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ పి ఆర్ టి యు యస్

# ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

రాయికల్, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ)



అంబేద్కర్ జీవితం ఆదర్శంమని,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీవితం దేశంలోని ప్రతి ఒక్కరికి ఆదర్శం అని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు. రాయికల్ లో పిఆర్టియు టిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఎంఈవో ముఖ్య అతిధి గా హాజరై మాట్లాడారు.అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్ గౌడ్, లక్కడి రాజరెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్,ఉపాధ్యకులు బాపురావు, మండల అసోసియేట్ అధ్యక్షులు కడుకుంట్ల అభయ్ రాజ్,సిలివేరి రమేష్, ఉశకోల రాము, ఉపాధ్యాయులు మాచర్ల మహేష్, వేల్పుల గంగారాజం,రాచర్ల చంద్రశేఖర్,ధ్యావనపెల్లి సురేందర్, సామల్ల గంగాధర్, ఉడుత రమేష్,చల్ల సత్యనారాయణ లు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

# 135వ జయంతి: వేములవాడ

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొన్నారు..**



వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో ఈరోజు రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను వేములవాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ బాబాసాహెబ్ చూపిన మార్గంలో పయనించడం సామాజిక, సమానత్వం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కౌన్సిలర్లు, అంబేద్కర్ సంఘం నాయకులు, పట్టణ ప్రజలు మరియు వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై భీమ్ నినాదాలతో నివాళులర్పించారు.

## బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి

# వేడుకలు, ఘన నివాళులు: పిడి శెట్టి రాజు

**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.... ఘనంగా నిర్వహించిన నాయకులు, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు..**



వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):

వేములవాడ... సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ నియోజకవర్గం కోదాడ మండలం లో ప్రపంచ మేధావి నవభారత, రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు కోహెడ మండల కేంద్రంలో నిర్వహించగా ఇట్టి వేడుకల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు కి ఇవే నా నివాళులు అని అన్నారు. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా సంఘ సంస్కర్తగా మహిళల హక్కుల కోసం ఎంతో కృషి చేశారు. అంటరానితనం నిర్మూలన కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం ,సమానత్వం రాజ్యాంగ రచనలు ఆయన పాత్ర కీలకము అని కొనియాడారు. విద్య, కార్మిక హక్కుల కోసం చట్టాలు చేసిన మహాత్ముని కి భారతదేశం ఎప్పటికీ మరువబోదని తెలిపారు. ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కి సహకరించిన కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ, తెలంగాణ రాష్ట్రం అభ్యున్నతికి బాటలు వేసి భాగ్యనగరంలో 125 అడుగుల అంబేద్కర్ భారీ విగ్రహం ఏర్పాటు చేసి దళితుల అభివృద్ధికి దళిత బంధువు, బీసీ బందు వంటి అనేక పథకాలు రూపొందించిన కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని పిడిశెట్టి రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ బందెల బాలకిషన్ ,ఏఎంసి చైర్మన్ బోయిని నిర్మల, జయరాజు, సర్పంచ్ బందెల సుజాత, ఎంపీడీవో కృష్ణయ్య, ఎస్సై అభిలాష్, తహసిల్దార్ నవీన్ కుమార్, మాజీ జెడ్పిటిసి సభ్యులు పొన్నాల లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య, సిపిఐ పార్టీ అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెరుగు నరేందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఖమ్మం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ణ కంటి మంజుల రెడ్డి, మాజీ వార్డు సభ్యులు వేల్పుల వెంకట్ స్వామి, సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి, జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్, తెలంగాణ జాక్ కన్వీనర్ మంద మల్లేశం, బండ వెంకట స్వామి యాదవ్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు వేల్పుల జాన్, అడ్వకేట్ జేరిపోతుల కిరణ్ కుమార్, సామాజిక కార్యకర్త డాక్టర్ వేల్పుల జయశంకర్, గూడా స్వామి, బందెల రాజమౌళి, తలారి నరసయ్య, వివిధ గ్రామాల సర్పంచులు ,మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, అంబేద్కర్ వాదులు పెద్ద సంఖ్యలో మహిళల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):



రాజన్న సిరిసిల్ల జిల్లా, కేంద్రంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద ఉన్న బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్, ఎస్పీ మహేష్ బి.గితే తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలోని వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన సాధన కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు.లి ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే పేరు పొందిన గొప్ప న్యాయవాది, మానవతావాది అని లండన్ లో ప్రముఖ విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు మాస్టర్ ఆఫ్ ఆల్ సైన్సెస్ ప్రధానం చేసిందన్నారు. అన్ని అంశాల్లో పట్టున్న గొప్ప సామాజిక సంఘసంస్కర్త అని అన్నారు. దేశానికి ప్రపంచంలోని అతిపెద్ద లిఖిత రాజ్యాంగం రాసి భవిష్యత్తులో దేశం ఎదుర్కొని అనేక సవాళ్లను పరిష్కార మార్గాలు చూపారని కొనియాడారు. భారత దేశం సూపర్ పవర్ గా ఎదగాలంటే తల్లిదండ్రులు పిల్లల్ని చదువు వైపు ప్రోత్సహించాలని నేటి యువత అంబేద్కర్ ఆశలతో ముందుకు సాగుతూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, అంబేద్కర్ సంఘ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతుకు ఒక ఆత్మ ధైర్యం నింపిన వ్యక్తి కేసీఆర్

## రాయికల్ కు వస్తే సొంత ఇంటికి వచ్చినట్టు ఉంటుంది - మాజీ మంత్రి జీవన్ రెడ్డి.

రాయికల్, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ)



రాయికల్ మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిజీవన్ రెడ్డి మాట్లాడుతూ...మొన్న జరిగిన సాధారణ ఎన్నికల్లో నేను విజయం సాధించినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది జరిగిన పరిణామాలు నన్ను నన్ను కొద్దిగా మానసిక శోభకు గురిచేసిన గత 20 మాసాల నుండి అంతర్గతంగా మన హక్కుల సాధన కొరకు పోరాటం చేశాను మున్సిపాలిటీ కూడా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే తరుణం ఉండేనాకు రాయికల్ కు వస్తే సొంత ఇంటికి వచ్చినట్టు ఉంటుంది మున్సిపల్ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవానికి మంత్రి గారు వచ్చినప్పుడు నూతన జిల్లా అధ్యక్షుడు కూడా వచ్చాడు కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నాం. ఆరోజు అందరం కూడా పార్టీ కొరకు కష్టపడ్డ వారికి గుర్తింపు ఇవ్వాలని అన్నాం రాయికల్ పట్టణానికి సంబంధించి 12 వార్డులకు నాలుగు వార్డ్ లు ఇచ్చారు వాళ్లు కుట్రపూరితంగా 8 టికెట్లు తీసుకుంటే గెలిచింది ఒక్కటి ఇది సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం ఇట్టి తీర్పు అనేది రాయికల్ ప్రజానీకాము తీర్పుకు నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చిన్న భిన్నం అయ్యింది రాయికల్ లో కాంగ్రెస్ పార్టీ దిగజారడానికి కారణం ఎవరు అని అడుగుతున్నాను నాలుగు దశాబ్దాలుగా పార్టీలో ఉన్న నన్ను పొమ్మనలేక పొగబెట్టారు ప్రజా జీవితం జీవితకాలం కొనసాగేదే ఉన్న పార్టీ విడిచి అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి పోయే వాడు ఒకడుంటాడు కానీ మనం ప్రజాక్షేమం కొరకు ఒక ముందడుగు వేస్తున్నాం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమా నేతగా కేసీఆర్ కృషి చేశారు పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేశారు గతంలో రైతు శిస్తు ఉండేది కానీ కేసీఆర్ వ్యవసాయం అభివృద్ధి చెందాలని ఎకరానికి పంటకు 5000 చొప్పున సంవత్సరానికి ?10,000 ఇచ్చారూ ప్రభుత్వం వచ్చి నుండి ఒక రైతుబంధు ఇచ్చి మూడు ఎగ్గొట్టిండు రైతుకు ఒక ఆత్మ ధైర్యం నింపిన వ్యక్తి కేసీఆర్ పంటల బీమా పథకం అమలు చేస్తానని చెప్పి ఇంతవరకు పంట బీమా పథకం ఊసు లేదు మూడు సంవత్సరాలలో వంట నష్టపోయిన వారికి పంట నష్టం ఇచ్చిన దాఖలాలు లేవుకేసీఆర్ కంటే మెరుగు అయిన పాలన కావలనీ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు కానీ ఇప్పుడు వీళ్ళకంటే కేసీఆర్ నయం అని జనాలు అంటున్నారుఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తా అన్నారు ఎం అయింది తులం బంగారం అన్నారుకేసీఆర్ ఉండగా కేసీఆర్ కిట్టు ఇచ్చిందు ఇప్పుడు కేసీఆర్ కిట్టు ఎం అయింది అని అన్నారురైతుబంధు 15,000 ఇస్తామని అసలుకే మోక్షం లేదు 3 పంటల రైతుబంధు ఇవ్వలేదు అని అన్నారుకేసీఆర్ ప్రతి గ్రామంలో వైకుంఠ దామలు కటారు పల్లె ప్రకృతి వానలు ప్రతి ఊర్లో చెట్లు పెట్టారు కేసీఆర్ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్ కేసీఆర్ ఇచ్చాడు. ఆ ట్రాక్టర్ ద్వారా ప్రతి రోజు ఇంటి ఇంటికి చెత్త సేకరిస్తుందిప్రభుత్వం ఏర్పడిన అప్పటి నుండి గ్రామ అభివృద్ధికి మీరు ఒక రూపాయి ఇచ్చారసర్పంచుల హక్కులను కొల్లగొడుతున్నారు వారి డిజిటల్ కీ వారికి ముందు ఇప్పించండి అసలు సర్పంచులకు ఎం చేస్తున్నారు అని అన్నారుకాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి ఉడుము లెక్క సొచ్చిండు రావడంతోనే గీత గీసుకున్నాడు ఎవరిని ఎలా తొక్కాలి ఒక్కొక్క మెట్టు ఎట్లా ఎక్కాలి అని లక్ష్యంగా పెట్టుకున్నాడురాహుల్ గాంధీని కూడా కథం చేసిండు రాహుల్ గాంధీ పాదయాత్ర చేసి కర్నాటక తెలంగాణలో అధికారం తీసుకువస్తే ఈ రెండు రాష్ట్రాలు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి కాకుండా చేశాయికర్ణాటక తెలంగాణలో ఆశించిన ఫలితాలు వస్తే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితుండేనా భవిష్యత్తు మీ చేతిలో ఉంది నాకు అండగా నిలబడండి ఆశీర్వదించండి భవిష్యత్ ప్రయాణం కలిసి కొనసాగుదామన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ అందజేత...



గన్నేరువరం, ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ):

గన్నేరువరం మండలంలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సీఈఐఆర్ టెక్నాలజీ సహాయంతో గుర్తించి బాధితురాలికి అందజేసినట్లు ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం...పారువెల్ల గ్రామానికి చెందిన చెక్కిళ్ల లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు ఫోన్‌ను ట్రేస్ చేసి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సంబంధిత పరిశీలనలు పూర్తి చేసి బాధితురాలికి మొబైల్‌ను అందజేశారు. ఈ కేసు ఛేదనలో కృషి చేసిన కానిస్టేబుల్ పురాణం సాయి ప్రేమ్‌ను ఎస్సై నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# జంగపల్లిలో వ్యక్తి గల్లంతు..



గన్నేరువరం, ఏప్రిల్ 14 (ప్రజాప్రతిభ):

గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామానికి చెందిన ఖాత లక్ష్మయ్య (50) గల్లంతయ్యాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ నెల 8వ తేదీన ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయిన ఆయన అప్పటి నుంచి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ విషయమై ఆయన భార్య ఖాత పద్మ ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణరక్షణ చర్యలే తక్షణ కర్తవ్యం. జిల్లా కలెక్టర్. ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 14(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

రోడ్డు ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలే తక్షణ కర్తవ్యంగా భావించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,ఎస్పీడీవి శ్రీనివాసరావు. అన్నారు. కలెక్టరేట్ కార్యాలయం ముందు నేషనల్ హైవే 765-డి జి రోడ్డు మరమ్మత్తులు, ప్రాంతాన్ని కలెక్టర్, ఎస్పీ నేషనల్ హైవే అధికారులు, పోలీస్ యంత్రాంగంతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నేషనల్ హైవే అధికారులకు పలు .సూచనలు చేస్తూ త్వరితగతిన మరమత్తుల పనులు పూర్తి చేసి తుది రూపు తీసుకువచ్చి పునరుద్ధరించాలని, వాహన చోదకులకు, సురక్షిత ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్నారు వేగాన్ని నియంత్రించే రక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాల నివారణ లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ,రమాదేవి, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి , నేషనల్ హైవే డి .ఈ ప్రవీణ్ రెడ్డి ఈఏ ఈ.ఈ కరుణ, తదితరులు పాల్గొన్నారు.ద

# విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి..

## ఆర్టిజన్ సమ్మెకు మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి మద్దతు..



మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 14(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

విద్యుత్ ఆర్టిజెన్స్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మ దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.మెదక్ జిల్లాలో గత 7 రోజులుగా కొనసాగుతున్న ఆర్టిజన్ కార్మికుల సమ్మెలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ తరఫున కార్మికులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, విద్యుత్ కార్మికుల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని కోరారు.ఇప్పటికే వారం రోజులుగా సమ్మె కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. కార్మికులు ఏపీఎస్ఈబీ నిబంధనలను యథాతథంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే కార్మికులతో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున కార్మికులకు అండగా నిలిచి పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. రాష్ట్రానికి విద్యుత్ రంగం కీలకమని పేర్కొంటూ, విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క గారు వెంటనే స్పందించి కార్మికులను చర్చలకు ఆహ్వానించాలని కోరారు.రాష్ట్రంలో ప్రస్తుత పాలనపై విమర్శలు గుప్పించిన ఆమె, విద్యుత్ కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యకర్తమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు,న్యాయవాది జీవన్ రావు,మున్సిపల్ కౌన్సిలర్లు దీపక్ కుమార్, జుబెర్ అహ్మద్, ఉదయ్ కుమార్,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, నాయకులు పూసల సంతోష్ సునీల్,ఇందాద్ మోహన్,మహిళా నాయకురాలు చంద్రకళ, రాధ , విద్యుత్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

## తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

## రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో

రామగుండం ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ)



గోదావరిఖని లో రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గోదావరిఖని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు , రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూఅంబేద్కర్ భారత దేశాన్ని సమానత్వం, న్యాయం మార్గంలో నడిపించిన మహానుభావుడని కొనియాడారు. ఎమ్మెల్యే కోరిక మేరకు అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌ను త్వరలో నిర్మిస్తామని తెలిపారు, ఇది యువతకు పోటీ పరీక్షల కోసం ఉపయోగపడుతుందని చెప్పారు అంబేద్కర్ పార్కును అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వాడలకు మౌలిక వసతులు కల్పించే కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన వారికి ప్రభుత్వం ద్వారా వడ్డీ రహిత సహాయం అందిస్తున్నామని చెప్పారు ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహాలు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని కూడా త్వరలో చేపడతామని వెల్లడించారు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూపల్లె నుండి పట్టణం వరకు ప్రతి పేదవాడు అభివృద్ధి చెందాలని, విద్యావంతుడవ్వాలని ఆయన ఆకాంక్షించారని తెలిపారు మహిళా సాధికారతకు అంబేద్కర్ గారు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో రాజ్యాంగంలో కీలక అంశాలను చేర్చారని తెలిపారు అంబేద్కర్ చూపిన మార్గంలోనే భారత పౌరులు నడవాలని సూచించారు ఈ కార్యక్రమానికి అంబేద్కర్ రచించిన రాజంగం బుక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ , రామగుండం పోలీస్ కమిషనర్,ఆర్జి-1 ఏరియా లలిత్ కుమార్ , నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , 8 ఇంక్లైన్ కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, చక్రపాణి, కార్పొరేటర్లు, నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సామాజిక న్యాయశీ అంబేద్కర్ చూపిన మార్గం

## -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.







మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 14(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా మంగళవారం మెదక్ కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు , అదనపు కలెక్టర్ నగేష్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను స్మరించుకున్నారు.సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, విద్యా,ఉపాధి అవకాశాలు అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆదర్శప్రాయుడని, అంబేద్కర్ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్ని ఉన్నత స్థాయిలో ఎదిగారని అందరికీ ఆదర్శప్రాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిఆర్డిఓ శ్రీనివాసరావు, డీఎఫ్ఓ జోజి,మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక భూపతి రాజ్,ఆర్డీవో రమాదేవి ,టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్,రాజ్ కుమార్, కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకుల పెంటయ్య, ఉత్సవాల కమిటీ చైర్మన్ దుబాషి సంజీవ్, వైస్ ఛైర్మన్ గరుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్, కడారి నాగరాజు,పాతూరి రాజు,సంజీవ, మురళీ,మైసయ్య, శ్యామిల్, బాలరాజు,అశోక్,యాదగిరి,సురేష్,సంగమేశ్వర్,బలరాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

## మండల పరిధిలోగల వివిధ గ్రామాలలో

శివ్వంపేట, ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ ) :



మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో మండల పరిధిలోగల గ్రామపంచాయతీలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. శివ్వంపేట మండల కేంద్రంలో సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, పెద్దగొట్టిముక్కుల గ్రామ సర్పంచ్ యం.నవీన్ కుమార్, కొంతన్ పల్లి గ్రామ సర్పంచ్ విజయ వెంకటరామిరెడ్డి,పిలుట్ల గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్, అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ. అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు ఇసుగారి మల్లేష్, ఆంజనేయులు, గొల్ల స్వామి, బొల్లారం కుమార్, వార్డు సభ్యులు, కొడకంచి గణేష్ గౌడ్, రెడ్డిపల్లి స్వరూప అశోక్, బంజారా కిషన్, బేరి సాయికుమార్, కాళ్ళ హరీష్, బేత్రి మల్లమ్మ, సెగురి లత, మాజీ ఎంపీటీసీ మహేష్ గౌడ్, గొల్ల బిక్షపతి,పిల్లి మధు, తలారి హనుమంతు, బుచ్చి బాలేష్, ఉప్పరి సంతోష్, సారా శంకర్ లాల్, గొల్ల నాగమణి యాదగిరి, గొల్ల కవిత రమేష్, త్రినేష్ గౌడ్, కాముని నాగేష్, జోగిని నవీన్, వజ్జహరి, ఆలీ, చింతకింది పోచమ్మ, అంగన్వాడీ టీచర్లు నవీన, ఆశ వర్కర్లు వడ్ల లక్ష్మీ, అనూష, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా వడ దెబ్బ

# తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై చర్యలు

## చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 14(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )



వేసవి కాలంలో తీవ్ర వవడగాలులు (హీట్ వేవ్ నమోదవుతున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. వడదెబ్బ కారణంగా ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడకుండా ఉండేందుకు జిల్లా పరిపాలన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో తాగునీటి సరఫరా, చలివేంద్రాల ఏర్పాటు, ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు మరియు ఓ ఆర్ ఎస్ నిల్వలు, బహిరంగ ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా కార్మికులు, వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు వంటి సున్నిత వర్గాల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచించారు. పుష్కలంగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి దుస్తులు ధరించాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.అలాగే, జిల్లా వ్యాప్తంగా బస్ స్టాండ్లు, మార్కెట్లు, పనిస్థలాల్లో తాగునీరు నీడ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు.వడగాలుల ప్రభావాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించి సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. వడగాలుల ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యం.ప్రజలను వడదెబ్బ (హీట్ స్ట్రోక్ నుండి రక్షించడముందస్తు చర్యల ద్వారా అనారోగ్యం, మరణాలు తగ్గించడంఅన్ని శాఖలు కలిసి పని చేయడంఆరోగ్య శాఖ ముఖ్య చర్యలుడాక్టర్లు, ఏ ఎన్ ఎమ్ ఎస్ , ఆశా వర్కర్లకు శిక్షణ ఓ ఆర్ ఎస్ మందులు అందుబాటులో ఉంచడంవడదెబ్బ లక్షణాలు గుర్తించడం చికిత్సప్రజలకు అవగాహన కార్యక్రమాలుప్రమాదంలో ఉన్నవారు: ప్రజలకు సౌకర్యాలుచల్లటి తాగునీరు చలివేంద్రాలు ఏర్పాటుషెల్టర్లు, కూలింగ్ సెంటర్లు ఏర్పాటుపార్కులు, పబ్లిక్ ప్రదేశాలు తెరిచి ఉంచడంపేదలకు నీటి పంపిణీ కార్మికుల కోసంపనిస్థలాల్లో నీడ, నీరు, ఓ ఆర్ ఎస్ మధ్యాహ్నం వేడి సమయంలో పని తగ్గించడంఅవగాహన శిబిరాలు రవాణా శాఖ చర్యలుబస్ స్టాండ్లలో నీరు, నీడమధ్యాహ్నం (12--4) బస్సుల పరిమితిడ్రైవర్లు, కండక్టర్లకు రక్షణప్రయాణికులకు ఆరోగ్య సదుపాయాలుపాఠశాలలుబహిరంగ తరగతులు నిలిపివేతతాగునీరు, ఫ్యాన్లు, కూలర్లువేడి సమయంలో పని గంటల మార్పువ్యవసాయం ఇతర శాఖలురైతులకు సహాయంపశువులకు చల్లదనం సదుపాయాలునీటి సరఫరా పర్యవేక్షణ వడదెబ్బ లక్షణాలుఅధిక జ్వరం 104ళీఫ్ పైగాతలనొప్పి, తల తిరగడంవాంతులుచెమట తగ్గడంగుండె వేగంగా కొట్టుకోవడం డీహైడ్రేషన్ లక్షణాలునోరు ఎండిపోవడందాహంమూత్రం తగ్గడంతల తిరగడం చేయవలసినవినీరు ఎక్కువగా తాగాలిచల్లని ప్రదేశాల్లో ఉండాలితెలుపు.పత్తి దుస్తులు ధరించాలిగొడుగు,టోపీ వాడాలిమజ్జిగ, ఓ ఆర్ ఎస్ తీసుకోవాలి చేయకూడనివిఎండలో ఎక్కువసేపు ఉండకూడదునలుపు, మందపాటి దుస్తులు వేసుకోకూడదునీరు తక్కువగా తాగకూడదువడదెబ్బ వచ్చినవారిని ఆలస్యం చేయకూడదు వడదెబ్బ వచ్చినప్పుడు ఏమి చేయాలివెంటనే చల్లని ప్రదేశానికి తీసుకెళ్లాలిచల్లటి నీటితో శరీరం చల్లబరచాలిఓ ఆర్ ఎస్ ఇవ్వాలిపరిస్థితి మెరుగుపడకపోతే ఆసుపత్రికి తరలించాలని మంగళ వారం ఒక ప్రకటన తెలిపారు.

# అతివేగం , నిర్లక్ష్యం తోనే రోడ్డు ప్రమాదాలు

**చిన్న జాగ్రత్తలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలి.**

**బైక్ పై ఉన్నవారు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు విధిగా సీటు బెల్ట్ ధరించాలి.**

**రాందాస్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ కార్యక్రమం, సెల్ఫీ పాయింట్, ఓపెనింగ్.**

**రోడ్ సేఫ్టీ పై అవగాహన పెంచుకోవాలి**

**కలెక్టర్ ప్రతిమా సింగ్ , జిల్లా ఎస్పీ డీ.వి శ్రీనివాసరావు**

మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 14(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

ప్రస్తుత సమాజంలో అతివేగం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎందరో విలువైన తమ ప్రాణాలను కోల్పోతున్నారని.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా రాందాస్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ పై జిల్లా అధికారులు, ఆటో డ్రైవర్స్, విద్యార్థుల సమక్షంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించిన అనంతరం, సెల్ఫీ పాయింట్, ప్రారంభించారు.ఈ సందర్భంగా రోడ్డు భద్రత సేఫ్టీ కమిటీ చైర్ పర్సన్ గా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజల్లో చైతన్యం పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అతివేగం నిర్లక్ష్యం తోనే రోడ్డు ప్రమాదాలు జాగ్రత్తలతో ప్రాణాలు కాపాడుకోవచ్చు రోడ్ సేఫ్టీ పై అవగాహన పెంచుకోవాలనిప్రస్తుత సమాజంలో అతివేగం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎందరో విలువైన తమ ప్రాణాలను కోల్పోతున్నారని.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు మాట్లాడుతూమనం తీసుకునే జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉంటామన్నారు.అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో చైతన్యం పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సర్పంచ్ అధ్యక్షతన గ్రామానికి రోడ్డు కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గ్రామ సభలో రోడ్డు భద్రత నిబంధనలు ప్రజలకు వివరించడం జరిగిందన్నారు.. పంచాయతీరాజ్, ఆర్అండ్ బీ, రవాణా శాఖ అధికారులు.. రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలన్నారు. ప్రాణాల కంటే ఏది విలువైంది కాదని చిన్న చిన్న జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. గ్రామాల్లో అత్యవసర వేళ సంప్రదించాల్సిన అంబులెన్స్, పోలీసుల నెంబర్ పై అవగాహన కల్పించాలని సూచించారు.అందరి భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని.. ప్రతి ఒక్కరూ రోడ్డుపైకి వచ్చినప్పుడు బాధ్యతతో మెలగాలని సూచించారు. అనంతరం ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, మునిసిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి అధికారి డిఆర్డిఓ శ్రీనివాసరావు, నేషనల్ హైవే డి .ఈ ప్రవీణ్ రెడ్డి ఈఏ ఈ.ఈ కరుణ, తదితరులు పాల్గొన్నారు.



### బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

**ఆయన అడుగు జాడలలో నడుస్తూ**

**ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిద్దాం**

**ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.**

**నివాళులర్పించిన కలెక్టర్ ప్రతి మాసింగ్, ఎస్పీ డివి శ్రీనివాసరావు.**

మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 14(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్అన్నా రు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాందాస్ చౌరస్తాలో నిర్వహించగా, కలెక్టర్ ప్రతిమా సింగ్ , ఎస్పీడీ.వి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, షెడ్యూల్ కులముల మార్గదర్శకులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రపంచంలో చిన్న చిన్న దేశాలు సాధించని స్వేచ్ఛ భారతదేశం సాధించిందంటే అది డాక్టర్ అంబేద్కర్ కృషి అన్నారు. అన్నిదేశాలనుండి స్వీకరించిన అంశాలతో రాజ్యాంగం రూపొందించడం జరిగిందని, మేధావుల ఆలోచనల వలననే మనం ఈ రోజు ప్రజాస్వామ్యంతో స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందంగా జీవిస్తున్నామన్నారు. ఉన్నత భావాలతో రచించిన రచనలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొని, జీవితాలను ప్రభావితం చేశాయన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగం స్వేచ్ఛను,సమానత్వాన్ని ప్రసాదించిందని, సమాజంలో ప్రజలందరూ ఆనందంగా జీవించేందుకు రాజ్యాంగం దోహదపడిందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి,ఎస్సీ కార్పొరేషన్ అధికారి డిఆర్డిఓ శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఎఫ్ ఓ జో.జి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, అంబేద్కర్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకుల పెంటయ్య, కమిటీ చైర్మన్ దుబాషి సంజీవ్ , వైస్ చైర్మన్ గరుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, కార్యదర్శి నాగరాజు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

**సర్పంచ్ పెంజర్ల మమత నరసింహ యాదవ్**



శివ్వంపేట, ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ ) :

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామ విద్యార్థి మహేష్ యాదవ్ ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ బైపిసిలో వేయికి మార్కులకు గాను 992 మార్కులు తెచ్చుకొని స్టేట్ 5వ ర్యాంకు సాధించి గుండ్లపల్లి గ్రామానికి మంచి పేరు తెచ్చిన మహేష్ యాదవ్, గ్రామ సర్పంచ్ చేతులు మీదుగా పాలకవర్గ సభ్యులు కలిసి శాలువతో సన్మానం చేసి అభినందించారు. ఇదేవిధంగా ఇంటర్ ఫస్టియర్ నందు స్టేట్ ర్యాంక్ తెచ్చిన పెంజర్ల రకేష్ యాదవ్, బోల దీక్షిత, పెంజర్ల వరుణ్ యాదవ్, తాళ్ల వెంకటేష్ గౌడ్, మంచి మార్కులు తెచ్చినందున వారిని కూడా అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంజర్ల మమత నర్సింహ యాదవ్, ఉప సర్పంచ్ మస్కూరి సత్యనారాయణ, వార్డు సభ్యులు ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్, బోల సదానందం, ఇందూరు మంజుల రాజు, ఎల్కంటి వినోద్ కుమార్, చిట్టబోయిన శంకర్ యాదవ్, బజారి శ్రీనివాస్ రెడ్డి ,కోమటి కిష్టయ్య, మస్కూరి దుర్గయ్య, నాగులపల్లి నర్సింలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోనాపూర్‌లో ఘనంగా అంబేద్కర్ 135వ యంతి వేడుకలు...



కొల్చారం, ఏప్రిల్ 14( ప్రజా ప్రతిభ ):-

మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొల్చారం ఎస్ఐ మహ్మద్ మొహీనుద్దీన్ ముఖ్యఅతిథి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోత్కు నిర్మల మల్లేశం, ఉపసర్పంచ్ మురళి, కొల్చారం మండల యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు, మాజీ సర్పంచ్ కన్నారం రమేష్, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు ఎల్లయ్య, కన్నారం పద్మారావు, బండి అంజయ్య, సదాశివరెడ్డి, కన్నారం సిద్దయ్య, సాకలి భాగయ్య, అంబేద్కర్ యూత్ సభ్యులు బొడ్డు రూబెన్, మెట్టి యాదగిరి, ఎర్ర అనిల్, ఎర్ర సుమన్, ఎర్ర మహేందర్, ఎర్ర పురుషోత్తం, ఎర్ర ప్రవీణ్ , ఎర్ర సుధాకర్, ఎర్ర హర్షవర్ధన్, బండి మల్లేశం మోత్కు శంకర్, చాకలి నిఖిల్, బండి చిన్న మల్లేశం, కోనాపూర్ గ్రామ పెద్దలు చిన్నలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు....



కొల్చారం, ఏప్రిల్ 14( ప్రజా ప్రతిభ):-

మెదక్ జిల్లా కొల్చారం మండలం సీతారాం తండా గ్రామపంచాయతీ ఆవరణలో డాక్టర్ బి అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమ్లి మోహన్ సింగ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ నాయక్, పంచాయతీ సెక్రటరీ రాజేశ్వరి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యాంగ రూపకర్తకు

## ఊరు వాడల జన నీరాజనాలు....

కొల్చారం, ఏప్రిల్ 14( ప్రజా ప్రతిభ):-



ఊరు వాడల చిన్న పెద్ద, కులమాతాల అతీతంగా, పార్టీల అతీతంగా అందరూ సందడిగా చేరి ప్రతి గ్రామంలో పండగను తలపించేలా మొదటి న్యాయశాఖమంత్రి, భారత రాజ్యాంగా నిర్మాణకుడు డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలు ఓ గొప్ప వేడుకగా చేసుకున్నా ప్రజానికం కొల్చారం మండలంలోని చిన్నఘణాపూర్, రంగంపేట, యెనగండ్ల, కోనాపూర్, తుక్కపూర్, పైతర, సదాశివనగర్, సంగాయిపేట, వరిగుంతం, కోల్చారం, అంసానిపల్లి, పోతాన్ శెట్టి పల్లి, కిష్టాపూర్, రాంపూర్, జలాల్ పూర్, కొంగొడ్ గ్రామాలలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి మరియు చిత్రపటాలకు పూలమాలాలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ గారు చేసిన కృషిని కోనియాడుతూ రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పొందు పర్చిన అంశాలను గుర్తుచేసుకున్నారు. ఆ మహానీయుని సేవలు ఆయన ఎదుర్కొన అంటారాని రూపుమాపడానికి చేసిన కృషి మహోన్నతం. నేడు సమాజంలో అందరూ భినత్వంలో ఏకత్వం కలిసి మెలిసి జీవిస్తూన్నారంటే కారణం అంబేద్కర్ గారు భారత రాజ్యాంగంలో 3 వ భాగంలో 14-18 అధికరణంలో సమానత్వపు హక్కు ఇవ్వడంతో ఎటువంటి తారతమ్యం లేకుండా సహోదర భావంతో ఉంటున్నారని గుర్తుచేసుకోవడం జరిగింది. అంబేద్కర్ గారి ఆశయా సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయ్యలని నాయకులు పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయాకులు, వివిధ సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

# జిల్లాలో జాతీయ రహదారిపై వి.ఐ.డి.ఎస్ ను ప్రారంభించిన రాష్ట్ర డిజిపి

**ప్రమాదాలు నివారించాలి ప్రాణాలను రక్షించాలి**

**రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరి పాటించాలి**



నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 14( ప్రజా ప్రతిభ)

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో గల 44వ జాతీయ రహదారి గల చంద్రాయన్ పల్లి గ్రామం వద్ద మంగళవారం వి.ఐ.డి.ఎస్ (వీడియో సంఘటన గుర్తింపు వ్యవస్థ) ను తెలంగాణ రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి, ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు తూచా తప్పకుండా పాటించాలని హెల్మెట్లు తప్పనిసరి ధరించాలని పిల్లలు కూడా హెల్మెట్ ఏర్పాటు చేసి ప్రయాణించాలని జాతీయ రహదారిపై డిఫెన్స్ డ్రైవింగ్ తప్పకుండా పాటించాలని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు సూచనలు పాటిస్తూ ప్రయాణం చేయాలని వాహనానికి వాహనానికి డిస్టెన్స్ ఉంచాలని వాహనం వేగంగా వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మనపై ఆధారపడ్డ వారికి కన్నీరు మిగిల్చ రాదని సీటు బెల్టు తప్పనిసరి ధరించాలని అన్నారు ఈ నిబంధనలు మన వద్ద ఉంచుకోకుండా ఇతరులకు కూడా అవగాహన కల్పించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు.అనంతరం గ్రామ ప్రజలతో అరేవ్ అలైవ్ కార్యక్రమానికి సంబంధించినటువంటి ప్రతిజ్ఞ చేయించారు.వి.ఐ.డి.ఎస్ (వీడియో సంఘటన గుర్తింపు వ్యవస్థకు) సంబంధించినటువంటి ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థను ప్రారంభించి ఇది మానవ ప్రమేయం లేకుండా ట్రాఫిక్‌ను నిరంతరం పర్యవేక్షించడానికి, ఎ ఐ విశ్లేషణలతో కూడిన హై-డెఫినిషన్ నిఘా కెమెరాలను ఉపయోగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, అదనపు డీసీపీ (అడ్మిన్) జి.బస్వారెడ్డి , నిజామాబాదు ఇన్చార్జి ఏసిపి రాజా వెంకటరెడ్డి , ఆర్మూర్ ఏసిపి వెంకటరెడ్డి , డిచ్పల్లి సిఐ కె వినోద్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ , ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ వినోద్ , డిచ్పల్లి ఎస్సై ఆరీఫ్ , ఇందల్ వాయి ఎస్. ఐ జి.సందీప్ , ఈ -డార్ మేనేజర్ వర్ష , ప్రాజెక్ట్ మేనేజర్ వంశీధర్ , టోల్ ప్లాజా మేనేజర్ వీరబాలు , గ్రామ సర్పంచ్ రఘు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మండల సభలకు పకడ్బందీ ఏర్పాట్లు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ)

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 16న మండల కేంద్రాలు, మున్సిపల్ పట్టణాలలో నిర్వహించనున్న సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు మంగళవారం పలు సూచనలు చేశారు. ముందస్తుగానే సభా వేదికలను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లతో, ఇతర మండల స్థాయి అధికారులతో సమావేశమై తగు సూచనలు చేయాలన్నారు. సభలు నిర్వహించే ప్రదేశాలలో తగిన నీడ, తాగునీరు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం 8.00 గంటల నుండి 10.30 గంటల లోపు సభలు ముగిసేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సభలలో అవగాహన కల్పించడంతో పాటు, ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్దిదారుల వివరాలు చదివి వినిపించాలని, లబ్ధిదారులతో వారి అనుభవాలను తెలియజేసేలా చూడాలన్నారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వంటి వాటికి సంబంధించి గ్రామ సభలలో వచ్చిన అర్జీలను మండల సభలకు ముందు తప్పనిసరిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సభలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, అందరూ భాగస్వాములు అయ్యేలా చొరవ చూపాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపొందించేందుకు ఉద్దేశించిన అరైవ్-అలైవ్ కార్యక్రమం గురించి సభల్లో తెలియజేయాలని అన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సభల విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీపీఓ శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# సమానత్వానికి ప్రతీక అంబేద్కర్

**ధన్ పాల్ లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్...**



నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 14( ప్రజా ప్రతిభ)

సమానత్వానికి ప్రతీక, అణగారిన వర్గాల కోసం ఎనలేని పోరాటం చేసిన వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ధన్ పాల్ లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పులాంగ్ చౌరస్తాలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని, ఆయన గొప్ప ఆలోచనాపరుడు అని కొనియాడారు. సమాజంలో అన్యాయం ఎదురైతే పోరాడాలని, ఐక్యతతో ముందుకు సాగాలని సందేశం ఇచ్చారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహానుభావుడు అని చెప్పారు. ఆయన చూపిన మార్గంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. భవిష్యత్తు తరాలకు అంబేద్కర్ జీవిత చరిత్ర తెలవాలని ఉద్దేశంతో దేశంలో పంచ తీర్థాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు మఠం పవన్, బంటు ప్రీతి ప్రవీణ్, ట్రస్టు ప్రతినిధులు ధన్ పాల్ ఉదయ్, డాక్టర్ ధన్ పాల్ వినయ్, నాయకులు కృష్ణ మారావార్, పవన్ ముందడ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కృపతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి..

**మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి..**

**అంబాజీపేటలో ఘనంగా ఎల్లమ్మ అమ్మవారి 2వ వార్షికోత్సవం.**





మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 14(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

రేణుక ఎల్లమ్మ అమ్మవారి కృపతో మెదక్ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ ఎం. పద్మ దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. మెదక్ జిల్లా శంకరంపేట్ ఆర్ మండలంలోని అంబాజీపేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి 2వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో మంగళవారం మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులతో ఈ పరాభవనామ సంవత్సరంలో మంచి వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని, రైతులు ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పద్మ దేవేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలుకూరి లక్ష్మారెడ్డి, డా. సత్యనారాయణ, అంబాజీపేట గ్రామ నాయకులు కొమురవెల్లి నార గౌడ్, సుంకరి చంద్ర గౌడ్, కొమురవెల్లి మల్లేష్ గౌడ్, సుంకరి ఏళ్ళ గౌడ్, సుంకరి స్వామి గౌడ్, సాన మోహన్, రాజ్ కుమార్, తాళ్ల ఈశ్వర్, సుంకరి నాగరాజు, సుంకరి ప్రభు గౌడ్, కొమురవెల్లి బన్నీ, విఠల్, నర్సింలు, మండల ముఖ్య నాయకులు, గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అగ్నిమాపక శాఖ వారోత్సవాలు ప్రారంభం

## అమరులైన అగ్నివీరులకు నివాళులు





నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ)

జాతీయ అగ్నిమాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వారోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ వారోత్సవాలను జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి పరమేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబై నగరంలోని విక్టోరియా డాక్ యార్డ్ లో నౌక అగ్ని ప్రమాదంలో 66 మంది అగ్గిమాపక సిబ్బంది ప్రాణాలు అర్పించారు. ఈ ప్రమాదంలో సిబ్బందితోపాటు 345 మంది స్థానిక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీన అమరులకు నివాళు లు అర్పించడం జరుగుతుందని డీఎఫ్ఓ పరమేశ్వర్ తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఘనంగా నివాళులర్పించిన అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా వారం రోజుల పాటు పలు సముదాయాల వద్ద ప్రజలకు అగ్ని ప్రమాదల నివారణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు.ఈ నెల 20 వ తేదీ ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు కరపత్రాల పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కరపత్రాలను, గోడప్రతులను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య విడుదల చేస్తారని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి తెలిపారు.వారోత్సవాల్లో భాగంగా అగ్నిమాపక పరికరాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ నిజామాబాద్ స్టేషన్ ఆఫీసర్ శంకర్, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగం స్ఫూర్తితోనే అందరికీ అభివృద్ధి ఫలాలు

**అంబేడ్కర్ జయంతి వేడుకల్లో కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ)



భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం స్ఫూర్తితోనే భారతదేశంలో అన్ని వర్గాల వారికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. రాజ్యాంగంలో ఆలిండియా సర్వీసెస్ గురించి పొందుపర్చిన ఆర్టికల్ 311 ద్వారానే తాను ఐ.ఏ.ఎస్ కాగలిగానని గుర్తు చేశారు. అన్ని వర్గాల వారికి రాజ్యాంగబద్దంగా హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పులాంగ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, మేయర్ ఉమారాణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల నాయకులు రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని, ప్రమాదాల నియంత్రణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని వర్గాల వారు అభ్యున్నతి సాధించాలని అంబేద్కర్ కన్న కలలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉద్బోధించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే జిల్లా యంత్రాంగం ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతూ, ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యార్థులు బాబా సాహెబ్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకుని చదువుల్లో రాణించాలని, తద్వారా ఉన్నత స్థానాలను అధిరోహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యార్జన దిశగా ఇతోధికంగా తోడ్పాటును అందిస్తోందని అన్నారు. వసతి గృహాలు, గురుకులాల్లో ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ప్రతి ఏటా సుమారు రూ. లక్షా ఎనిమిది వేల చొప్పున నిధులను ఖర్చు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలని మార్గ నిర్దేశం చేశారు. నిజామాబాద్ నగరంలో అంబేద్కర్, పూలే వంటి మహనీయుల విగ్రహాల ఏర్పాటు విషయంలో అందరితో చర్చించి జిల్లా యంత్రాంగం సముచిత నిర్ణయం తీసుకుంటుందని వెల్లడిస్తూ, అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. నగర మేయర్ కే.ఉమారాణి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు,బాధ్యతలను, పదవులను చేపట్టగలుతున్నారని అన్నారు. భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా వ్యవహరించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ అన్ని వర్గాల వారికి హక్కులను కల్పిస్తున్నాయని, అంబేద్కర్ అందరి వాడు అని కొనియాడారు. ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం అంకిత భావంతో కృషి చేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ లు మాట్లాడుతూ, భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ కావాలనుకునే విద్యార్థులకు కూడా అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే స్ఫూర్తి అని అన్నారు. సమాన విద్య , సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ రాజ్యాంగంలో పొందుపర్చినవే అని గుర్తు చేశారు. మన దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచ వ్యాప్తంగా ఎటువైపు చూసినా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ముద్ర స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వ్యాస రచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా నగదు పారితోషికంతో పాటు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు బహూకరించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీటీసీ దుర్గా ప్రమీల, జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారి రాజ గంగారాం, ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా
# నివాళులు అర్పించిన జనగామ నరేష్ సర్పంచ్..

**బడుగు బలహీన వర్గాల.. ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ..**

**- డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా**

**అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఘనంగా పూలమాలలు వేశారు..**





**కామారెడ్డి జిల్లా బ్యూరో, ఉప్పల్ 14 ( ప్రజా ప్రతిభ ):**

అంబేద్కర్ అందరివాడుప్రపంచ మేధావి. భారత రాజ్యాంగ నిర్మాత జాతిపిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదినమును పురస్కరించుకొని మంగళవారము అంచనూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ నరేష్ సర్పంచ్ మాట్లాడుతూ దేశానికి దిక్సూచి అనే అన్నారు . మన దేశంలోనే కాకుండా ప్రపంచమంతా కూడా గుర్తించిన మేధావి కేవలము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. మన జాతిపిత అంబేద్కర్ ఏ కులానికో, ఈ వర్గానికో, ఏ మతానికో చెందిన వ్యక్తి కాదని ఈయన అందరివాడు అని తెలిపారు. మరియు కందుకూరి ప్రభాకర్ ఉపసర్పంచ్ మాట్లాడుతూ కొన్ని శక్తులు ఈయన పేరును చెరిపివేయాలని చూస్తున్నారు కానీ ఈయన పేరును ఎవరు కూడా చెరిపి వేయలేరని ఈయన చరిత్రలో నిలిచిపోయే వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు వార్డు మెంబర్లు పెద్దగోని గంగవ్వ. గుడ్డి భాగాన్ని నరసవ్వ, పడకంటి రవికుమార్, తెడ్డు స్వప్న, పద్మ, మెట్టు ప్రశాంత్ గౌడ్, నీరడి శేఖర్, నవీన్ , అంబేద్కర్ అంచానూర్ యువజన సంఘం సభ్యులు తదిర్లు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో
# అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

### మేజర్ గ్రామపంచాయతీ సర్పంచి
## కాకులమర్రి శ్రీలత,లక్ష్మణ్ బాబు





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ )**

భారత రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. వావిలాల స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, స్థానిక ఎస్సై మహేష్ తదితరులు హాజరై బాబాసాహెబ్‌కు ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి, రాజ్యాంగ పుస్తకాల పంపిణీ చేపట్టి ప్రజల్లో చైతన్యం పెంచే ప్రయత్నం చేశారు. అన్ని కుల సంఘాలు ఒకే వేదికపై చేరి ఐక్యతను చాటడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సర్పంచ్ కాకులమర్రి శ్రీలత మాట్లాడుతూ, తాను గ్రామ సర్పంచ్ స్థాయికి ఎదగడానికి అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులే కారణమని పేర్కొన్నారు. మహిళలకు విద్య, ఆస్తి, ఓటు హక్కులతో పాటు రాజకీయాల్లో సమాన అవకాశాలు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.

హిందూ కోడ్ బిల్లుతో మహిళా సాధికారతకు బలమైన పునాదులు వేసిన ఆయన ఆశయాలకు అనుగుణంగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ, అంబేద్కర్‌ను ప్రపంచం గర్వించే మేధావిగా అభివర్ణించారు. దేశంలోని ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం అందించిన గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు. అన్ని కుల సంఘాలు కలసి ఈ వేడుకను నిర్వహించడం చారిత్రాత్మకమని, వివక్ష లేని సమాజ నిర్మాణమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని అన్నారు.స్థానిక ఎస్సై మహేష్ మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే దేశంలో శాంతిభద్రతలు, న్యాయం సామాన్య ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని సూచించారు.కార్యక్రమంలో వావిలాల స్వామి,ఆధ్వర్యంలో సర్పంచ్ శ్రీలత, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు, ఎస్సై మహేష్ మరియు వివిధ కుల సంఘాల నాయకులను శాలువాలతో సత్కరించి, భారత రాజ్యాంగ పుస్తకాలను బహుకరించారు.ఈ కార్యక్రమం కేవలం జయంతి వేడుకగా మాత్రమే కాకుండా గ్రామ స్థాయిలో రాజ్యాంగ స్ఫూర్తిని విస్తరించే సామాజిక చైతన్య వేదికగా నిలిచింది. ముఖ్యంగా అన్ని కుల సంఘాల భాగస్వామ్యం సామాజిక ఐక్యతకు సంకేతంగా ఉండగా, రాజ్యాంగ పుస్తకాల పంపిణీ ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంచే ప్రయత్నంగా భావించవచ్చు. అని స్వామి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, మహిళలు, పోలీస్ సిబ్బంది, అంబేద్కర్ వాదులు, స్థానిక అధికారులు, వార్డు సభ్యులు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ములుగు బస్టాండ్‌లో రహదారి భద్రతా ప్రతిజ్ఞ కార్యక్రమం

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ , ఏప్రిల్ 14:( ప్రజా ప్రతిభ )**

భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం మరియు "అరైవ్ అలైవ్" వారోత్సవాల భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సమక్షంలో ప్రజలతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతా





నియమాలను కచ్చితంగా పాటించడం, ఇతరులకు అవగాహన కల్పించడం, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవించడం, ప్రమాదాలను నివారించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరి గా పాటించి, రహదారి భద్రతకు సహకరించాలని సూచించారు. ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రహదారి భద్రతా ప్రతిజ్ఞ: "నేను భారతదేశ పౌరుడిగా మోటారు వాహన చట్టంలో పొందుపరిచిన రోడ్డు నియమాలను పాటిస్తాను. ఇతరులకు తెలియజేస్తాను. తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తాను. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నా బాధ్యతలను శ్రద్ధతో నిర్వర్తిస్తాను. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించకుండా, ఇతరులను కూడా ప్రేరేపించకుండా సురక్షిత ప్రయాణానికి సహకరిస్తాను అని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను."ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్‌పర్సన్ అయేషా బేగం, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయిలో రెండవ
## ర్యాంకు సాధించిన మనస్విని

**- గ్రామానికి గర్వకారణం**

**- గ్రామంలోని విద్యార్థులందరికీ ఆదర్శం -- సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):**

ములుగు జిల్లా ఇంచర్ల గ్రామానికి చెందిన ప్రతిభావంతురాలు బాలిని మనస్విని రాష్ట్ర స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరచి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. బాలిని రమ్య, యుగంధర్ దంపతుల కుమార్తె అయిన మనస్విని హన్మకొండ సమీపంలోని మడికొండలో ఉన్న తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తిచేసింది.ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సోషల్ వెల్ఫేర్ సొసైటీ పరిధిలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంకును సాధించడమే కాకుండా, తన కళాశాలలో ప్రథమ స్థానాన్ని కూడా దక్కించుకుని ప్రతిభను చాటుకుంది.ఈ సమాచారం తెలిసిన వెంటనే ఇంచర్ల గ్రామ సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ విద్యార్థిని మనస్విని మరియు ఆమె తల్లిదండ్రులను ఆహ్వానించి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మనస్విని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, ఆమె సాధన గ్రామంలోని విద్యార్థులందరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.అలాగే గ్రామంలోని విద్యార్థులు చదువులోనూ, క్రీడారంగంలోనూ తమకు ఇష్టమైన రంగాలను ఎంచుకుని కృషి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు గ్రామ పంచాయతీ తరఫున అవసరమైన ప్రోత్సాహం, సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడి అశోక్ ముదిరాజ్, వార్డు సభ్యులు నక్క రోజారాణి రమేష్, నాయకులు మాదాసు శ్రీను, జక్కుల రవి, పెండల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ప్రతిభ

**- బాలిని మనస్వినికి (పోపా)ఘన సత్కారం**



**ములుగు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14:( ప్రజా ప్రతిభ )**

ములుగు మండలం ఇంచెర్ల గ్రామానికి చెందిన బాలిని యుగంధర్--రమ్య దంపతుల కుమార్తె బాలిని మనస్విని ఇంటర్మీడియట్ పరీక్షల్లో 990 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు.ఈ సందర్భంగా పద్మశాలీ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పోపా) ఆధ్వర్యంలో మనస్వినిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఏళ్ళ మధుసూదన్ మాట్లాడుతూ, ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ కళాశాలలో చదువుకున్న మనస్విని ప్రైవేట్ కళాశాల విద్యార్థులతో సమానంగా పోటీ చేసి 990 మార్కులు సాధించడం విశేషమన్నారు.పద్మశాలి సమాజానికి చెందిన విద్యార్థులు విద్యలో మరింత ముందుకు సాగి ఇలాంటి అత్యుత్తమ ప్రతిభను కనబరచాలని ఆయన ఆకాంక్షించారు. మనస్విని సాధించిన ఈ విజయం గ్రామానికి మాత్రమే కాకుండా సమాజానికే గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. బాలిని మనస్విని సాధించిన ఈ ఘన విజయం గ్రామీణ విద్యార్థుల్లో నమ్మకం పెంచడమే కాకుండా, కృషి ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని మరోసారి నిరూపించింది.ఇలాంటి విజయాలు మరింత మంది విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని, మనస్విని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు రమేష్, ట్రెజరర్ ఆడేపు రాజు, నక్క అశోక్, తల్లిదండ్రులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ వాడండి ప్రాణాలు కాపాడుకోండి

**ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో సిఐ రమేష్.**

**వెంకటాపురంనూగూరు ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ...**

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని,ఇంకా అనేక రోడ్డు ప్రయాణ భద్రత అంశాలపై వెంకటాపురం సిఐ ముత్యం రమేష్ సుదీర్ఘంగా అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో ఇంధన శకట వాహనదారులు, వాహన చోధకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లో మంగళవారం గిరిజన సంత సందర్భంగా, అంబేద్కర్ సెంటర్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ రమేష్ తో పాటు, ఎస్సై కే తిరుపతిరావు, శిక్షణ ఎస్ఐలు,కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు.వెంకటాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ తాటి సరస్వతి, వి ఆర్ కె పురం సర్పంచ్ రమ్య తదితరులు పాల్గొన్నారు.
అనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి,ఆయన సేవలను కొనియాడారు.



## వెంకటాపురంలో ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ....

ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల్లో బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు గ్రామ, గ్రామాన వాడవాడల ఘనంగా నిర్వహించారు. అన్ని రాజకీయ పార్టీలు, దళిత సంఘాలు, గిరిజన సంఘాలు, గ్రామపంచాయతీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. వెంకటాపురంమండల కేంద్రంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో వెంకటాపురం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కే. తిరుపతిరావు, కాంగ్రెస్, బి.ఆర్.ఎస్. బిజెపి, సిపిఎం, సిపిఐ మరియు దళిత సంఘాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘణంగా నివాళులర్పించారు.

## అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగాభారీ ర్యాలీ నిర్వహణ

**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ములుగులో ఘన నివాళులు -- భారీ ర్యాలీ నిర్వహణ**



ములుగు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14:( ప్రజా ప్రతిభ)

భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బస్టాండ్ కూడలి నుంచి కలెక్టరేట్ సమావేశ మందిరం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రజలు, యువత, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ గారి ఆశయాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ గారి సమానత్వం, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పలువురు నాయకులు పేర్కొన్నారు. ర్యాలీ ద్వారా ఆయన సందేశాలను ప్రజల్లో విస్తృతంగా చాటడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్‌పర్సన్ అయేషా బేగం, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ం

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు..

**నివాళులర్పించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,..**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజా ప్రతిభ):-

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి దిశానిర్దేశం చేసే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా సాధికారతకు ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని పేర్కొన్నారు.అంబేద్కర్ సమసమాజ స్థాపన కోసం పరితపించిన విశ్వమానవుడని ఎస్పీ అభివర్ణించారు. నేటి యువత, ముఖ్యంగా విద్యార్థులు అంబేద్కర్ క్రమశిక్షణను, పట్టుదలను అలవరచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే నేడు ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, ప్రాథమిక హక్కులు లభిస్తున్నాయని, ఆ హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్ధంగా నడుచుకుంటూ, చట్టం ముందు అందరూ సమానమే అనే సూత్రాన్ని తప్పకుండా పాటించాలని ఎస్పీ సూచించారు. రాజ్యాంగ స్ఫూర్తితో శాంతిభద్రతల పరిరక్షణలో నిబద్ధతతో పనిచేస్తూ, సామాన్య ప్రజలకు చేరువైనప్పుడే బాబాసాహెబ్‌కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ వీరేష్, ఆర్.ఐ లు నాగరాజు, శ్రీశైలం, ఎస్సైలు, ఆర్.ఎస్సైలు పోలీస్ కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**అంబేద్కర్ చూపిన దారిలోనే దేశ భవిష్యత్ నిర్మాణం.**

**ఆశయాల అమలే నిజమైన ఘన నివాళి.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





మలుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14( ప్రజా ప్రతిభ )

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాల కృషికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన చూపిన దారిలోనే ప్రజాస్వామ్య భవిష్యత్తు నిర్మాణమైనదని, మహోన్నత వ్యక్తుల ఆశయాలను అమలు చేయడమే, నిజమైన ఘన నివాళి అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద ఉన్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బస్ స్టాండ్ కూడలి అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ సమావేశ మందిరం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై సభాస్థలి సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల ఘటించి, జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, రాజ్యాంగ నిర్మాణానికి చేసిన కృషి మరువలేనివని, అంబేద్కర్ ఘన కీర్తి ప్రపంచ నలుమూలల వ్యాప్తి చెందడంతో పాటు ప్రపంచానికే మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, సామాజిక న్యాయం కోసం చేసిన అసాధారణ కృషి చిరస్మరణీయమైనవని, సమానత్వం, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం అనే రాజ్యాంగ విలువలను ప్రతి పౌరుడూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు.చదువు, సమీకరించు, పోరాడు అనే నినాదాలతో యువత ముందుకు రావాలని, జ్ఞానం లేని పోరాటం దిశ లేని ప్రయాణం వంటిదని అంబేద్కర్ విశ్వసించేవారని వారి బాటలోనే యువత జ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. అంబేద్కర్ ఆలోచనలు, ఆయన చూపిన మార్గం యువతకు శాశ్వత ఆదర్శంగా నిలుస్తున్నాయని, విద్య మాత్రమే సామాజిక మార్పు సాధ్యం చేస్తుందని, అన్ని వర్గాల ప్రజ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివి కొనియాడారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్ మాట్లాడుతూ 135వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయమని మహానుభావుడు చూపించిన మార్గంలోనే కుల, మత వర్ణ వర్గ ప్రాంత భేదాలు లేకుండా అందరూ కలిసి సమాజ అభివృద్ధిలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్పర్సన్ అయేషా బేగం, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలు

## అగ్ని ప్రమాదాల నివారణపై కలెక్టర్ దివాకర టి.ఎస్. అవగాహన పిలుపు

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14( ప్రజా ప్రతిభ)





ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 1944 ఏప్రిల్ 14న ముంబాయి డాక్‌యార్డులో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 66 మంది అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20 వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అగ్ని ప్రమాదాల నివారణలో ప్రజల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, ముఖ్యంగా హోటళ్లలో అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. అగ్నిమాపక పరికరాలు ఎల్లప్పుడూ పనిచేసే స్థితిలో ఉండేలా చూసుకోవాలని, ప్రతి అంతస్తులో ఎమర్జెన్సీ ఎగ్జిట్ మార్గాలను స్పష్టంగా సూచించే ఎస్కేప్ ప్లాన్ ఉండాలని అన్నారు.ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థల ద్వారా మంటలు వ్యాప్తి చెందకుండా డ్యాంపర్స్ ఏర్పాటు చేసి, వాటిని ఆటోమేటిక్ డిటెక్షన్ సిస్టమ్‌తో అనుసంధానం చేయాలని సూచించారు. విద్యుత్ వైరింగ్, స్విచ్‌లు, ఇతర పరికరాలను తరచూ తనిఖీ చేసి లోపాలను వెంటనే సరిచేయాలని చెప్పారు.హోటల్ సిబ్బందికి అగ్నిమాపక పరికరాల వినియోగంపై శిక్షణ ఇవ్వడం, తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహించడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా వంట గదుల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఎల్పీజీ సిలిండర్లు మరియు ఇతర ఇంధన పదార్థాల భద్రతపై దృష్టి పెట్టాలని తెలిపారు.హోటళ్లలో బస చేసే ప్రజలు కూడా ముందస్తుగా ఎమర్జెన్సీ ఎగ్జిట్ మార్గాలను గుర్తించుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్‌పర్సన్ అయేషా బేగం, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె. కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# “అంబేద్కర్ అందరివాడు”

**- ఇంచర్ల గ్రామంలో ఘనంగా 135వ జయంతి వేడుకలు**

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 14:( ప్రజా ప్రతిభ)

భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ములుగు జిల్లా ఇంచర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ , ఉపసర్పంచ్ మామిడి అశోక్ ముదిరాజ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ మాట్లాడుతూ, అంబేద్కర్ కేవలం ఒక వర్గానికే పరిమితమైన నాయకుడు కాదని, ప్రపంచం కొనియాడే గొప్ప దార్శనికుడు, ఆర్థికవేత్త, తత్వవేత్తగా నిలిచారని తెలిపారు. ఆయన భారతదేశానికి సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అనే విలువలను రాజ్యాంగం ద్వారా అందించారని పేర్కొన్నారు.భారతదేశం వంటి విభిన్న సంస్కృతులు, మతాలు, కులాలు కలిగిన దేశంలో “భిన్నత్వంలో ఏకత్వం” అనే మహత్తర ఆలోచనను రాజ్యాంగ రూపంలో ఇచ్చిన మహానుభావుడు అంబేద్కర్ గారని సర్పంచ్ అన్నారు. అయితే ప్రస్తుతం కొందరు స్వార్థపూరిత రాజకీయ శక్తులు కుల, మత విభేదాలను రెచ్చగొట్టి సమాజాన్ని విభజించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రాజ్యాంగాన్ని అవమానపరచే అసత్య ప్రచారాలను నమ్మకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అంబేద్కర్ ఆలోచనలు, వారి నిజమైన చరిత్రను తరువాతి తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.ఇంచర్ల గ్రామంలో నిర్వహించిన ఈ జయంతి వేడుకలు అంబేద్కర్ ఆలోచనలను స్మరించుకునే వేదికగా నిలిచి, సామాజిక సమానత్వం, ఐక్యత, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలనే సందేశాన్ని బలంగా వినిపించాయని గ్రామ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జంపాల అరుణ్ కుమార్, వార్డు సభ్యులు కొట్టెపాక శ్రీనివాస్, నాయకులు వేముల సమ్మిరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టెవాడ తిరుపతి, మాదాసు శ్రీను, బ్రాహ్మణి స్కూల్ కరస్పాండెంట్ కర్ర రాజేందర్ రెడ్డి , పెద్ది అశోక్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
బుధవారం
15 ఏప్రిల్ 2026

# వికారాబాద్‌లో ఘనంగా రెండవ రోజు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం

## రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేసిన తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ,జిల్లా కల్లెక్టర్ దీపక్ తివారీ ..



**వికారాబాద్ జిల్లా ప్రతి నీది (ప్రజా ప్రతిభ ):-**

జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా , ప్రజలు, ఇతర అధికారులు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లిలిలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" (ఎర్రివే అలీవ్ ) కార్యక్రమం రెండో రోజుకు చేరుకుంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, వికారాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు వికారాబాద్ పట్టణంలోని యెన్నెపల్లి చౌరస్తాలో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహం సాక్షిగా, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తామని అధికారులతో కలిసి ప్రజలందరూ రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ , జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. డా,బిఆర్ అంబేద్కర్ నివాళులు అర్పించి ఇట్టి కార్యక్రమం ప్రారంబించడం జరిగింది.గౌరవ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, రహదారి ప్రమాదాలకు 'మద్యం సేవించి వాహనం నడపడం' ప్రధాన కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూనే, మానసిక దృఢత్వంతో బాధ్యతగా వాహనాలు నడపాలని సూచించారు. "మారుమూల ప్రాంతాల వరకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచాలి. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను. అందరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాద రహిత



జిల్లా సాధ్యమవుతుంది" అని స్పీకర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడు క్రమశిక్షణతో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు. రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నామని, గ్రామ స్థాయిలో కూడా రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై సామాజిక చైతన్యం తీసుకురావడంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, డ్రైవర్ల సంఘాలు స్వచ్ఛంద సంస్థలు చురుగ్గా పాల్గొనాలని కోరారు. జిల్లాలోని గత ప్రమాద గణాంకాలను పరిశీలించి, అత్యధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించామని, అక్కడ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. పౌరుల ప్రాణాల రక్షణే ధ్యేయంగా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని, ప్రమాద రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం అని ఎస్పీ స్పష్టం చేశారు.

# ప్రతి పౌరుడు మహనీయుల అడుగుజాడల నడవాలి...

**135వ అంబేద్కర్ జయంతి వేడుకలు..**

**గ్రామ సర్పంచ్ శివ లీల లక్ష్మణ్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజా ప్రతిభ ):-**

మండల పరిధిలోని యావాపూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయం తి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు గ్రామ సర్పంచ్ శివ లీల లక్ష్మణ్ మాట్లాడుతూ. అన్నగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచానికి స్ఫూర్తిదాయకం బాబా సాయం పోరాటం విద్యతోసమాజంలో సమానత్వం తీసుకువచ్చారని అన్నారు. ప్రపంచానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ మతానికి చెందినవారు కారు అన్ని మతాలకు ఆయన దేవుడేనని ఆయన ఇచ్చిన ఆశయాలతో ప్రజలు ముందుకు వెళ్లాలని యావపూర్ గ్రామ సర్పంచ్ తెలిపారు ఈ కార్యక్రమంలో. యమ్ అశోక్, బి పాండు,బి.ముని కుమార్, ఎం కుమార్, కె. రాజు, కె అనిల్, యమ్. సంజీవ్, వి. సత్యనారాయణ, బి. యాదయ్య, బి. మహేందర్, కె. పురుషోత్తం, బి. త్యాగరాజ్, ఎం రజిని కాంత్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిటిగిద్దలో 135 అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకున్న

**యువ చైతన్య యువజన సంఘం..**



**వికారాబాద్ జిల్లా ప్రతి నీది (ప్రజా ప్రతిభ):-**

మండల పరిధిలోని చిట్టికిద్ద గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని యువచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సభను ఉద్దేశించి గ్రామ సర్పంచ్ శ్రీధర్ రావు మాట్లాడుతూ. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి యువకుడు పాటుపడాలని ఆయన ఆశయాలను నిలబెట్టుకునే విధంగా ఉద్యోగాలు సాధించుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకుంటే ఈరోజు మనం ఇలా ఉండే వాళ్ళం కాదని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సుధాకర్ యువజన సంఘం అధ్యక్షులు అదేవిధంగా సంఘాల కమిటీ నాయకులు గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులు ప్రజలు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముబారక్‌పూర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- సర్పంచ్ జామ జయయ్య ఆధ్వర్యంలో నివాళులు**

**- అన్ని వర్గాలకు హక్కులు తీసుకువచ్చిన మహానేత -- నాయకుల ప్రశంసలు**



**వికారాబాద్ జిల్లా, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోని ముబారక్‌పూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జామ జయయ్య, ఉప సర్పంచ్ వడ్ల పార్వతమ్మ--రాములు ఆధ్వర్యం వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జామ జయయ్య మాట్లాడుతూ, అంబేద్కర్ రచనలు మానవతా విలువలను పెంపొందించేలా ఉంటాయని, ఆయన ఆశయాలను ప్రజలు ఆచరణలో పెట్టాలని సూచించారు. అంబేద్కర్ ఒక్క అణగారిన వర్గాల నాయకుడు మాత్రమే కాకుండా, అన్ని వర్గాలకు సమాన హక్కులు తీసుకువచ్చిన మహానేత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకుడు అంతమొల దయాకర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణు కుమార్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్కతలలో అంబేద్కర్ జయంతి జయభేరి

**- యువతకు మార్గదర్శి బాబాసాహెబ్ ఆశయాలు - సర్పంచ్ గంజాయి రేణుక రాములు**

**- రోడ్ సేఫ్టీపై ప్రతిజ్ఞ... హెల్మెట్ వినియోగంపై అవగాహన**

**వికారాబాద్ జిల్లా, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):**

నవాబుపేట్ మండలంలోని ఆర్కతల గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామస్థుల పాల్గొనికతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ గంజాయి రేణుక రాములు మాట్లాడుతూ... అంబేద్కర్ రచనలు భారతదేశ అభివృద్ధికి పునాది వంటివని, ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు.అంబేద్కర్ ఒక్క కులానికే పరిమితమైన నాయకుడు కాదని, అన్ని వర్గాలకు సమాన హక్కులు సాధించిన మహానేత అని కొనియాడారు. యువత ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా రోడ్డు రవాణా భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనవసరంగా వాహనాలతో తిరగకుండా, బయటకు వెళ్లే వారు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, రోడ్లపై జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు.అదేవిధంగా అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయులు అణగారిన వర్గాల కోసం చేసిన పోరాటాలను గుర్తుచేశారు.



ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పోలీస్ రామ్ రెడ్డి, ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమా, శివలీల భాగయ్య, వార్డు సభ్యులు శ్రీశైలం, వెంకటయ్య, కావలి అంజయ్య, మానేయ్య, గంజాయి లక్ష్మి, పుల్మద్ది కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్, గంజాయి జనార్ధన్, నర్సింలు, ఎల్లయ్య, రాజు, డింపు తదితర నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# నారెగుడలో అంబేద్కర్ జయంతి అంగరంగ వైభవం

**మానవతకు మార్గదర్శి బాబాసాహెబ్... ప్రతి పౌరుడు ఆయన అడుగుజాడల్లో నడవాలి**

**మహనీయులకు నివాళులు... యువతలో జోష్**

**వికారాబాద్ జిల్లా, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):**

నవాబుపేట్ మండలంలోని నారెగుడ గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో మునిగిపోయింది.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే వంటి మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. గ్రామ ప్రజలు ప్రతిరోజూ వీరికి నివాళులు అర్పించడం ప్రత్యేకతగా నిలుస్తోందని నాయకులు తెలిపారు.గ్రామ సర్పంచ్ దీపిక దశరథ్ మాట్లాడుతూ... యుద్ధాలతో సాధించలేనిదాన్ని జ్ఞానంతో సాధించిన మహానుభావుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి విద్యను సాధించి భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిన మహా మేధావి అని కొనియాడారు.అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, ఆయన చూపిన మార్గంలో నడిస్తే సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు. ఏ వర్గానికైనా పరిమితం కాని నాయకుడిగా అంబేద్కర్ దేశ ప్రజలందరికీ స్ఫూర్తి అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడంలో ముందుండటం అభినందనీయమని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత శివరాజ్‌తో పాటు గ్రామ నాయకులు, యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# లింగంపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం**

**వైద్య శిబిరంతో సేవా కార్యక్రమాలు... గ్రామంలో ఉత్సాహ వాతావరణం**

**వికారాబాద్ జిల్లా, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):**

నవాబుపేట్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. గ్రామ సర్పంచ్ వడ్ల శోభ పరమేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సన్మానించి ప్రోత్సహించారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న ఉత్తీర్ణులైన విద్యార్థులకు సన్మానం నిర్వహించడం గ్రామంలో ఆనవాయితీగా కొనసాగుతుందని సర్పంచ్ తెలిపారు.సర్పంచ్ వడ్ల శోభ పరమేశ్వర్ మాట్లాడుతూ... భారతదేశం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఎదగడానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే పునాది అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను యువత శిరసా వహించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా మెగా హాస్పిటల్ ఆధ్వర్యంలో, శంకర్పల్లి వారి సహకారంతో గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ప్రణీత్ గుప్తా (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ ఉదయ్ కిరణ్, దీవి చైతన్య రెడ్డి మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ఆర్థోపెడిక్, గైనకాలజీ తదితర విభాగాల్లో వైద్య సేవలు అందించారు. ఈ శిబిరానికి సుమారు 250--270 మంది రోగులు హాజరై చికిత్స పొందారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గౌతమి శంకర్ గౌడ్, మల్లమ్మ మామయ్య, తలారి పాండురంగం, గోవింద్ రెడ్డి, కంతి పాండు, కండ్లపల్లి పాండు, కంతి పావని భీమయ్యతో పాటు గ్రామ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# అణగారిన వర్గాల సంక్షేమానికి అంబేద్కర్ కృషి

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు**

**సర్పంచ్ ఇటికాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**

**అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానన్న సురేష్ రావు**



పెన్ పహాడ్, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):
సమాజంలోని అట్టడుగు స్థాయి వారి సాధికారత కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి నేటికీ స్ఫూర్తిదాయకమని ఆ మహనీయుడి ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం మనందరిపై ఉందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ రావు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని మాచారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ఇటికాల శ్రీనివాస్, పాలకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారని అన్నారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు అంశం ను సురేష్ రావు దృష్టికి తీసుకురాగా విగ్రహ నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని ఆయన ప్రకటించారు. అనంతరం సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అంబేద్కర్ జయంతి రోజున అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మదాపురం గ్రామ సర్పంచ్ కొండేటి మౌనిక పవన్, మాచారం గ్రామ ఉప సర్పంచ్ సరితా సందీప్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లక సైదులు, గడ్డం జగన్మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు పేరం మస్తాన్, పేరం శుభకీర్తి మధు, చిత్రం సురేందర్, బొల్లక సౌదయ్య, వి బి కే జయమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది ఆంతోనీ తదితరులు పాల్గొన్నారు

# సంకల్ప్ హై స్కూల్లో ఘనంగా పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ డే

నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ




నల్గొండ నగరంలోని వివేకానంద నగర్ సంకల్ప్ హై స్కూల్ ఫేర్వెల్ డే  కార్యక్రమం మంగళవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పూర్ణ వ్యాస్ మాట్లాడుతూ, నల్గొండ పట్టణంలో గత పది సంవత్సరాలుగా ఐఐటి ఫౌండేషన్ తో సంకల్ప  స్కూల్ అంచలంచలుగా ఎంతో మంది విద్యార్థులను తీర్చి దిద్దుతుందని అన్నారు. అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ తో పాఠశాల ఎంతో పేరు తెచ్చుకుందని తెలిపారు. ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు ఫేర్వెల్ డే కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. విద్యార్థులు కుటుంబ సభ్యులుగా కలిసి 10 సంవత్సరాలు పాఠశాలలో భాగం కావడం జరిగిందని అన్నారు. పై చదువులకు వెళుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారితో ఉన్న అనుబంధం ఎప్పటికీ మరువలేనిదని భావోద్వేగాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ మనోజ్,దయాకర్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జై భీమ్.. జై భీమ్...

## మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

పెన్ పహాడ్, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాలు, విగ్రహాల వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట  కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో సర్పంచ్ వగ్గు రవి, విగ్రహ ప్రతిష్ట కమిటీ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. దూపహాడ్ గ్రామంలో ఎస్సై కస్తాల గోపికృష్ణ, సర్పంచ్ నన్నెపంగ కమలమ్మ, లింగాల గ్రామంలో సర్పంచ్ గార్లపాటి స్వర్ణ, సింగారెడ్డి పాలెం గ్రామంలో సర్పంచ్ ఒగ్గు కిరణ్ కుమార్, చీదెళ్ల గ్రామంలో సర్పంచ్ వరికల్లు పద్మ శ్రీనివాస్, ఉపసర్పంచ్ దేవరం ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రం అమృతా రెడ్డి,  ధర్మపురం గ్రామంలో సర్పంచ్ దొంగరి దివ్య, వార్డు సభ్యులు అర్రూరి ఎలమంచి,   అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డి బి ఎస్ జిల్లా కార్యదర్శి దాసరి శ్రీనివాస్, మండల ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు ఒగ్గు సోమన్న, సిపిఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, టిఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి గూడపూరి ఉపేందర్, బిట్టు నాగేశ్వరరావు, యడవెల్లి మధుబాబు, కమిటీ సభ్యులు కత్తి రవీందర్, గద్దల వెంకటేశ్వర్లు, నందిపాటి పెరమయ్య, ఒగ్గు ప్రవీణ్, చిన్న పంగి నాగరాజు, జేఎల్ఎం  ఒగ్గు గోపి, ఆశా కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు నకిరేకంటి కవిత, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండేటిగోపి, వార్డు సభ్యులు ఒగ్గు వీరయ్య, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు చెరుకుపల్లి జానయ్య, షేక్ అఖిల్, ధారావత్ రమేష్ నాయక్, గ్రామ ప్రజలు, యువకులు, ఆయా పార్టీల నాయకులు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..


పెన్‌పహాడ్ గ్రామంలో....
చీదెళ్ళ గ్రామంలో...
పెన్‌పహాడ్‌లో నివాళులర్పిస్తున్న పాత్రికేయులు

### తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ

# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించిన ఆశాలు

పెన్ పహాడ్, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):
మండలంలోని ఆశా కార్యకర్తలు ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఏ ఐ టి యు సి యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్షురాలు నకిరేకంటి కవిత మాట్లాడుతూ ఆశ కార్యకర్తలకు నెలకు రూ.18 వేల వేతనాన్ని మంజూరు చేస్తూ కాంట్రాక్ట్ వర్కర్లుగా గుర్తించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం వెంటనే అమలు చేయాలని, ప్రతి ఆశా కార్యకర్తకు రూ.10 లక్షల హెల్త్, రూ.10 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, మెడికల్ డిపార్ట్మెంట్ లో నూతనంగా విడుదల చేసిన నోటిఫికేషన్లలో ఏఎన్ఎం, జిఎన్ఎమ్ పోస్టులకు వెయిటేజ్ ఇవ్వాలని, పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని, ప్రతినెల గౌరవ వేతనాన్ని నిర్ణీత సమయంలో చెల్లించాలని, మృతి చెందిన ఆశా కార్యకర్తల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు సబిత, వెంకటరమణ, సుమలత, రమాదేవి, రమణ, రేణుక, ఇందిర, అలివేణి, శారద, లలిత, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు...




# అపెక్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ప్రజాసేవె లక్ష్యంగా ముందుకు సాగుతాం**

**ఎ.సి.టీ వ్యవస్థాపక అధ్యక్షులు అడ్వకేట్ మాధవ్**

పటాన్‌చెరు,ఏప్రిల్  14(ప్రజా ప్రతిభ):
సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపాలిటీ , అరతి నగర్ కాలనీలో అపెక్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ  జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ట్రస్ట్ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.వేసవి కాలంలో పాదచారులు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఇంద్రేశం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పట్లోళ్ల హరీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవనే లక్ష్యంగా తీసుకుని పనిచేస్తున్న ట్రస్ట్ సభ్యులకు అభినందనలు తెలిపారు. సమాజ సేవకు అంకితభావంతో ముందుకు వస్తున్న అడ్వకేట్ మాధవ్ కు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు అడ్వకేట్ మాధవ్ మాట్లాడుతూ, మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితోనే ఈ సంస్థను స్థాపించామని తెలిపారు. సేవా కార్యక్రమాలే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతూ భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవలు చేపడతామని చెప్పారు. వేసవి కాలం ముగిసే వరకు చలివేంద్రం కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానిక ప్రజలు మరియు అరతి నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



## సర్వంపల్లిలో ఘనంగా

# అంబేద్కర్ జయంతి వేడుకలు

**సమానత్వ సమాజ నిర్మాణమే లక్ష్యం - నాయకుల పిలుపు**

**విద్యతోనే అభివృద్ధి... మహిళలకు రిజర్వేషన్లపై డిమాండ్**




వికారాబాద్ జిల్లా, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):
వికారాబాద్ మండల పరిధిలోని సర్వంపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చూపిన మార్గంలో నడవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అంబేద్కర్ జీవిత సందేశం అన్ని వర్గాల సమాన అభివృద్ధికి దారి చూపుతుందని, ప్రతి ఒక్కరూ చదువులో ముందుండి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని కూడా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆయుబ్ ఖాన్, గ్రామ సెక్రటరీ వినోద్ కుమార్, గోపాల్ రెడ్డి, చిన్న సత్తయ్య, నరసింహారెడ్డి, సుధాకర్, శ్రీనివాస్, యాదయ్య, అనంతయ్య, చిన్న అనంతయ్య, నర్సింలు, ఆనందం, శ్రీనివాస్, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కార్మికుల

# సమస్యలపై అంబేద్కర్‌కు వినతి పత్రం

నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 14  ప్రజా ప్రతిభ
టీబీజేఏసీ స్టేట్ వైస్ చైర్మన్ చింత ఎల్లయ్య ఆధ్వర్యంలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్  యొక్క 135వ జయంతిని పురస్కరించుకొని, నల్గొండ పట్టణంలోని భాస్కర్ టాక్స్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి   నివాళులు అర్పించారు.ఆర్టిజన్ కార్మికుల యొక్క ఏడవ రోజు నిరవధిక సమ్మె లో భాగంగా విద్యుత్ సంస్థలో ఒకేరోజు ఉండాలని బ్రిటిష్ కాలం నాటి రూల్స్ ను వీడి ఏపీ ఎస్ సి బి రూల్స్ ను అమలు చేయాలని  యాజమాన్యం మరియు ప్రభుత్వం ఎవరు కూడా పట్టించుకోని సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్  స్తూపం వద్ద ఆర్టిజన్ కార్మికుల యొక్క వినతి పత్రం అందజేశారు.



## ఇందిరమ్మ ఇంటితో

# ప్రతి పేదవాడి కల సాకారం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు**



పెన్ పహాడ్, ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ):
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదవాడి సొంతింటి కల సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు అన్నారు. మండలంలోని గూడెపుకుంట తండా గ్రామానికి చెందిన లబ్ధిదారు జర్పుల శ్రీను నూతనంగా నిర్మాణం చేసిన ఇందిరమ్మ ఇంటిని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా  ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలోనే ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిరెడ్డి వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గుగులోతు లచ్చిరాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంచాయతీ కార్యదర్శి బచ్చులకూర సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా

# అంబేద్కర్ జయంతి వేడుకలు

మాడుగుల పల్లి: ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ)



మాడుగులపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు మండలంలోని ప్రభుత్వ కార్యాల యాలు, గ్రామ పంచాయతీ భవనాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయిఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను, ఆయన రాసిన రాజ్యాంగం కల్పించిన హక్కులను నాయకులు కొనియాడారుఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కృష్ణయ్య, పశువైద్యశాల డాక్టర్ వినయ్ కుమార్, ఇన్చార్జ్ ఎంపీడీవో సంగీత, బీజేపీ మండల అధ్యక్షుడు ఇటుకల జాన్ రెడ్డి ,మండల పరిధిలోని సర్పంచులు అరూరి నరేష్,  పాటు మండల పంచాయతీ కార్యదర్శులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు

# పాములపాడులో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు




**మాడుగుల పల్లి ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ)**

నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పాములపాడు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జరిగిన సభలో సంఘం నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, ప్రపంచ మేధావిగా అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగం ద్వారా ఆయన కల్పించిన హక్కులను కాపాడుకోవాలని, బాబాసాహెబ్ ఆశయ సాధనలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుఈ వేడుకల్లో అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు ఏర్పుల సైదులు, ఉపాధ్యక్షుడు ఇంద్రపల్లి జయరాజు, ప్రధాన కార్యదర్శిచింతచెర్ల వెంకన్న (చంటి),కోశాధికారి కుర్రి సైదులు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చలివేద్రంతో బాటసారుల దాహార్తి తీరుతుంది




**మాడ్గులపల్లి ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ)**

గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంతో గ్రామ ప్రజలతో పాటు బాటసారుల భారతి తీరుతుందని తోపుచర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ నన్నేబోయిన పార్వతమ్మ అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ ఉప సర్పంచ్ వల్లపు నరేష్ తో పాటు గ్రామ పుర ప్రముఖులు యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం

## ప్రభుత్వ కార్యాలయాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**పెన్ పహాడ్, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):**

అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని తహసిల్దార్ జీ. రాజశేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలైన తహసిల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయాలలో మంగళవారం రాజ్యాంగ రూపకర్త బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి, ఎంపీడీవో అవిరెండ్ల జానయ్య, డాక్టర్ ధారావత్ రాజేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, యువతి, యువకులు ఆయన కల్పించిన రాజ్యాంగాన్ని అనుసరిస్తూ రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంజిత్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాధ, జిపిఓ లు చంద్రకళ, వీరస్వామి, కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# బడుగు, బలహీన వర్గాల ఆశజ్యోతి డాక్టర్ భీంరావు అంబేద్కర్

## - పట్టణ సీఐ వెంకటేశం



**సంగారెడ్డి, ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ):**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని సదాశివపేటలో భీమ్ ఆర్మీ ఇందిరానగర్ లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ సీఐ వెంకటేశం మరియు మున్సిపల్ వైస్ చైర్పర్సన్ రేణుక చిరు పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్, రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడని అన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 18 వ వార్డు కౌన్సిలర్ బిట్ల నిఖిత ప్రేమ్ కుమార్, సాయికుమార్, భరత్, ఎం. రమేష్, ఏ. రమేష్, మోహన్, కె. రాజు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా చర్యలను, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఖండించిన ఆదర్శ్ రెడ్డి

**పటాన్చెరు, ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ ):**

ఐలాపూర్లో మాణిక్ యాదవ్ నివాసంలో మీడియాతో ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ యువ నాయకుడు మాణిక్ యాదవ్‌కు చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రభుత్వ భూమి పేరుతో అక్రమంగా కూల్చివేయడం అన్యాయమని అన్నారు. ఆ స్థలం 1954 నుండి వారి పూర్వీకుల సొంతమని, భూ భారతి పోర్టల్ సహా అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఈ విధంగా కూల్చివేతలకు పాల్పడటం సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధమని విమర్శించారు. ఇప్పటికే కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని ఈ చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు.అలాగే, మాణిక్ యాదవ్ కారును ధ్వంసం చేయడం, సిద్దు అనే వ్యక్తి జీవనాధారం అయిన ఆర్.ఒ ప్లాంట్‌ను కూల్చివేయడం తీవ్రంగా ఖండనీయమని పేర్కొన్నారు. అదే సర్వే నంబర్‌లో ఉన్న కొన్ని నిర్మాణాలను వదిలిపెట్టడం ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని చూపుతోందని అన్నారు.అదేవిధంగా, అక్కడ నివసిస్తున్న కిరాయిదారులకు తమ సామగ్రిని బయటకు తీసుకునే అవకాశం కూడా ఇవ్వకుండా హఠాత్తుగా కూల్చివేతలు చేపట్టడం అత్యంత అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.హైడ్రా పేరుతో సీఎం రేవంత్ రెడ్డి కేవలం ఇళ్లను మాత్రమే లక్ష్యంగా చేసుకుని కూల్చివేతలు చేపడుతున్నారని, రియల్ ఎస్టేట్ రంగం ఇప్పటికే మందగమనం లో ఉన్న సమయంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. నిజమైన ప్రభుత్వ భూములను గుర్తించి చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో



రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, జిన్నారం మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, పరమేష్ యాదవ్, నర్సింహా, అప్పల భాస్కర్, మాజీ సర్పంచ్ రాజు, అమీన్పూర్ మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, బిజిలిపురం రాజు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద రాజు, శివ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనల స్ఫూర్తితోనే బి.ఎం.ఎస్

**పటాన్చెరు, ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ ):**

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆధునిక భారతీయ కార్మిక చట్టాల రూపశిల్పి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా భారతీయ మజ్దూర్ సంఘ్ (దీమీ) పక్షాన ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నామని రాష్ట్ర సంఘటన కార్యదర్శి, జే రామ్మోహన్ తెలిపారు. మంగళవారం నాడు జిల్లా కార్యాలయంలో జరిగిన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు బి. ఎం. ఎస్ వ్యవస్థాపకులు పూజ్య శ్రీ దత్తోపంత్ ఠేంగ్డి కి అత్యంత సన్నిహిత అనుబంధం ఉండేదిని 1952లో అంబేద్కర్ రాజ్యసభకు పోటీ చేసినప్పుడు ఎన్నికల ఏజెంట్గా వ్యవహరించారు. వారిద్దరి మధ్య గురు-శిష్యుల వంటి పవిత్రమైన బంధం ఉండేది గుర్తు చేశారు.వైస్రాయ్ కౌన్సిల్లో లేబర్ మెంబర్ ఉన్న సమయంలో కార్మికుల పని గంటల తగ్గింపు, బీమా వంటి అనేక చారిత్రాత్మక సంస్కరణలను అంబేద్కర్ తీసుకురాగా, ఆ ఆశయాలను దత్తోపంత్ బి.ఎం.ఎస్ ద్వారా క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లారనీ పాశ్చాత్య కమ్యూనిజానికి బదులుగా, భారతీయ సంస్కృతికి మరియు జాతీయవాదానికి అనుగుణంగా కార్మిక ఉద్యమం ఉండాలనే అంబేద్కర్ ఆలోచనల స్ఫూర్తితోనే బి. ఎం. ఎస్ సంస్థాగత నిర్మాణం రూపుదిద్దుకుందిని హర్షం వ్యక్తం చేశారు.దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ పడిన తపనను బి.ఎం.ఎస్ స్ఫూర్తిగా తీసుకుంటుందినీ నేడు దేశవ్యాప్తంగా కార్మికులు అనుభవిస్తున్న అనేక హక్కులు ఆ మహనీయుని చలవేని ఆయన కలలు కన్న 'సామాజిక సమరసత' (సామాజిక సామరస్యం) సాధించడానికి, శ్రామికుల సంక్షేమానికి భారతీయ మజూర్ సంఘ్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది




తెలియజేశారు.దత్తోపంత్ ఠేంగ్డి వర్ణించినట్లుగా "ఆధునిక కాలపు ఋషి" అయిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా కార్మిక లోకం అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ ప్రదీప్ కుమార్ జిల్లా అధ్యక్షులు తోట నరసింహారెడ్డి జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు న్యాయవాది విజయ్, అంజయ్య, రాచయ్య, జనార్దన్ రెడ్డి, గణపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా. బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రకారం దేశంలో సమానత్వం
- కేసీఆర్ హయాంలో అంబేద్కర్ కు అపార గౌరవం
- 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించడం చారిత్రాత్మక ఘట్టం
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ):**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సదాశివపేట, సంగారెడ్డి పట్టణంలో గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఈ దేశంలో తాడిత, పీడిత, బలహీన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను ముందుగానే గ్రహించి, అందరికీ సమాన హక్కులు కలగాలని సంకల్పంతో రాజ్యాంగాన్ని అందించిన మహా మేధావి. ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలుస్తాయి. ఆయన రూపొందించిన రాజ్యాంగం ప్రకారం దేశంలో సమానత్వం, న్యాయం నెలకొనాలి. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం జరిగింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు డాక్టర్ అంబేద్కర్ కి అపార గౌరవం తెలుపుతూ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించడం చారిత్రాత్మక ఘట్టం అన్నారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రెండున్నర సంవత్సరాల్లో అంబేద్కర్ విగ్రహానికి సరైన గౌరవం ఇవ్వకపోవడం విచారకరం. ఇది ప్రజల భావాలను దెబ్బతీసే విషయం. మునుపటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ద్వారా పది లక్షల రూపాయల సహాయం అందించినా, ప్రస్తుత ప్రభుత్వం 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి, ఇప్పటివరకు ఆ హామీలను నిలబెట్టుకోలేకపోయింది. ప్రజలను మోసం చేసే రాజకీయాలు మానుకోవాలన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తూ, సమానత్వ సమాజ నిర్మాణం కోసం అందరం కలిసి ముందుకు సాగాలి, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, ముఖ్యమంత్రి తన వైఖరిలో మార్పు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. కార్యక్రమలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, అనుబంధ సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# ఐపీఈ మార్చ్ 2026లో భవిత జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**సంగారెడ్డి, ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ):**

స్థానిక సదాశివపేట పట్టణంలో ఐపీఈ మార్చ్ 2026 లో రాష్ట్రస్థాయి పట్టణస్థాయి ర్యాంకులు సాధించిన భవిత జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. ఎనిమిదిలో ఆరు గ్రూపులలో పట్టణ ప్రథమ స్థానం సాధించిన భవిత విద్యార్థి కుసుమాలను కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపక బృందం సన్మానించారు. జూనియర్ బీపీసీ లో రాష్ట్రస్థాయి నాలుగో ర్యాంక్ మరియు పట్టణస్థాయి ప్రథమ ర్యాంకు సాధించిన హీనా బేగం 435/440, ఎంఈసీ లో కే.అక్షర 486/500 పట్టణ ప్రథమ స్థానం మరియు హెచ్ఈసీ ఎం.వినయ్ 378/500 పట్టణ ప్రథమ స్థానం అలాగే ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ లో జి.వరుణ్ కుమార్ 988/1000 పట్టణ ప్రథమ స్థానం జివేరియా అఫ్రీన్ బీపీసీ లో 977/1000 పట్టణ ప్రథమ స్థానం అలాగే సీఈసీ లో బి.వర్షా 978/1000 వీటితోపాటు పట్టణంలో బీపీసీ లో ద్వితీయ తృతీయ పట్టణ ర్యాంకులు మరియు సీఈసీ లో ద్వితీయ తృతీయ పట్టణ ర్యాంకులను భవిత విద్యార్థులు సాధించారు. వీరితోపాటు 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన 50 మంది విద్యార్థులను ఈ సందర్భంగా కళాశాల బృందం సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవిత కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్ ఎం.బాలరాజు మాట్లాడుతూ వారందరూ ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలకు వెళ్లాలని బెటర్మెంట్ లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించాలని కోరరు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపకం బృందం విద్యార్థులు పాల్గొన్నారు.






## బడుగు బలహీనవర్గాల
# ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
### పటాన్చెరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

పటాన్చెరు, ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ ):

దేశంలోని బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని.. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని.. మంగళవారం పటాన్చెరు పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి, బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు రూపుమాపి అందరికీ సమ న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని తెలిపారు.. నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. ఎంపీడీవో యాదగిరి, మాజీ కార్పొరేటర్లు సపాన దేవ్, మెట్టు కుమార్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రుద్రారం శంకర్, వెంకటేష్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, అశోక్, అఫ్జల్, శ్రీ రాములు, పృథ్వీరాజ్, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**- చట్ట సభల్లో బడుగు బలహీన వర్గాలకు అవకాశం కల్పించిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్.**

**- తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్**

సంగారెడ్డి, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సమాజంలో ఎన్నో అవమానాలు భరించి చదువు అనే జ్ఞానంతోనే సమాజంలో గుర్తింపుంటుందని భావించి ఉన్నత చదువులు చదివి ప్రపంచంలోనే అత్యధిక డిగ్రీలు పొందినటువంటి మహనీయుడు ప్రపంచ జ్ఞాని అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. కొన్ని సందర్భాల్లో విద్య నేర్పిన గురువుల చేతనే ఎన్నో అవమానాలకు గురై, చిన్ననాటి నుంచి ఎంతో బాధపడుతూ సమాజానికి ఏదైనా చేయాలి, ఈ అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాలి నాకు జరిగే ఈ అవమానాలు ఇక ముందు ఎవ్వరికీ జరగకూడదని భావించి నిరంతర కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి గా సేవలందించిన గొప్పఘనుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు.



ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సోమేష్, దొడ్ల మల్లేష్, పరిగి శ్రీనివాస్, పంచాలింగాల రాజు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జడ్చర్లలో ఘనంగా 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు

జడ్చర్ల ప్రతినిధి ఏప్రిల్ 14, ప్రజా ప్రతిభ



మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం జడ్చర్లలో ఘనంగా 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు.అంబేద్కర్ ఆశయాల సాధన ప్రతి ఒక్కరి బాధ్యత.ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.విద్య, వైద్యం అభివృద్ధితో సమానత్వ సమాజం లక్ష్యం.రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని ప్రతిభకు ఎమ్మెల్యే అభినందనలు.జడ్చర్ల మున్సిపాలిటీలోని పాత బజార్, సిగ్నల్ గడ్డ ప్రాంతంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు దేశానికి అపారమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ వంటి మహత్తర విలువలను ఆయన జీవితాంతం ఆచరించి ప్రజలకు మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధన ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు.జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధిని అంబేద్కర్ చూపిన మార్గంలో ముందుకు తీసుకెళ్తున్నామని, ప్రతి వర్గ ప్రజలకు న్యాయం చేసే విధంగా కృషి కొనసాగుతున్నదని తెలిపారు. విద్యా, వైద్య రంగాలలో పురోగతికి కట్టుబడి పనిచేస్తున్నామని, అందులో భాగంగా ట్రిబుల్ ఐటీ కళాశాల, యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్, నవోదయ పాఠశాల మంజూరు చేయించడం జరిగిందని గుర్తుచేశారు.గత సంవత్సరం ట్రిబుల్ ఐటీకి జడ్చర్ల నియోజకవర్గం నుండి 14 మంది విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు.అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగం



ప్రకారం ప్రతి ఒక్కరూ కుల, మత భేదాలు లేకుండా స్వేచ్ఛ, మానవత్వంతో జీవించాలని సూచించారు. అంబేద్కర్ కల్పించిన స్వేచ్ఛ హక్కు ద్వారానే ప్రజల సమస్యలపై స్వేచ్ఛగా మాట్లాడటం తన బాధ్యతగా భావిస్తున్నానని, అసెంబ్లీలో ఇప్ప సార పై తన స్వరం వినిపించగా అనేక మంది ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారని తెలిపారు.ఇటీవల విడుదలైన కెఇంటర్మీడియట్ ఫలితాలలో జడ్చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి(జయభ ఫిర్దూస్) ఎంపీసీ విభాగంలో 1000లో 991 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ఫస్ట్ ర్యాంక్ సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థిని సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కళాభవన్‌లో 175 కళ్యాణ లక్ష్మి
# షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

జడ్చర్ల ప్రతినిధి ఏప్రిల్ 14, ప్రజా ప్రతిభ

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం అంబేద్కర్ కళాభవన్‌లో 175 కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు అండగా కళ్యాణ లక్ష్మి పథకం. రేషన్ డీలర్ల అక్రమాలపై ఎమ్మెల్యే సీరియస్ వార్నింగ్.బియ్యం బదులు డబ్బులు ఇస్తే లైసెన్స్ రద్దు కఠిన చర్యలు తప్పవు.జడ్చర్ల మున్సిపాలిటీలోని అంబేద్కర్ కళాభవన్‌లో నేడు నిర్వహించిన కార్యక్రమంలో 175 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి గారు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను





అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకాలు సామాజిక సమానత్వానికి, పేదల సంక్షేమానికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా రేషన్ షాపుల్లో జరుగుతున్న అక్రమాలపై కూడా ఎమ్మెల్యే స్పందించారు. కొంతమంది డీలర్లు రెండు నెలల బియ్యం ఇచ్చి, మూడో నెలకు బియ్యం బదులు డబ్బులు పంపిస్తున్నట్లు సమాచారం అందిందని తెలిపారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుని, వారి లైసెన్సులను రద్దు చేయించేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు.ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

## అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఎ.బి.సి యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





పటాన్చెరు,ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ):

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలో ఎ.బి.సి యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఫ్రీడమ్ పార్క్ సమీపంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో ఎం.డి.ఆర్ కోఫౌండర్ మాదిరి ప్రీథ్వీరాజ్,అధ్యక్షులు మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదిరి పృథ్వీరాజ్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ జయంతి నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏ.బి.సి యూత్ సభ్యులు, స్థానికులు భారీగా పాల్గొన్నారు.

## బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




సంగారెడ్డి, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):

సదాశివపేట మండల బీజేపీ పార్టీ తరపున సదాశివపేట మండల బీజేపీ అధ్యక్షులు కర్ణం ఆదిత్య ఆధ్వర్యంలో నిజాంపూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల జెనరల్ సెక్రటరీలు నామ హరీష్, ఉక్కిస భరత్, సీనియర్ నాయకులు సారా కృష్ణ, అంబదాస్, జగనాథ్ రెడ్డి, నాగరాజు, కుమార్, కాశినాథ్, విట్టల్, అనిల్, మల్లేశం, ప్రసాద్, ప్రశాంత్, దుర్గరాజ్, నవీన్, సాకేత్, నితీష్, రవి కృష్ణ,రాజు యాదవ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థిని సన్మానించిన
# మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల ప్రతినిధి ఏప్రిల్ 14, ప్రజా ప్రతిభ

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం ఇంటర్ లో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన విద్యార్థిని మౌనిక ను సన్మానించిన మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి .కావెర మ్మపేట మైనారిటీ గురుకుల కళాశాలలో చదువుతున్న మిడ్జిల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బొంకురు జంగయ్య పార్వతమ్మ కుమార్తె మౌనిక ఇంటర్ మొదటి సంవత్సరంలో 440 మార్కులకుగాను 438 సాధించి స్టేట్ ర్యాంక్ సాధించిన మౌనిక ను వారి తల్లిదండ్రులనుసన్మానించిన మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బడుగు బలహీన వర్గాల విద్యార్థుల చదువుల కోసం ప్రవేశపెట్టిన మైనారిటీ గురుకుల ఫలితాలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు.విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తల్లిదండ్రులు మిపైన పెట్టుకున్న ఆశలను నిజం చేయాలని అన్నారు. ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు మండలమాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**అడ్డాకుల. ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ )**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అడ్డాకుల మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి, విజయమోహన్ రెడ్డి, వేగనాథ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ రెడ్డి, ఖాజా గోరి, రమేష్ గౌడ్, కందూర్ రమేష్, బొడ్డు రమేష్, రాజు నాయక్, మహేష్ యాదవ్, భాస్కర్ గౌడ్, చంద్రకాంత్, డేవిడ్, అబ్రహం, మనోహర్, నిరంజన్ గోరి, అయ్యన్న, కొండన్న, రామచంద్రయ్య , వెంకట్ రెడ్డి, మాబు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రికెట్ పోటీలు



**అడ్డాకుల. ఏప్రిల్ 14 ( ప్రజాప్రతిభ )**

ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రికెట్ పోటీలు మంగళవారం అడ్డాకుల గ్రామంలో నిర్వహించారు. అడ్డాకులలో జరిగిన కందూర్, పొన్నకల్ క్రికెట్ మ్యాచ్ ఎంతో ఉత్కంఠగా సాగింది. చివరికి కందూరు జట్టు పై పొన్నకల్ జట్టు విజయం సాధించింది.

# ఘనంగా అంబేద్కర్ శోభయాత్ర



**కోయిలకొండ ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ**

మండల కేంద్రమైన కోయిలకొండలో అంబేద్కర్ శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ నుంచి అంబేద్కర్ శోభయాత్ర బయలుదేరి స్వామి వివేకానంద చౌరస్తా వరకు కొనసాగింది. అంతకుముందు గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ శోభాయాత్ర దగ్గరకు చేరుకొని అంబేద్కర్ లోగోను ఆవిష్కరించి, శోభయాత్ర ను జెండా ఊపి ప్రారంభించారు. కాలనీవాసులు యువత, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి శోభయాత్రలో అంబేద్కర్ పాటలకు నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని శోభాయాత్రకు వచ్చిన గ్రామ పెద్దలు తెలిపారు. ఈ యాత్ర అంబేద్కర్ విగ్రహ వరకు చేరుకొని అక్కడ అంబేద్కర్ కు పూ వేసి పూలమాలలు వేసి ఘనంగా ని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, యువత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ర్యాంకర్ మౌనికకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అభినందనలు



**జడ్చర్ల ప్రతినిధి ఏప్రిల్ 14, ప్రజా ప్రతిభ**

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం రాష్ట్ర స్థాయి ర్యాంకర్ మౌనికకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అభినందనలు.కష్టపడి చదివితే ప్రభుత్వ విద్యాసంస్థల నుంచే గొప్ప విజయాలు సాధ్యం.ఎమ్మెల్యేఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన మిడ్జిల్ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని మౌనికను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి సన్మానించి అభినందించారు.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 440లో 438 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకర్గా నిలిచిన మౌనిక, జడ్చర్ల మున్సిపాలిటీలోని కావేరమ్మపేట మైనార్టీ గురుకుల కళాశాలలో విద్యను అభ్యసించడం గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## వెల్జాల్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135, వ జయంతి వేడుకలు



**తలకొండపల్లి ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల గ్రామంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ తనయుడు వెంకటేష్ పూలమాలవేసి నివాళు లర్పించారు తలకొండపల్లి మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన యొక్క ఆశయాలను స్మరించుకుంటూ ముందుకు వెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుల్తాన్ ఉపాధ్యక్షుడు కుమార్ విలేకర్ విష్ణు గ్రామ సెక్రెటరీ శరత్ గుప్త మాజీ కోఆప్షన్ ముజీబర్ రహమాన్ విజయ్ కుమార్ శేఖర్ యాదవ్ సుభాన్ గణేష్ చెన్నకేశవులు వెంకటయ్య ప్రకాష్ గౌడ్ అజీజ్ అంబాజీ వెంకటరెడ్డి బాల కిష్టయ్య అంజయ్య నరసింహ రాజు విష్ణు బాలరాజు అచ్చి రమేష్ యధయ్య జంగయ్య తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన

# శ్వేతా విద్యా మందిర్ విద్యాలయం




**కోయిలకొండ ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ**

కోయిల్ కొండ మండ లం పారుపల్లి గ్రామంలోని శ్వేత విద్యా మందిర్ విద్యాలయం విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని శ్వేతా విద్యా మందిర్ విద్యాలయ చైర్మన్ డాక్టర్ నరేందర్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ అభ్యాస్ అకాడమీ వారు ఐఐటి, నీట్ ఫౌండేషన్ కోర్సుల్లో నిర్వహించినపరీక్షల్లో మా విద్యాలయ విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. మంజునాథ్ స్టేట్ రెండవ ర్యాంకు, సృజన రెడ్డి, స్వప్న బుగ్యానాయక్ స్టేట్ మూడవ ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. ఐఐటి, నీట్ ఫౌండేషన్ కోర్సుల్లో స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను హైదరాబాదులోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో మెమొంటోస్ తో ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. శ్వేతా విద్యా మందిర్ విద్యాలయం స్థాపించిన నాటి నుంచి నేటి వరకు విద్యారంగంలో పాఠశాల విద్యార్థులు దూసుకుపోయి విజయకేతనం ఎగరవేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన పాఠ్యాంశాలను బోధించడం వల్ల పోటీ పరీక్షలలో సైతం విజయదుంది బి మోగించడం జరుగుతుందన్నారు. స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# సన్ ఫ్లవర్ మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి

## ఏఎంసి చైర్మన్ యాట గీత నరసింహ ముదిరాజ్

## సింగిల్ విండో మాజీ చైర్మన్ గట్ల కేశవరెడ్డి

## పడకల్ గ్రామ సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి





**తలకొండపల్లి ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి మక్కలు సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వెల్జాల్ రాంపూర్ గ్రామాలలో కొనుగోలు కేంద్రం మొదలవుతుంది ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతుల ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వం కొనుగోలు కేంద్రం లో దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు చేసిందని వారు తెలిపారు అలాగే వరి కి మద్దతు ధరతో పాటు బోనస్ కూడా అందజేయడం జరుగుతుంది మరియు ప్రజా ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ఎరువులు ముఖ్యంగా యూరియా పంపిణీ అందజేస్తూ వారికి ఎల్లప్పుడూ సహకరిస్తూ సింక్లార్ పైపులు వ్యవసాయ పనిముట్లు కూడా ప్రభుత్వం అందజేస్తుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమంగల్ మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి ఆమనగల్ బ్లాక్ అధ్యక్షుడు యాట నరసింహ ముదిరాజ్. పి సి సి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ సింగిల్ విండో మాజీ చైర్మన్ గట్ల కేశవరెడ్డి డిసిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ఏఎంసి డైరెక్టర్స్ అంజయ్య గుప్తా చల్లా వెంకట్ రెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి అజీమ్ తలకొండపల్లి మండల అధ్యక్షుడు డోకూర్ ప్రభాకర్ రెడ్డి పడకల్ గ్రామ సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి ,లింగ రావు పల్లి కాసు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, డేవిడ్, రేన్ రెడ్డి బాల్ రెడ్డి కడేమోని శ్రీశైలం అంజయ్య గౌడ్ బోయ నరసింహ యాదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మిడ్జిల్ మండల కేంద్రంలో

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## ఘనంగా ర్యాలీ తీసిన మండల ప్రజలు




**జడ్చర్ల ప్రతినిధి ఏప్రిల్ 14, ప్రజా ప్రతిభ**

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండల కేంద్రంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న జరుపుకుంటారు. 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్లోని మౌలో జన్మించిన ఆయన, కుల నిర్మూలన, దళిత హక్కులు, మరియు మహిళా సాధికారత కోసం పోరాడారు. ఈ రోజును 'సమానత్వ దినోత్సవం'గా కూడా జరుపుకుంటారు. అంబేద్కర్ జయంతి – పూర్తి వివరాలు:జననం: 14 ఏప్రిల్ 1891, మౌ (మధ్యప్రదేశ్).తల్లిదండ్రులు: రాంజీ మలోజీ సక్పాల్, భీమాబాయి.మరో పేరు: భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ (బాబాసాహెబ్).ప్రాముఖ్యత: రాజ్యాంగ పరిషత్ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరించి, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించారు.పోరాటాలు: అస్పృశ్యత, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడారు.బోధనలు: "విద్య, సంఘటితం, పోరాటం"అనేది ఆయన నినాదం.పురస్కారం: భారత ప్రభుత్వం 1990లో ఆయనకు 'భారతరత్న' అవార్డును అందించింది.వేడుకలు: దేశవ్యాప్తంగా అధికారికంగా జరుపుకునే ఈ దినోత్సవం రోజున, ప్రజలు ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. ప్రధాన అంశాలు:రాజ్యాంగ పితామహుడు: భారత దేశానికి సమతా, స్వతంత్ర, బంధుత్వ భావనలతో కూడిన రాజ్యాంగాన్ని అందించారు.విద్యావేత్త: కొలంబియా విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి డాక్టరేట్లు పొందారు.సామాజిక ఉద్యమం: 1956 అక్టోబర్ 14న లక్షలాది మంది అనుచరులతో బౌద్ధ ధర్మాన్ని స్వీకరించారు.ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, ప్రతి ఏటా ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు.భారత సమాజాన్ని నిరంతరం నడిపిస్తున్న మహాశక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని.. ఆయన భావాలకు మరణం లేదని ఇప్పుడు ప్రతి నోటా వినిపిస్తున్న మాట. ఏప్రిల్ 14వ తేదీన డా. భీమ్‌రావు అంబేద్కర్ 135వ జయంతి (ూఎవసఝితీ జీఝఝత్అ ) వేడుకలు నిర్వహించడానికి ఊరూ వాడా సిద్ధమవుతున్నాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ జీవితం, చదువు, ఆయన ప్రధానంగా ఏ అంశాలపై పోరాడారనే విషయాలను తెలుసుకుందాం..బాబాసాహెబ్ అంబేద్కర్ (దీ= ూఎవసఝితీ) మధ్యప్రదేశ్ (మీఝస్త్రఝ ాతీఝసవంష్ట్ర)లోని మోవ్‌లో 1891 ఏప్రిల్ 14వ తేదీన చివరి సంతానం (14వ) సంతానంగా జన్మించారు. తండ్రి సుబేదార్ రామ్‌జీ మాలోజీ సక్పాల్, అతను బ్రిటిష్ సైన్యంలో పనిచేశారు. బీఆర్ అంబేద్కర్ తండ్రి సెయింట్ కబీర్ అనుచరుడు. అతని తండ్రి పదవీ విరమణ చేసినప్పుడు అంబేద్కర్‌కు దాదాపు రెండు సంవత్సరాలు మాత్రమే. అతనికి ఆరేళ్ల వయసులో తల్లి చనిపోయింది. అనంతరం అతని అత్త ఆయనను పెంచింది.విద్యాభ్యాసం విషయానికొస్తే..
బీఆర్ అంబేద్కర్ సతారాలో పాఠశాల విద్యను పూర్తి చేశారు. బాబాసాహెబ్ ప్రాథమిక విద్యాభ్యాసం బొంబాయిలో పూర్తయింది. మెట్రిక్యులేషన్ తర్వాత చిన్న వయసులోనే 1906లో వివాహం చేసుకున్నారు. దాదాపు 15 సంవత్సరాల వయసులో తొమ్మిదేళ్ల బాలిక అయిన రమాబాయిని వివాహం చేసుకున్నారు. ఆ సమయంలో అమలులో ఉన్న ఆచారం ప్రకారం తల్లిదండ్రులు ఈ వివాహాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఎల్ఫిన్‌స్టోన్ కాలేజీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసారు. గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక బరోడా ఇన్‌స్టిట్యూట్‌లో చేరారు. తదుపరి చదువుల కోసం లండన్ వెళ్లారు. న్యాయశాస్త్రాన్ని అభ్యసించడానికి గ్రేస్ ఇన్‌లో చేరారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీని పూర్తి చేశారు. జర్మనీలోని బాన్ యూనివర్సిటీలో కొంతకాలం చదువుకున్నారు.అనంతరం 1924లో ఇంగ్లండ్ నుంచి తిరిగి వచ్చిన తరువాత అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఒక సంఘాన్ని ప్రారంభించారు. దీనికి సర్ చిమన్‌లాల్ సెతల్వాడ్ అధ్యక్షుడిగా, డాక్టర్ అంబేద్కర్ చైర్మన్‌గా ఉన్నారు. విద్యను వ్యాప్తి



చేయడం, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం, అణగారిన వర్గాల వివక్షను దూరం చేయడం ఈ సంఘం ప్రధాన లక్ష్యాలుగా ఉండేవి. ఈ నేపథ్యంలోనే అణగారిన వర్గాల సమస్యలను పరిష్కరించడానికి బహిష్కృత్ భారత్ వార్తాపత్రిక 1927 ఏప్రిల్ 3న ప్రారంభించారు. ఆ తర్వాత 1928లో బొంబాయిలోని ప్రభుత్వ న్యాయ కాలేజీలో ప్రొఫెసర్‌గా చేరి.. 1935న జూన్ 1వ తేదీన అదే కాలేజీకి ప్రిన్సిపాల్‌గా పనిచేసి 1938లో రాజీనామా చేసే వరకు అదే పదవిలో కొనసాగారు. 1936లో ఇండిపెండెంట్ లేబర్ రాజకీయ పార్టీని స్థాపించారు. 'ది యానిహిలేషన్ ఆఫ్ కాస్ట్' అనే పుస్తకంలో అంబేద్కర్ హిందూ మత పెద్దలను, కుల వ్యవస్థను తీవ్రంగా విమర్శించారు. వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో కార్మిక శాఖ మంత్రిగా కూడా ఆయన పనిచేశారు.స్వాతంత్ర్యం అనంతరం 1947లో దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ (చీవష్ట్రతీబ) తొలి మంత్రివర్గంలో న్యాయ శాఖ మంత్రిగా నియమితులయ్యారు. స్వాతంత్ర్యం అనంతరం అంబేద్కర్ కాంగ్రెస్ నేతృత్వంలో మొదటి న్యాయ మంత్రిగా పనిచేశారు. రెండు వారాల తరువాత ఆయన భవిష్యత్ భారత గణతంత్ర రాజ్యానికి రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఆ క్రమంలో ఆయన రాజ్యాంగ సభ ముసాయిదా కమిటీకి చైర్మన్‌గా నియమితులయ్యారు. డాక్టర్ అంబేద్కర్ ప్రధానంగా సమానత్వం, సామాజిక న్యాయం, అంటరానితనం వంటి దళితుల హక్కుల కోసం పోరాడారు.కానీ 1951లో కశ్మీర్ సమస్య, భారత విదేశాంగ విధానం, హిందూ కోడ్ బిల్లుకు సంబంధించి ప్రధాని నెహ్రూ విధానంతో విభేదాలు వ్యక్తం చేస్తూ మంత్రి పదవికి రాజీనామా చేశారు. అతను అక్టోబర్ 14, 1956న నాగపూర్‌లో జరిగిన ఒక చారిత్రాత్మక కార్యక్రమంలో బౌద్ధమతం స్వీకరించారు. 1948 నుంచి మధుమేహంతో బాధపడుతున్న బాబా సాహెబ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6 వ తేదీన ఢిల్లీలో నిద్రలోనే మరణించారు. మిడ్జిల్ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు.

# ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు అంబేద్కర్





కల్వకుర్తి ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ ) ;

భారత రాజ్యాంగం రూపకల్పన చేసిన మహోన్నత వ్యక్తి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు అంబేద్కర్ అని రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందనీ జకినాలపల్లి సర్పంచ్ శేఖర్ యాదవ్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని జకినాలపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో డా.బి.ఆర్.అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించరు. భారత రాజ్యాంగ నిర్మాత , భారత రత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అందరికి అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ స్ఫూర్తితో సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు.రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని సర్పంచ్ శేఖర్ యాదవ్ తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన పోలే మహేష్ ను ఈ సందర్భంగా సర్పంచ్ శేఖర్ యాదవ్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముస్తఫా, ఉప సర్పంచ్ రాజశేఖర్, వార్డు సభ్యులు గ్రామస్తులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, మాజీ తాజా ప్రజా ప్రతినిధులు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు అంబేద్కర్





కల్వకుర్తి ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ ) ;

భారత రాజ్యాంగం రూపకల్పన చేసిన మహోన్నత వ్యక్తి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు అంబేద్కర్ అని రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందనీ ఎస్పై కృష్ణదేవ,బహుజన నాయకులు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రంలో డా.బి.ఆర్.అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అందరికి అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ స్ఫూర్తితో సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు.రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అయూబ్ భాషా, గుండ్లగుండ్లపల్లి సర్పంచ్ రమేష్ నాయక్, మాజీ సర్పంచ్ కొమ్ము రాజయ్య, ఆదినారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకులు, వార్డు సభ్యులు గ్రామస్తులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, మాజీ తాజా ప్రజా ప్రతినిధులు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## షాబాద్ మాజీ జడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి

(షాబాద్ ప్రజా ప్రతిభ ఏప్రిల్ 14)

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని షాబాద్ మాజీ జడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా షాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రక్తదానం చేసిన యువతకు సర్టిఫికెట్లు అందజేశారు. జై భీమ్ ర్యాలీనీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి జడల రాజేందర్ గౌడ్, సర్పంచ్ గుండాల అశోక్, మాజీ సర్పంచులు కల్వకోలు వెంకట్ యాదవ్ తమ్మలి రవీందర్, నాయకులు తొంట వెంకటయ్య, రామచందర్, కమ్మరి శ్రీను, అన్వర్, జంగయ్య, మంగలి సత్యం, ముక్రంఖాన్, వెంకటేష్, రాపోలు నర్సింలు, కిరణ్, కరుణాకర్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## షాబాద్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు

# వేసే నివాళులర్పిస్తున్న మధుసూదన్ రెడ్డి

(షాబాద ప్రజా ప్రతిభ ఏప్రిల్ 14)

షాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ గారు సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మహానుభావుడని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రధాన్యతపై ఆయన చేసిన దారిలోనే దేశం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ గారి సేవలు అపారమని ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, బీ.సీ సేన అధ్యక్షుడు బర్క కృష్ణ, సర్పంచ్ దివ్య మురళీధర్ రెడ్డి, గుండాల అశోక్, ప్రభాకర్ రెడ్డి, లావణ్య చెన్నయ్య,నాయకులు తమ్మలి రవీందర్, రాహుల్, నర్సింలు, శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గౌరీశ్వర్, చంద్రపాల్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు...



## లింగరావుపల్లి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



తలకొండపల్లి ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను లింగరావుపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ కి పూలమాల వేసి నివాళులు అర్పించిన సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డీ అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు. సామాజిక సమానత్వం, విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డీ మాజీ సర్పంచ్ జినుకుంట్ల శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ ఏల్లమ్మ తిరుపతయ్య బాల్ రెడ్డి భాస్కర్ రెడ్డి రాములు చెన్నయ్య ప్రమోద్ బక్కి శ్రీను బక్కి శ్రీకాంత్ వాల్లింపుల కుమార్ బండగల్ల శ్రీకాంత్ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది

## పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డా. బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



మేడిపల్లి, ఏప్రిల్ 14,(ప్రజా ప్రతిభ ):శంకర్ చారి :

భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నాయకులు ఘన నివాళులు అర్పించి బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలను, దేశానికి చేసిన అపారమైన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, మాజీ కార్పొరేటర్లు మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, జావీద్ ఖాన్, ఆంజనేయులు, బాలరాజు, అశోక్, మల్లం వెంకటేష్ గౌడ్, బుల్లెట్ శంకర్, వరికల శ్రీనివాస్, సోమేశ్, అక్కల శ్రీనివాస్, కిరణ్ నాయక్, శంకర్ చారి, కళ్యాని, రమేష్, జంగయ్య, శ్రీనివాస్, పన్నాభాయ్, సత్యం, సతీష్, రంజిత్ రెడ్డి తదితర పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహానదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి

### మాదాపూర్ ట్రాఫిక్ డివిజన్ ఏసిపీ కె. చంద్రశేఖర్ రెడ్డి



రాజేంద్రనగర్ ప్రతినిధి: ఏప్రిల్ 14,(ప్రజా ప్రతిభ)

వాహానదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని మాదాపూర్ ట్రాఫిక్ డివిజన్ ఏసిపీ కె. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.మంగళవారం ఉదయం మంచిరేవుల టి జంక్షన్ అంబేద్కర్ విగ్రహం దగ్గర వద్ద నార్సింగి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మంచిరేవుల మరియు నార్సింగి కాలనీవాసులకు అరైవ్ ఆలైవ్ రోడ్ సేఫ్టీ నాల్గవ ఫేజ్ లో భాగంగా జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాదాపూర్ ట్రాఫిక్ డివిజన్ ఏసిపీ కె. చంద్రశేఖర్ రెడ్డి మరియు సిఐ అంజనేయులుతో కలిసి హాజరైయ్యారు. ముందుగా ఆయన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్బంగా కె. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వాహానదారులు తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధలు పాటించాలని లేనిచో వారిపై కఠినంగా వ్యవహారిస్తాన్నారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడు రోడ్డు ప్రమాదాలను కూడా అరికట్టవచ్చన్నారు.ఈకార్యక్రమానికి స్థానిక 80 కాలనీవాసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖానాపూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

రాజేంద్రనగర్ ప్రతినిధి: ఏప్రిల్ 14,(ప్రజా ప్రతిభ)



ఖానాపూర్ లో ఎమ్మార్పీఎస్ ఖానాపూర్ వార్డ్ అధ్యక్షులు పెద్దపులి శంకర్ అధ్యర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఈకార్యక్రమంలో ఖానాపూర్ పెద్దలు మాజీ సర్పంచ్ మన్నే గండయ్య, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్,బిజెపి ఓబీసీ మోర్చా రంగా రెడ్డీ జిల్లా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ,కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్,రైతు సంఘమ్ చైర్మన్ తోలుకట్ట కృష్ణ,మాజీ కౌన్సిలర్ అమరేందర్,ప్రముఖ జర్నలిస్ట్ దుద్దాల రాజు,ఖానాపూర్ దేవాలయ కమిటీ అధ్యక్షులు కన్నయ్యగారి వెంకటేష్, మాజీ సర్పంచ్ రామేశ్వరం నర్సింహా, ఆర్ఎస్ఎస్ మన్నేష్ సురేష్, విష్ణు అన్నా, రాంచందర్, డప్పు రవి కాకా, ప్రకాష్,గడ్డం రాజు కాకా, కొండకల్లా అశోక్ కాకా, సీ. గోపాల్ మామా, హెచ్. బిక్షపతి,డప్పు అశోక్ కాకా, ఆర్. పోచయ్య,నవీన్, చిరంజీవి, ఆర్. శ్రీను, సీ. యాది,హెచ్. ప్రశాంత్, పెద్దపులి శాంసన్, పెద్దపులి ప్రభాస్, డప్పు అభినందు,యాదయ్య కాకా,తదితరులు పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు.

## ప్రజా పాలన ప్రగతి 99వ రోజుల
# రోడ్డు ప్రమాదాల అవగాహన వారోత్సవాలు

**ప్రాణం విలువైంది -- రోడ్డు భద్రత అందరి బాధ్యత జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి పిలుపు**

**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్డు ప్రమాదాల నివారణలిలక్ష్యంగా ఆర్టిఏ శాఖ ఆధ్వర్యంలో లిఅరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమం నిర్వహించారులి లిఏప్రిల్ 13 నుండి 18 వరకు జరుగుతున్న ఈ అవగాహన ఉత్సవాలులి**

**రవాణా అధికారి ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్**

మేడ్చల్ ప్రతినిధి ఎర్ర శ్రీహరి, ఏప్రిల్ 14 ?(ప్రజా ప్రతిభ)

,మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్,శామీర్‌పేట్ డివిజన్,దేవరయాంజాల్ గ్రామంలో ఆర్టీఏ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి ప్రాణం అమూల్యమని, రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.కేవలం నిబంధనలు అమలు చేయడం మాత్రమే కాకుండా,ప్రజల్లో అవగాహన మరియు ప్రవర్తనలో మార్పు వచ్చినప్పుడే ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని ఆయన స్పష్టం చేశారు.అతివేగం,హైలెట్ ధరించకపోవడం,సీట్ బెల్ట్ ధరించకపోవడం,మద్యం సేవించి వాహనం నడపడం,రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేయడం,డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వంటి నిర్లక్ష్యపు చర్యలు అనేక కుటుంబాల్లో విషాదాన్ని మిగులుస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం "అరైవ్ అలైవ్" కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వివరించారు.క్షేత్రస్థాయిలో ప్రమాదాల నివారణ కోసం ఆర్టిఏ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేస్తుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేసి ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్,శ్రీ సీతారామ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పేండం లక్ష్మీనారాయణ,జిల్లా దళిత సమైక్య అధ్యక్షులు బి.ఎన్.రామ్మోహన్,రామాలయం మాజీ ధర్మకర్తలు నానిగళ్ళ హరిగోపాల్,వలందాసు మురళి గౌడ్,పట్నం నర్సింహా రెడ్డి,బక్కొల శ్రీనివాస్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పిన్నింటి ధర్మారెడ్డి,సుతారిగూడెం దుర్గయ్య,రాజబోయిన శ్రీనివాస్ యాదవ్,నాయకులు గడ్డమిది జనార్ధన్,బక్కొల నర్సింగ్ రావు,మిర్యాలకర్ సాయి కుమార్,కట్ట సుధాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





# వీసు 21వ వార్షికోత్సవం అయ్యప్ప పడిపూజ

**ముఖ్య అతిథులు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**మాజీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి**

మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, మార్చి 14 (ప్రజా ప్రతిభ)

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నేరేడ్మేట్ మల్కాజిగిరి వెస్ట్ కాకతీయనగర్ రోడ్ నెంబర్ 2 లో విసు 21వ వార్షికోత్సవం సందర్భంగా అయ్యప్ప పడి పూజ ఘనంగా నిర్వహించారు:,, అయ్యప్ప భక్త బృంద సభ్యులు శ్రీ తిప్పా రెడ్డి ,ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖరరెడ్డి . స్థానిక మాజీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పూజలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులను కాకతీయ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ డి బాబూరావు గౌడ్ సత్కరించారు . పడిపూజకు హాజరైన మాజీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి నీ శాల తో సన్మానించిన అయ్యప్ప భక్తబృందం సభ్యులు తిప్పిరెడ్డి కాకతీయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి బాబురావు గౌడ్

ఈ పూజలో శరణ్ ప్రియ బజన మండలి అధ్యక్షులు మల్లేశ్వర రావు ,గురు స్వామి వారి ఆధ్వర్యంలో భక్తి గీతాల తో అలరిపచేశారు సభ్యులు బాబూరావు గౌడ్ నాగరాజు రామ్మోహన్ రాజు స్వామి భజనలో పాల్గొన్నారు కిరణ్ పంతులు చేతులు మీదుగాఅయ్యప్ప పడి పూజ కార్యక్రమం అంగ రంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు కాలనీ ప్రజలు





## అంబేద్కర్ జయంతి సందర్భంగా శంకర్‌పల్లి
# 5ఖ రన్‌లో కడమంచి కుటుంబ సభ్యుల పాల్గొనడం

**.చీఫ్ గెస్ట్ కలే యాదయ్య చేతుల మీదుగా కడమంచి కుటుంబ పిల్లలకు సర్టిఫికెట్ల ప్రదానం**

శంకర్‌పల్లి, ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ/సురేష్

అందరికీ జై భీమ్. డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా శంకర్‌పల్లిలో ాణఖీ టు శంకర్‌పల్లి 5ఖ రన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సమాజంలో పరిశుభ్రత, ఆరోగ్యం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ రన్ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.కడమంచి కుటుంబ సభ్యుల పాల్గొనడం జరిగింది.ఈ 5ఖ రన్ కార్యక్రమంలో చందిప్ప గ్రామానికి చెందిన కడమంచి వారి కుటుంబ సభ్యులు కే. ముకుందం, రాజేశ్వరి, నరహరి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉత్సాహంగా రన్‌లో భాగస్వామ్యమై అందరి దృష్టిని ఆకర్షించారు. అంబేద్కర్ జయంతి రోజున ఈ విధంగా



పాల్గొనడం ఎంతో గర్వకారణమని వారు తెలిపారు. ఈ సందర్భంగా "అంబేద్కర్ బాటలో నడుస్తూ సమాజ సేవలో భాగస్వాములు కావాలి" అనే సందేశాన్ని వారు అందించారు.సర్టిఫికెట్ల ప్రదానంకార్యక్రమం ముగిసిన అనంతరం చీఫ్ గెస్ట్ చేవెళ్ల ఎమ్మెల్యే కలే యాదయ్య పాల్గొని విజేతలకు మరియు పాల్గొన్న వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ముఖ్యంగా కడమంచి కుటుంబానికి చెందిన పిల్లలకు కలే యాదయ్య గారి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటిస్తూ ఆరోగ్య పరిరక్షణకు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో పాల్గొన్నవారు ఆనందం వ్యక్తం చేశారు.


# అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరూ అనుసరించాలి..

**ఘనంగా నివాళులర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సాతా ప్రవీణ్ కుమార్**

**.సమానత్వం, న్యాయం కోసం అంబేద్కర్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం.. 7వ వార్డు కౌన్సిలర్ బండ్లగూడ ప్రశాంత్**

శంకర్‌పల్లి, ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ/సురేష్

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సాతా ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ యోగేష్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని శ్రద్ధాభక్తులతో నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సాతా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ సమాజ సమానత్వం కోసం చేసిన పోరాటం దేశానికి దిశానిర్దేశం చేసిందన్నారు. విద్య, హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం అనే నాలుగు మూల సూత్రాలతో అంబేద్కర్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరించి సమాజంలో ఐక్యత, సమరసతను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ చూపిన బాటలో నడిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.7వ వార్డు కౌన్సిలర్ బండ్లగూడెం ప్రశాంత్ మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలోని వెనుకబడిన వర్గాలకు న్యాయం కల్పించేందుకు తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. సమాన హక్కుల కోసం ఆయన చేసిన కృషి భారతదేశ ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలిచిందని చెప్పారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదని, అందులోని విలువలను ప్రతి పౌరుడు గౌరవించాలని సూచించారు. యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధి వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అర్జున్ కుమార్‌తో పాటు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ శంకర్‌పల్లి పట్టణ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అందరూ కలిసి కృషి చేయాలని నాయకులు సూచించారు. కార్యక్రమం మొత్తం "జై భీమ్" నినాదాలతో ఉత్సాహంగా కొనసాగి విజయవంతంగా ముగిసింది.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
# 135వ జయంతి వేడుకలు

**మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తడిసిన వీరారెడ్డి**

మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ)



మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని సంపన్ బోల్, జగన్ గూడ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తడిసిన వీరారెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలవేసి నివాళులు సమర్పించినారు ఈ కార్యక్రమంలో అన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్‌ఎఫ్‌బీఎస్ లబ్ధిదారుల
# ఎంపిక క్రమబద్ధంగా జరగాలి..

**పరిశీలనపై ఎంపీడీవో వెంకయ్య గౌడ్ మార్గదర్శకాలు**

**.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులకు రూ.20 వేల ఆర్థిక సహాయం.. గ్రామస్థాయిలో అర్హుల గుర్తింపు వేగవంతం**



శంకర్‌పల్లి, ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ/సురేష్

మండల పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ కుటుంబ ప్రయోజన పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను క్రమబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో అర్హులైన కుటుంబాలను గుర్తించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధృవపత్రాలతో కూడిన జాబితాలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా, అర్హులకే ప్రయోజనం అందేలా ఫీల్డ్ సిబ్బంది సమగ్ర పరిశీలన నిర్వహించాలని ఆదేశించారు. పథకం అమలులో నిర్లక్ష్యం లేకుండా ప్రతి గ్రామంలో పకడ్బందీగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.


ఈ పథకం కింద రేషన్ కార్డుల ఆధారంగా 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల అర్హులైన వ్యక్తులను గుర్తించి ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులకు ప్రభుత్వం తరఫున రూ.20,000/- ఆర్థిక సహాయం అందించబడుతుందని పేర్కొన్నారు. గ్రామ/వార్డు స్థాయిలో అధికారులు, సిబ్బంది ఇంటింటి పరిశీలన చేసి అర్హుల వివరాలను సేకరించి తుది జాబితాలను రూపొందించాలని సూచించారు. ప్రజలకు పథకం వివరాలపై పూర్తి అవగాహన కల్పించి, అర్హులైన వారు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ అవసరమైన పత్రాలను సమర్పించాలని కోరారు. ఈ పథకం కోసం మరణ ధృవపత్రం, దరఖాస్తుదారు మరియు మరణించిన వ్యక్తి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ ప్రతులు, దరఖాస్తుదారుని పాస్‌పోర్ట్ సైజు ఫోటో వంటి పత్రాలు తప్పనిసరిగా జతపరచాలని సూచించారు. పథకం అమలు పూర్తిగా పారదర్శకంగా జరగాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో అంబేద్కర్
# 135వ జయంతి వేడుకలు ఘనంగా..

**జైభీమ్ నినాదాలతో మార్మోగిన కార్యక్రమ ప్రాంగణం**


**"అంబేద్కర్ లేకుంటే ఓటు హక్కే ఉండేది కాదు".. జయంతి వేడుకల్లో కడమంచి ముత్తయ్య కీలక వ్యాఖ్యలు**

శంకర్ పల్లి ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ/సురేష్



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడమంచి ముత్తయ్య, చిత్తరి పోచయ్య, పొట్టయ్య, నర్సింమా, పండు, దుర్గష్, రాజేష్, యాదరిగి రావు, అశోక్, మల్లికార్జున్, కిషోర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జైభీమ్ నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగగా, వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి. యువత, మహిళలు, పెద్దలు సమిష్టిగా పాల్గొనడంతో వేడుకలు మరింత ఉత్సవ వాతావరణంలో నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా కడమంచి ముత్తయ్య మాట్లాడుతూ"డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకుంటే మనకు ఓటు హక్కు వచ్చేదే కాదు. ఈ దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించిన మహానాయకుడు అంబేద్కర్" అని స్పష్టం చేశారు. అలాగే "మనమందరం ఈ రోజు గౌరవంగా జీవిస్తున్నామంటే అది అంబేద్కర్ రాజ్యాంగం వల్లే సాధ్యమైంది. అంబేద్కర్ చేసిన మేలును ఈ రోజు ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని తెలిపారు. అంబేద్కర్ గురించి చెప్పుకుంటూ పోతే ఎన్నో గొప్ప విషయాలు ఉన్నాయని, ఆయన సేవలు దేశం ఎన్నటికీ మర్చిపోదని పేర్కొన్నారు.అంబేద్కర్ ఆశయాలే మనకు మార్గదర్శకంఅంబేద్కర్ ఆశయాలను పాటించడమే నిజమైన నివాళి అని కడమంచి ముత్తయ్య మరోసారి గుర్తు చేశారు. "విద్యను ఆయుధంగా చేసుకొని ఎదగాలి.. సంఘటితమై హక్కుల కోసం పోరాడాలి. అంబేద్కర్ చూపిన బాటలో నడవడమే మన కర్తవ్యం" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో సామాజిక చైతన్యం మరింత పెరిగిందని, యువత అంబేద్కర్ ఆదర్శాలను జీవితంలో అమలు చేయాలని పలువురు నాయకులు సూచించారు. చివరగా కార్యక్రమం శాంతియుతంగా ముగియగా, అంబేద్కర్ ఆశయాలు చిరకాలం నిలవాలని అందరూ ఆకాంక్షించారు.





# తొలిసారి అలాంటి పాత్ర చేస్తున్నా

## 'లీసా'పై అనన్య ఆసక్తికర వ్యాఖ్యలు

### - 'లీసా'లో తన పాత్ర చాలా వైవిధ్యంగా అనిపించిందన్న అనన్య



టాకీస్: టాలీవుడ్ యువ నటి అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'లీసా'. జవహర్ లాల్ రాజు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను, టైటిల్‌ను నిన్న హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశలో ఉంది.

ఈ సందర్భంగా అనన్య నాగళ్ల మాట్లాడుతూ, కథ విన్న వెంటనే ఈ సినిమా చేయడానికి అంగీకరించానని తెలిపారు. "ఒక నటిగా నా పాత్రకు ప్రాధాన్యత ఉందా, కొత్తగా ఏం చేయగలను అని ఆలోచిస్తాను. 'లీసా'లో నా పాత్ర చాలా వైవిధ్యంగా అనిపించింది. హీరోయిన్లకు ఇలాంటి పవర్‌ఫుల్ పాత్రలు దొరకడం చాలా అరుదు. అందుకే వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాను" అని ఆమె వివరించారు. ఈ సినిమా తన కెరీర్‌లో కచ్చితంగా గుర్తుండిపోయే చిత్రంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

సినిమాటోగ్రాఫర్ సతీష్ రెడ్డి అందించిన విజువల్స్ గురించి ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. "గతంలో నేను నటించిన ఏ సినిమా విజువల్స్ చూసి కూడా ఇంతలా ఎగ్జైట్ కాలేదు. ఆయన పనితనం చూశాక నటిగా ఇంకా బాగా చేయాలనే స్ఫూర్తి కలిగింది," అని అనన్య కొనియాడారు. తెల్లవారుజాము వరకు షూటింగ్ చేస్తూ చిత్ర బృందం ఎంతో కష్టపడిందని ఆమె గుర్తుచేసుకున్నారు.

# డ్రాగన్ మూవీలో ఆలియా భట్..?

జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతానికి 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ఒక కీలక పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. గతంలో రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్ చిత్రంలో తారక్, ఆలియా కలిసి నటించి మెప్పించగా, మరోసారి ఈ జంట వెండితెరపై కనిపించబోతుండటం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.

ఈ సినిమాలో ఆలియా భట్ కేవలం గ్లామర్ పాత్రకే పరిమితం కాకుండా, కథను మలుపు తిప్పే ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇప్పటికే కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుండగా, ఆలియా కూడా చేరితే సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండే అవకాశం ఉంది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే ఆలియాను సంప్రదించారని, దానికి ఆమె సానుకూలంగా స్పందించారని టాక్ నడుస్తోంది, అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా 'కలరిపయట్టు' వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్‌కు ఆలియా వంటి టాలెంటెడ్ నటి తోడైతే, ఈ పాన్-ఇండియా చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.



# టాక్సిస్ వాయిదా రూమర్స్‌కు చెక్

'టాక్సిక్' కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా మరోసారి వాయిదా పడనుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ వార్తలను టీమ్ ఖండించింది. అనుకున్న షెడ్యూల్ ప్రకారం జూన్ 4నే సినిమా విడుదల అవుతుందని స్పష్టంచేసింది. ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయడానికి కూడా సిద్ధమైనట్లు తెలిపింది. నిర్మాత నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ ప్రచారం మొదలుపెట్టారు. అమెరికాలో జరుగుతోన్న సినిమాకాన్ కార్యక్రమానికి హాజరుకానున్నారు. 'టాక్సిక్'తో పాటు ఆయన మరో చిత్రం 'రామాయణ' గురించి కూడా ఈ కార్యక్రమంలో మాట్లాడనున్నారు. దీంతో యశ్ టాక్సిక్ వాయిదా వార్తలకు చెక్ పడింది. ఇందులో అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు.

# సంక్రాంతికి అనిల్ రావిపూడి సినిమా

## ముందే డిజిటల్ హక్కులు దక్కించుకున్న జీ5

టాలీవుడ్‌లో వరుస విజయాలతో 'హిట్ మిషన్'గా పేరు తెచ్చుకున్న అనిల్ రావిపూడి మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. 2027 సంక్రాంతి బరిలోకి ఈసారి మల్టీస్టారర్ చిత్రంతో దిగేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమాలో వెంకటేష్, కల్యాణ్ రామ్ కలిసి నటించనుండటం విశేషం. ఈ కాంబినేషన్ పై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. హీరోయిన్ల విషయానికి వస్తే, కృతిశెట్టి ఒక కథానాయికగా ఫిక్స్ కాగా, మరో కీలక పాత్ర కోసం కీర్తి సురేష్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీంతో ఈ సినిమా కాస్టింగ్ మరింత బలంగా మారుతోంది. ఇంకా షూటింగ్ ప్రారంభం కాకముందే ఈ చిత్రం ఓటీటీ మార్కెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5 ఈ సినిమా డిజిటల్ హక్కులను భారీ ధరకు దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. అనిల్ రావిపూడి గత చిత్రాలకు ఓటీటీలో వచ్చిన ఆదరణ దృష్ట్యా ఈ డీల్ రికార్డు స్థాయిలో జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు విశాఖపట్నంలో శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రతి సినిమా స్క్రిప్ట్‌ను వైజాగ్‌లోనే పూర్తి చేసే సెంటిమెంట్ ఉన్న అనిల్ రావిపూడి, ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ హాఫ్‌ను లాక్ చేసినట్లు సమాచారం. త్వరలోనే షూటింగ్ ప్రారంభించి, సంక్రాంతి సీజన్‌లో మరోసారి బాక్సాఫీస్ వద్ద సత్తా చాటాలని దర్శకుడు ఎలాన్ చేస్తున్నాడు.



ఫ్యామిలీ ఎంట్టంలనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం, అనిల్ రావిపూడి స్టైల్ కామెడీ, ఎమోషన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. స్టార్ హీరోల కలయిక, హిట్ డైరెక్టర్ కాంబో, భారీ ఓటీటీ డీల్ అన్నీ కలిసి ఈ సినిమాను ఇప్పటినుంచే మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌గా నిలబెడుతున్నాయి. కాగా, అనీల్ రావిపూడి ఇప్పటి వరకు తెరకెక్కించిన అన్ని చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర భారీ విజయం సాధించిన విషయం తెలిసందే.

# ౨౦ ఏళ్ల రికార్డు మిస్!

వైభవ్ సూర్యవంశీ.. క్రికెట్‌లో ప్రస్తుతం ఇతడో సంచలనం. 15 ఏళ్ల వయసులోనే మేటీ బౌలర్లను ఎదుర్కొంటూ పరుగులు సాధిస్తున్నాడు. తన వయసు పిల్లలు స్కూల్స్‌కు వెళ్తూ.. అండర్ 15, 16 టోర్నీలు ఆడుతుంటే మనోడు మాత్రం సీనియర్ ప్లేయర్లతో ఢీ అంటే ఢీ అంటున్నాడు. బుమ్రా, బౌల్ట్, భువనేశ్వర్ కుమార్, హేజల్ వుడ్ లాంటి బౌలర్లను ఎదుర్కొంటున్నాడు. బుమ్రా వేసిన తొలి బంతినే సిక్సర్ బాది అందరినీ ఆశ్చర్యపరిచాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్ ముందు వరకు కూడా 4 మ్యాచ్‌లలో వరుసగా 52, 31, 39, 78 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో ఆరెంజ్ క్యాప్ కోసం పోటీ పడుతున్నాడు. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అతనిపైనే అందరి దృష్టి ఉంది. కానీ, సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన పోరులో వైభవ్ సూర్యవంశీ ఒక చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన పోరులో వైభవ్ సూర్యవంశీ ఎదుర్కొన్న తొలి బంతికే అవుటయ్యాడు. గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ కెరీర్‌లో గోల్డెన్ డక్‌గా వెనుదిరగడం ఇదేతొలిసారి. 2025 సీజన్‌లో ఒక మ్యాచ్‌లో రెండు బంతులకు డకౌట్ అయ్యాడు. కానీ, గోల్డెన్ డక్ అవ్వడం ఇదే తొలిసారి. ఇక అదే సమయంలో 20 ఏళ్ల క్రితం నెలకొల్పిన రికార్డును సమం చేయడంలో విఫలం అయ్యాడు. క్రికెట్ చరిత్రలో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన రికార్డును సమం చేసే అవకాశం సూర్యవంశీకి లభించింది. ఈ రికార్డును బ్రాడ్ హాడ్జ్, షాన్ మార్ష్ సంయుక్తంగా కలిగి ఉన్నారు. వారిద్దరూ టీ20 క్రికెట్‌లో 23 ఇన్నింగ్స్‌లలో 1000 పరుగులు సాధించారు. 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు 22 ఇన్నింగ్స్‌లలో 901 పరుగులు చేశాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్ అతనికి 23వ మ్యాచ్. ఇందులో అతను మరో 99 పరుగులు చేస్తే, 20 ఏళ్ల నాటి రికార్డును సమం చేస్తాడు. అయితే ఎదుర్కొన్న తొలి బంతికే అవుటవ్వడంతో అరుదైన అవకాశాన్ని మిస్ చేసుకున్నాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీ స్కోరు సాధించిన సన్‌రైజర్స్, ప్రత్యర్థికి 217 పరుగుల క్లిష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇషాన్ కిషన్ (44 బంతుల్లో 91; 8 ఫోర్లు, 6 సిక్సర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. హెన్రిచ్ క్లాసెన్ (26 బంతుల్లో 40; 1 ఫోర్, 3 సిక్సర్లు) మరోసారి నిలకడ ప్రదర్శించాడు. అనంతరం రాజస్తాన్ రాయల్స్ 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైంది. ప్రఫుల్ హింగే, సకీబ్ హుస్సేన్‌లు చెరో 4 వికెట్లతో రాజస్తాన్ రాయల్స్ నడ్డి విరిచారు. ఈషాన్ మలింగకు 2 వికెట్లు దక్కాయి. డెనొవాన్ ఫెరీరా (69) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రవీంద్ర జడేజా (45) రాణించాడు. వీరిద్దరు మినహా రాజస్థాన్ బ్యాటింగ్ పేకమేడలా కుప్పకూలింది.



# రాజస్థాన్‌పై వ్యూహం బాగా పనిచేసింది

## సన్‌రైజర్స్ హైదరాబాద్ సారథి ఇషాన్ కిషన్

సన్‌రైజర్స్ హైదరాబాద్ తాత్కాలిక సారథి ఇషాన్ కిషన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. జట్టు ప్రయోజనాల దృష్ట్యా వికెట్ కీపింగ్ బాధ్యతల నుంచి తప్పుకుని, కేవలం ఫీల్డర్‌గా మైదానంలో ఉండాలని నిశ్చయించుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ మార్పు స్పష్టమైన ఫలితాలను ఇవ్వడమే కాకుండా, బౌలర్లతో కమ్యూనికేషన్ సమస్యను కూడా తీర్చిందని ఆయన వెల్లడించాడు. సాధారణంగా ఎంఎస్ ధోనీ వంటి దిగ్గజాలు వికెట్ల వెనుక ఉండి జట్టును అద్భుతంగా నడిపించేవాడు. అయితే తాను ధోనీని కాదని, వికెట్ కీపింగ్ చేస్తూ బౌలర్లను నియంత్రించడం తనకు సవాలుగా మారుతోందని ఇషాన్ కిషన్ నిజాయితీగా ఒప్పుకున్నాడు. కీపింగ్ గ్లౌజులు ధరించినప్పుడు బౌలర్ల వద్దకు వెళ్లి ప్రణాళికలు చర్చించడానికి సమయం సరిపోవడం లేదని, దీనివల్ల క్షేత్రస్థాయిలో కొంత గందరగోళం నెలకొంటుందని ఆయన అభిప్రాయపడ్డాడు. అందుకే సలీల్ అరోరాకు కీపింగ్ బాధ్యతలు అప్పగించి, తాను ఫీల్డింగ్‌లో ఉంటూ బౌలర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపినట్లు తెలిపాడు. పాట్ కమిన్స్ గైర్హాజరీలో జట్టును నడిపిస్తున్న ఇషాన్, ఫీల్డర్‌గా ఉండటం వల్ల బౌలర్లకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వడం సులభమైందని తెలిపాడు. "కెప్టెన్‌గా బౌలర్లతో మాట్లాడటం చాలా ముఖ్యం. ఫీల్డింగ్‌లో ఉంటే వారు ఏ బంతి వేయాలనుకుంటున్నారో చర్చించి, దానికి అనుగుణంగా ఫీల్డింగ్ సెట్ చేయవచ్చు. రాజస్థాన్‌పై ఈ వ్యూహం బాగా పనిచేసింది" అని మ్యాచ్ అనంతరం ఇషాన్ పేర్కొన్నాడు. రాబోయే మ్యాచ్‌ల్లో కూడా ఇదే పద్ధతిని కొనసాగించే అవకాశం ఉందని



ఆయన స్పష్టం చేశాడు. రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ త్వరగా అవుట్ అయినప్పటికీ, ఇషాన్ కిషన్ 91 పరుగులతో బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. జట్టు బ్యాటింగ్ సామర్థ్యంపై ఆయన ధీమా వ్యక్తం చేశాడు. "మా జట్టులో ప్రతి మ్యాచ్‌లోనూ 200 పైగా పరుగులు చేసే సత్తా ఉంది. ముఖ్యంగా అభిషేక్ శర్మ ఒకసారి కుదురుకుంటే జట్టు స్కోరును 260 నుంచి 270 వరకు తీసుకెళ్లగలడు. అందుకే అతడిని తన సహజ సిద్ధమైన ఆటను ఆడనిస్తున్నాం.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341